ఆదివారం
గత వారం పుస్తకాల పై విహంగ వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 64 పేజీలు: 16 వెల: 8.00

యుఎస్‌లో 20వేల మంది రెవెన్యూ ఉద్యోగుల కోత

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి: అమిత్‌షా

5లో

# బలమైన ఆర్థికశక్తిగా ఎపి



శనివారం ముప్పాళ్ల గ్రామంలో జరిగిన సభలో డ్వాక్రా మహిళలతో చంద్రబాబు

## 10నెలల్లోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

## ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం

## పి4తో పేదరికాన్ని తరిమికొడతాం

## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పేదరికమనే ఊసు రాని ఒక నిర్మాణాత్మక వ్యవస్థను స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అంశంలోను మన ప్రభుత్వం నూతనంగా ఆలోచిస్తోంది.మేధోమథనం చేస్తోంది,తరువాత కార్యచరణపెడతామన్నా విషయం గుర్తుంచుకోవాలి ఇవాల్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికి అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసు కున్నారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. వేదాద్రికంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ4 ద్వారా మరిన్ని మంచి కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ముప్పాళ్ళలో ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సి న అవసరాలు తీర్చే బాధ్యత నాదన్నారు. తలసరి ఆదాయం పెరగాలి 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యు న్నతికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. చిన్నతనంలోనే సమాజం లోని అసమానతలపై జగ్జీవన్ రామ్ పోరాడారు. ఆ రోజుల్లో పాఠశాలల్లో రెండు కుండల సిద్ధాంతం ఉంటే కుండలు బద్దలు కొట్టిన ధైర్యశాలి జగ్జీవన్ రామ్. దేశంలో తొలిసారిగా ఎన్టీఆర్ ఆధ్వర్యంలో జగ్గీవన్ రామ్ విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేశాం. ఎస్సీలను ఆర్థికంగా పైకి తెచ్చాంఎస్సీల కోసం రూ. 8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చాం. ఎన్టీఆర్ ప్రారం భించిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 1997లో స్టడీ సెంటర్లు ఏర్పాటుచేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 190రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 18వేల మంది విద్యార్థులు ఉన్నారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో లక్షమంది ఉన్నారు. నూటికి నూరు శాతం ఎస్సీ, బీసీ పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివించే బాధ్యత తీసుకుంటాం.

**పీ4తో చరిత్ర తిరగరాస్తాం:** పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించారు. రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు మన నెత్తిపై వేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజాసేవే పమావధిగా ముందుకు వెళ్తున్నాను. నేను నిత్యం సమాజాన్ని అధ్యయనం చేస్తూ ఉంటాను. ఏదయినా 20, 30 ఏళ్ల ముందే >>2



# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

## ఆదేశ అత్యున్నత పురస్కారం అందచేసిన అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ పురస్కారాన్ని ప్రధానిమోడీ అందుకున్నారు. బ్యాంకాక్‌లోజరిగిన బిమ్‌స్టెక్ సదస్సు నుంచి నేరుగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధానికి అక్కడి ఎయిర్‌పోర్టులోసాదర స్వాగతం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు అనురకుమార దిస్స నాయక ఒక ప్రత్యేకకార్యక్రమంలోప్రధానిమోడీని అత్యున్నత పురస్కారంతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేయడంలో మోడీ కీలకపాత్రపోషించారని శ్రీలంకఅ ధ్యక్షుడు దిసనాయకే చెప్పారు. శ్రీలంకలో అత్యున్నత పౌరపురస్కారం అయిన మిత్రవిభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహీంద రాజపక్ష అవార్డును నెలకొల్పారు. గతంలోమాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా అధినేత యాసర్ అరాఫత్‌లు ఈపురస్కారం అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్రవిభూషణ్ అందచేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది 140 కోట్లమంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసి డెన్షియల్ సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం >>2

## మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈరోజు ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో ఉంది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఉత్తరదక్షిణ ద్రోణి ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. దీని వలన రాగల మూడు రోజులు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 3040 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది . దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమల్లోను మూడు రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుంది.కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల నాలుగు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల >>2

# పి4కి అనూహ్య స్పందన

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

## కాకుమాను మండలంలో 5,315 ఎకరాల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత

**విజయవాడ, ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈక్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా.. చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ప్రసాద్ సీడ్స్ యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో. దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు >>2



లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామని సీఎం చంద్రబాబుకు అంగీకార పత్రం అందిస్తున్న ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్

## సిఐడి విచారణకు సీనియర్ అధికారి

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజును వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వహయాంలో సీఐడీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాదికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిని దర్యాప్తు అధికారులు విచారించనున్నారు. తాజాగా మౌఖిక సమాచారం ఇవ్వగా నోటీసు ఇస్తే వస్తానని ఆ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు దర్యాప్తు అధికారులు తాఖీదు పంపనున్నారు. తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని రఘురామకృష్ణరాజు గతేడాది నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాధికారిని విచారించాలని గతంలో ఆయన మీడియా ముఖంగా కోరారు. నా అరెస్టు కన్నా ముందే ఆ ఉన్నతాదికారి గుండె వైద్యులను సిద్దంగా ఉంచాలంటూ అప్పటి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి సమాచారమిచ్చారు. ఆయన ఎవరి రిఫరెన్స్ మేరకు అలా చేశారో పిలిచి >>2

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

## రానున్న మూడేళ్లలో లక్షమందికిపైగా అభివృద్ధి

## వర్క్‌షాపును ప్రారంభించిన మంత్రి నారాయణ




శనివారం విజయవాడలో మెప్మా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్స రంలో 30వేల మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు.రానున్న మూడేళ్లలో లక్ష మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ లోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మహిళా వ్యాపారాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై ఒక రోజు వర్క్ షాపును మంత్రి నారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పుంష్కరించుకుని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముందుగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసుకున్న అన్ని కార్యక్రమాల్లో వంద శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒక్క రోజులో అత్యధిక ఎస్ హెచ్ జీ ఉత్ప త్తులు ఆన్లైన్ ద్వారా అమ్మి గిన్నిస్ రికార్డు, మూడు వరల్డ్ రికార్డు యూనియన్ ద్వారా ప్రపంచ రికార్డులు సాధించినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం మూడు నెలల్లోనే ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్‌ను పూర్తిచేసి పట్టణాల్లోని సంఘాల సమగ్ర సమాచారం ఆన్లైన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కనీసం 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలని మెప్మా సిబ్బందికి మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయో జిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధినందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళల 20వేల ఉత్పత్తులను ఈకామర్స్ లో అన్బోర్డ్ చేసి ఈ ఏడాది రూ. 10వేల కోట్ల విలువైన విక్రయాలు జరపాలని లక్ష్యాన్ని నిర్దేశి స్తున్నట్లు పేర్కొన్నారు. మెప్మాలో ఖాళీలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. మెప్మా సిబ్బందికి ముఖ్యమంత్రి హెచ్‌ఆర్ పాలసీని ఇచ్చారన్నారు. >>2

## కృష్ణా కరకట్ట రోడ్డు నాలుగు వరసలుగా అభివృద్ధి

- సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా కరకట్ట రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కొండవీడు వాగు నుంచి రాయపూడి వరకు ఈ రహదారి విస్తరణకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ప్రతిపాదనకు ఆయన మొగ్గు చూపడంతో ఈ ప్రాజెక్టుపై పూర్తి స్పష్టత వచ్చింది. కృష్ణానది వరదను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కరకట్ట రోడ్డు దుర్భేద్యంగా ఉండేలా ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ప్రతిపాదనకు కూడా సీఎం అంగీకారం తెలిపారు. దీనికి సంబంధించి మున్సిపల్ మంత్రి నారాయణ, జలవనరులశాఖ ఉన్నతాధికారులు చర్చించి, తుది నిర్ణయం తీసుకోవాలని >>2



## అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

## రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో అట్టడుగు వర్గాలను వృద్ధిలోకి తెచ్చేలా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి అన్నారు,.రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్ రామ్ జీవిత పర్యంతరం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని పేర్కొన్నారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 , పౌరసత్వం బిల్లు లాంటివి చేసిందని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు త్వరలో చట్టమవుతుందని పేర్కొన్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పురందేశ్వరి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చారని సోనియా గాంధీ అన్నారని పురందేశ్వరి విమర్శించారు. సోనియా ఆ సమయంలో రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని రాహుల్, ప్రియాంక కూడా కనిపించలేదన్నారు. వక్ఫ్ బిల్లు ఏప్రిల్ 3న లోక్‌సభలో, 4న రాజ్యసభలో పాస్ అయిందని చెప్పారు. అల్లా మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని పురందేశ్వరి అన్నారు. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేసారని, మతపరమైన అంశంలో కేంద్రం ఏమీ చెప్పలేదని అన్నారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదని స్పష్టం చేశారు. >>2

6-4pg2exHMNWJQE.qxd OK:6-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1





శనివారం ఛతీస్‌గఢ్‌దంతెవాడలో బస్తర్‌పాండుమ్ సాంస్కృతికవేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి

# బలమైన ఆర్థిక శక్తిగా ఎపి

>> ఆలోచిస్తాను. నా మాటలు ఆచరణలో పెట్టిన వారు బాగుపడ్డారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే నేను రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ప్రధాని మోడీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది. అమెరికా వంటి దేశాల్లో అక్కడి వారికంటే మన భారతీయులదే అత్యధిక తలసరి ఆదాయం నమోదవుతోంది. స్వర్ణాంధ్ర విజన్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రూ.54.60 లక్షల తల సరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల కాగా 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది.

**సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు:** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను



తానుపెట్టిన కాఫీని అందరికి అందిస్తున్న సిఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలిం చారు. చంద్రబాబుతో పాటు ఈ పర్యటనలో హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని ,నియోజకవర్గ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.నందిగామ నియోజకవర్గంలో అభివృద్దే కీలకంగా పనిచేస్తున్న ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్యను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముందు చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.డ్వాక్రా స్టాల్స్‌ను పరిశీలించారు, మంత్రులు కొల్లురవీంద్ర , సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వవిప్ తం గిరాల సౌమ్య ఎంపీ కేశినేని శివనాథ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

>>రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు. 4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్ గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకు మాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు. **కొమ్మమూరు లిఫ్ట్ ఇలా** 43 కి.మీ పొడ వున్న కొమ్మమూరు కాలువలో చివరి 10కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాక మాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందు తుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

>> ఇప్పుడు మెప్మా సిబ్బందికి హెచ్ఆర్ఎంఎస్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో సుయోగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సింగల్ విండో సిస్టం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలు పట్టణ పేదలకు అందించాలన్నారు. మెప్మాలో అన్ని విభాగాలలో డిజిటల్ ఇనిషియేటివ్ ల ద్వారా పారదర్శకత పెంచుటకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మెప్మా లో ఈకామర్స్ పాలసీని రూపొందించి తద్వారా మన ఉత్పత్తులను దేశ, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత మార్కెట్ కల్పించాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా విజన్2047 లో పేదరిక నిర్మూలన ఒక అంశమని, అలాగే ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలన్నదే లక్షయమని మెప్మా సిబ్బంది తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఒక ఏడాదిలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చేయడం మన లక్షయమని, అయితే అదనంగా మరో 20వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్షయంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తల వార్షిక టర్నోవర్ రూ. కోటి కి పైగా ఉండాలా వారిని ప్రోత్సహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ లిట్రసీ, ఫైనాన్షియల్ లిట్రసీ పై అవగాహన పెంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్వయం సహాయక సంఘ మహిళల కోసం మెప్మా అధికారిక వెబ్ సైట్, మహిళాకాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కోసం నివాసం యాప్, సంఘాలలోని సదుపాయం కోసం మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం, మెప్మా సిబ్బంది కొరకు హెచ్ఆర్ఎంఎస్ డాష్ బోర్డ్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈశ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా, కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నారు. ఎస్సీ లబ్ధిదారులకు మార్చి 2025, బ్యాంకు లింకేజీ రుణం రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి రుణం రూ. 2.21 కోట్లు చెక్ లను మంత్రి నారాయణ చేతుల మీదుగాఅందచేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఎస్సీ మహిళా వ్యాపారవేత్తలకు ప్రశంసా పత్రాలు, ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మెప్మా మిషన్ డైరక్టర్ ఎన్. తేజ్ భరత్, ఏడీ ఐ. మాధవి, ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ డైరక్టర్లు, స్వయంసహాయక మహిళలు, స్టేట్‌మిషన్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

>> 2013 లో ఎన్నికలకు కొన్ని నెలల ముందువక్ఫ్ బోర్డును సవరణ చేసారన్నారు. మైనారిటీలలోనే విభజన తీసుకొచ్చేలా 2013 లో యూపీఏ ప్రభుత్వం చేసిందని అన్నారు. 9.5 లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కలిగి ఉందని, రైల్వే డిఫెన్స్ తరువాత అంత ఎక్కువ భూమి కలిగి ఉన్నది వక్ఫ్ మాత్రమేనని తెలిపారు. వక్ఫ్ బోర్డు వద్ద ఉన్న భూములు సరిగా వినియోగించితే మైనారిటీల ఇబ్బందులు దూరం చేసే అవకాశం ఉందని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిద్యం కల్పించారన్నారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారని పురందేశ్వరి వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి రిఫర్ చేశాం. 92 లక్షలకుపైగా పిటిషన్స్ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వచ్చాయి. 25 రాష్ట్రాల నుంచి వక్ఫ్ బోర్డులు వారి రిప్రజెంటేషన్ ఇచ్చారు. 1.25 కోట్ల మందికి పైగా అభిప్రాయాలు తీసుకున్నాం. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేశారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదు. రైల్వే డిఫెన్స్ తర్వాత వక్ఫ్‌కే ఎక్కువ భూమి ఉంది. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారు.

# మరో మూడు రోజులు వర్షాలు

>> సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పు లేదు. తదుపరి రోజుల్లో స్వల్పంగా పెరిగే అవకాశముంది. ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం.ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉత్తరదక్షిణ ద్రోణి వీటి ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.రేపు ,ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం.గంటకు 30-40 కి.మీ. వేగం తో గాలులు వీచే అవకాశం ఉంది,

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

>> విచారించాలి. ఒకవేళ నాకు ఆరోగ్యం బాగోలేకపోతే కేసు దర్యాప్తు అధికారి వైద్యులను అందుబాటులో ఉంచాలని కోరడం సహజం. ఏ మాత్రం సంబంధం లేని ఆ ఉన్నతాదికారి జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరడం చూస్తే నాపై అప్పట్లో జరిగింది కుట్ర కాక ఏమనాలి అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు పూర్వపు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఈ నెల 7,8 తేదీల్లో విచారించేందుకు దర్యాప్తు అధికారులు నోటీసులిచ్చారు. ఇదే కేసులో విచారణకు రావాలంటూ ఐపీఎస్ సునీల్‌నాయక్‌ను నోటీసులు పంపగా ఆయన ఎప్పటికప్పుడు ఏదో కారణం చెప్పి తప్పించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో డిప్యుటేషన్‌పై వచ్చి సీఐడీ డీఐజీగా పనిచేసిన ఆయన్ను విచారణకు హాజరయ్యేలా ఆదేశించాలని బిహార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని భావిస్తున్నారు.

# నాలుగు వరసలుగా అభివృద్ధి

>> సూచించారు. దీంతో రెండురోజుల్లో మంత్రి, అధికారులు భేటీ కాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. సీఎంతో చర్చించి అనుమతులు తీసుకున్న మేరకు కరకట్ట రహదారి పొడవు 7కి.మీ సెంట్రల్ డివైడర్‌తో నాలుగు వరసల విధానంలో ఉంటుంది. ముందుగా రిటెయినింగ్ వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఎర్త్‌వర్క్, వెట్‌మిక్స్, హాట్ మిక్స్ వంటి పనులు చేపట్టి బీటీ లేయర్ వేస్తారు. సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్‌తో ఫినిషింగ్ టచ్ ఇస్తారు. ఈ ప్రాజెక్టునిర్మాణానికి రూ.1,200 కోట్లు వ్యయం అవుతుందని ఏడీసీ అధికారులు అంచనా వేశారు.

# ఉద్యోగుల కోసం రియల్ టైమ్ డ్యాష్ బోర్డు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు.తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్ లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది.

తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్‌లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్దంపైనా నిశితంగా దృష్టి సారించింది.. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనుంది. పౌరసేవలను సులభతరం చేస్తూ సాంకేతికతను జోడించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్దంపైనా నిశితంగా దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనున్నది. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది. పాలనకు అత్యంత కీలకమైన రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులకు సంబంధించిన వివరాలను సాధారణ పరిపాలన శాఖ ప్రస్తుతం నమోదు చేస్తోంది. అయితే ఇందులో ఉద్యోగుల హాజరు వివరాలు వరకూ మాత్రమే డ్యాష్ బోర్డులో నమోదు అవుతున్నాయి. ఇక నుంచి వారి వద్దకు వెళ్లిన ఇఫైళ్లు, ఇతర వివరాలను కూడా నమోదు చేయనున్నారు. హెచ్ఓడీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ తరహా వ్యవస్థను రూపకల్పన చేసేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును సిద్ధం చేస్తున్నారు. రియల్ టైమ్‌లోనే ఉద్యోగుల పనితీరును బేరీజు వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించాలనేది ప్రభుత్వ ఆలోచన. ప్రత్యేకించి ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు వీలుగా ఈ డ్యాష్ బోర్డు ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కచ్చతీవులో పట్టుకున్న తమిళజాలర్లను విడిచిపెట్టాలి

## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ విజ్ఞప్తి

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లోభాగంగా అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళజాలర్లను వెంటనే విడుదలచేయాలని వారి పడవలను విడిచిపెట్టాలనికోరారు. రెండుదేశాలమధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపేదిశగా తాజా పర్యటనలో చర్చలుజరిగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారంచూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడుప్రభుత్వం పలుసార్లు వెల్లడించింది. మోడీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలుచేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రంచూడాలన్నారు. కచనచతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని అన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్‌మధ్య జాలర్ల అంశంపై చర్చలు లేవన్నారు. ఈక్రమంలోనే తాజాగామోడీ దీనిపై అభ్యర్థించడం జరిగింది. ప్రధానిమోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనురకకుమార దిసనాయకే శ్రీలంక మిత్రవిభూషణ పురస్కారం అందచేసారు. మూడురోజులపర్యటనలోభాగంగాప్రధాని ఆదేశంలో పర్యటిస్తున్నారు. థాయిలాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ఉ ముగిసిన అనంతరం ప్రధానిమోడీ నేరుగా అక్కడకు చేరుకున్నారు. బండారునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్‌వద్ద అధ్యక్షుడు సాంప్రదాయ పద్ధతుల్లోఆహ్వానం పలికారు. ఇరుదేశాలమధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది. రెండుదేశాలమధ్య కీలకరక్షణ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. సంతకాలుకూడా జరిగాయి. ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధిచేయడం, శ్రీలంక తూర్పుప్రాంతానికి భారత్‌గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలుజరిగాయి. అలాగే ఇద్దరునేతలు సాంపూర్ సౌరవిద్యుత్‌ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోడీ మాట్లాడుతూ 2019లో జరిగిన ఉగ్రదాడి కొవిడ్ మహమ్మారి ఇటీవలి ఆరినతక సంక్షోభం ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండుదేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.ఈ దిశగాజరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సమస్యపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చామన్నారు. శ్రీలంకప్రభుత్వం తమిళన ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందనిఆశిస్తున్నామన్నారు. భారతప్రయోజనలపరంగా అధ్యక్షుడుసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆదేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్టసమయాల్లో న్యూఢిల్లీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు.



# నేడే భద్రాచలంలో సీతారాముల కల్యాణం

## ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రసాలు సమర్పించనున్న టిఎస్ ముఖ్యమంత్రి రేవంత్

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకంతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణంలో భాగంగా మాంగళ్యధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో కేవలం 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణమహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క పర్యాయమే రావడం కావడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గత కళ్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. కానీ నేడు జరిగే శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవానికి భారీ భద్రత నడుమ ముఖ్యమంత్రి పట్టువస్త్రాలతో హాజరు కావడం మరొకసారి భద్రాచల అభివృద్ధికి దోహదం చేస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు. ఇప్పటికే రామాలయ మాఢవీధుల అభివృద్ధికి సుమారు రూ.35కోట్ల నిధులు విడుదల చేసి రామాలయంపై రేవంత్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మంత్రులు తెలియజేశారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో



విద్యుత్‌దీపకాంతులతో భద్రాచలం

యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఈ క్రతువులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు. రామచంద్రుడు వైపు దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు వివరించారు. వర్ణనా కార్యక్రమం తరువాత రామయ్య, సీతమ్మల తరుపున అర్చకస్వాములు సన్నాయి, మంగళవాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలికా పరివర్తనం కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాల ధ్వనులు అంబురాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్కపక్కన ఆశీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పి చారు. చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుధ వాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్ళారు.

# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

>> చేసారు. ప్రశంసా పత్రంతోపాటు రజత పతకాన్ని అందచేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో తొమ్మిది రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులుంటాయి. మెడల్‌పై ధర్మచక్రం బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నది. వరి కంకులతో ఉన్నపూర్ణ కలశం సమృద్ధికి చిహ్నం.

## వారం - వర్జ్యం

తేది : 06-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల శ్రీరామనవమి రా.7.28
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.37 - 3.17
దు.సా.4.38 - 5.27
శుభసమయం : ఉ.6.10-6.40, సా.7.30-8.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చాలా అవసరం.

**వృషభం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మిథునం:** ఉద్యోగాలలో మార్పులు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** మీ అంచనాలు తప్పుతాయి. శ్రమాధికం. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :**ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**వృశ్చికం:**నూతన యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు అధిగమించి ముందుకు సాగరతారు. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** ఊహించని విధంగా ధన లాభం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-04Pg3exHMNWJQETKP.qxd:06-04Pg3exHMNWJQETKP.qxd 1/1/02 7:42 AM Page 1



# రాష్ట్ర రాజధాని పరిధిలో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర హబ్‌లు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర వాటికి హబ్‌లుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది. ఎక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు తీసుకునేందుకు సీఆర్డీఏ ప్రయత్నాలను ప్రారంభించింది.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. మళ్లింపు (డైవర్షన్) విధానంలో ఈ భూములను తీసుకుని ఇతర ప్రాంతాల్లో ఇంతే విస్తీర్ణంలో బదలాయించేందుకు దృష్టి సారించింది. డైవర్షన్ విధానంలో అటవీ భూమి: రాజధాని ప్రాంతంలోని వివిధ అటవీ బ్లాక్‌లలో పలు కార్యకలాపాలు చేపట్టేందుకు సీఆర్డీఏ నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 10,357 ఎకరాల అటవీ భూమి ఇతర అవసరాల రీత్యా మళ్లించనున్నారు. డీనోటిఫికేషన్ కంటే డైవర్షన్ విధానం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీని కోసం సీఆర్డీఏ అధికారులు ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అటవీ అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడిమెట్ల, కొత్తూరు, చంద్రగూడెం, దాసుళ్లపాలెం, టి.గన్నవరం, తోలుకోడు, వెల్వడం, కొండపల్లి, జంగాలపల్లి. కృష్ణా జిల్లోలోని మెట్లపల్లి. ఏలూరు జిల్లాలోని కాత్రేనిపాడు, వట్టిగుడిపాడు నుంచి 5,090.52 ఎకరాలు తీసుకోనున్నారు. గుంటూరు, పల్నాడులో కర్లపూడి, కొండవీడు, మోతడక, నిడుముక్కల, పెదమద్దూరు, వెంకటాయపాలెం ఎక్స్‌టెన్షన్1, 4, 5, 7, 8 బ్లాక్‌ల్లో 5,267.28 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఈ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసిన వివరాలు, పటాలను సీఆర్డీఏ అధికారులు తీసుకున్నారు. సర్వతోముఖాభివృద్ధి దిశగా: అటవీశాఖ నుంచి తీసుకునే భూములను దశల వారీగా అభివృద్ధి చేయాలని సీఆర్డీఏ తలపోస్తోంది. గోల్ఫ్ కోర్టు, జూ పార్కు, సైన్స్ సిటీ, క్రీడా అకాడమీలు, పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి అటవీ బ్లాక్‌లో గోల్ఫ్‌కోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా పరిధిలోకి వచ్చే వెంకటాయపాలెం బ్లాక్‌ల నుంచి దాదాపు 2 వేల ఎకరాలకు సంబంధించి స్పష్టత వచ్చింది.వేద్రాది హిల్ వేతో పాటు,అక్కడ నుంచి విజయవాడ భవాని పురం వరకు బోట్ షేరింగ్ ఏర్పాటు చేయనున్నది.

# మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం చంద్రబాబు నివాళి



01పిఎన్‌డిజి05రైటప్: డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు.తన వ్యక్తిగత కార్యాలయ ప్రాంగంలోని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మాధ్యమంలో సీఎం చంద్రబాబు ఓ ట్వీట్ చేశారు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఓ ట్వీట్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆలయంలో నేడు శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్స వర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ ఊరేగిస్తారు. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. నేడు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.

## ఆద్యంతం భక్తిభావంతోనే శ్రీవారి దర్శనం

### - సామాన్యభక్తుడిలా అన్నప్రసాదం స్వీకరించిన మంత్రి నాదెండ్ల



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆద్యంతం భక్తిభావంతోనే గడుపుతూ సాంప్రదాయదుస్తుల్లో రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో సాధారణరీతిలోనే మంత్రిగా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందని అన్నారు. శ్రీవారి దర్శనానంతరం నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి సామాన్యభక్తుడిగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనానికి వెళ్ళారు. అక్కడ సామాన్యభక్తులతో కలసి ఆయన అన్నప్రసాదాలు స్వీకరించారు. టిటిడి తీసుకువచ్చినమార్పులతో నాణ్యతగా,రుచిగా అన్నప్రసాదం ఉండటం అభినందనీయమని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రవి, ఎంపి రఘునందనరావు, సుప్రభాతసేవలో సినీ దర్శకుడు నాగఅశ్విన్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. దేవదేవుడిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

### - ప్రధాని ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉందని, దేశ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రధానమంత్రి ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్ ఆకాంక్షించారు. నుదుటిన తిరునామం ధరించి భక్తితో, సాంప్రదాయ దుస్తుల్లో శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం సాధరస్వాగతం పలికారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శక్తికాంత్‌దాస్ కుటుంబానికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో ఇక గదుల పరిశుభ్రత కేటాయింపుకు ప్రత్యేక యాప్



**తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సులభంగా దర్శనం, వసతి కల్పించేందుకు టిటిడి చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అతిధిగృహాలు, కాటేజీ గదులు పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి. ఈ యాప్‌పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచుకునే వీలు కలుగుతుందన్నారు. టిటిడిలో భక్తులకు కల్పించాల్సిన సత్వర సేవలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఆయన సమీక్షించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనాలు, టైమ్‌స్లాట్ దర్శనాలకు పడుతున్న సమయంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉచిత బస్సులను పెంచాలని సూచించారు.

# ఆర్ట్‌గ్యాలరీ విజేతలకు బహుమతి ప్రదానం




**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** విజయవాడ ఐటిఐ కాలేజ్, స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆవరణలో ఇండియా ఆర్ట్ వన్‌డే వర్క్‌షాపులో పాల్గొన్న విజేతలకు శనివారం బహుమతి ప్రధానోత్సవం చేశారు. డ్రీం వర్క్ ఆర్ట్‌గ్యాలరీ, విజయవాడ స్కూల్‌ఆఫ్ ఆర్కిటెక్చర్ , ఏపి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రదర్శన వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి, మరియు ఇతర రాష్ట్రాల నుండి 300 మంది కళాకారులు, 2,500 మంది పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ కొండ రమేష్, బిబిఏ ప్రెసిడెంట్ భాషా, కళారత్న జయన్న, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రైవేట్ సంస్థలతో స్థిరాస్తి ప్రాజెక్టుల అభివృద్ధి

**విజయవాడ ఏప్రిల్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రైవేట్ సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాజధానిలో భూములు కేటాయిస్తే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధమని ఇప్పటికే నరెడ్కో ప్రకటించింది. ఇందులో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, పురపాలకశాఖ కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు శుక్రవారం బెంగళూరులో పర్యటించారు. స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి కోసం కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. అక్కడి ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు , స్థిరాస్తి వ్యాపారులతోనూ మంత్రి సమావేశమయ్యారు. పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను పరిశీలించారు. అమరావతిలో ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించి మరింత అధ్యయనం తర్వాత ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# అయిదేళ్ల చిన్నారిపై 15 ఏళ్ల బాలుడు అత్యాచారం - పోక్సో కేసు నమోదు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా)మండలములోని రంగరాయపురం గ్రామములో ఐదేళ్ల చిన్నారి పై15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విజయనగరం డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ప్రక్క ఇంటిలో ఉండే మైనర్ అబ్బాయి టి వి చూసేందుకు చిన్నారి ఇంటికి 9 గంటల ప్రాంతం లో రాగా చిన్నారి తల్లి పాపని ఇంట్లో వదిలేసి ఇంటిబయట గిన్నెలు తోముకుని తిరిగి వచ్చే లోపు చిన్నారి పై బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ దృశ్యాన్ని ఇంట్లోకి వచ్చిన తల్లి చూసి శుక్రవారం రాత్రే ఎల్ కోట పోలీసులకు పిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టామని బాధిత చిన్నారిని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వేపాడ ఎస్ ఐ బి దేవి ఆధ్వర్యములో పంపించామని చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. క్లూస్ టీమ్ అలాగే డాక్టర్స ఇచ్చిన రిపోర్ట్ మేరకు అత్యాచారం జరిగినట్లు ప్రాధమిక విచారణలో తేలిందని నిందితుడి పై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేశామని మైనర్ కావడం తో నిందిత బాలుడ్ని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు.

బాధిత చిన్నారిని ఆర్ డి ఓ దాట్ల కీర్తి, ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద్ రావు లు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో సి ఐ ఎల్ అప్పలనాయుడు, ఎస్ ఐ సి హెచ్ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలకు యోచన

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకై యోచన చేస్తున్నట్లు ఈఎస్ఐ సూపరింటెండెంట్ డా వజ్రా జ్యోతి అన్నారు. శనివారం ఏపియుడబ్ల్యుజె విజయవాడ యూనిట్, ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు. ఐఎస్ఐ గుణదల ఆసుపత్రి జనరల్ మెడిసన్, సర్జికల్, గైనకాలజీ, గుండె వైద్య నిపుణులు, రమేష్, కామినేని ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, అమరావతి కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఏపియుడబ్ల్యుజె విజయవాడ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా జ్యోతి మాట్లాడుతూ నామమాత్రపు చందాతో కార్మికునికి ఇఎస్ఐలో లక్ష వైద్య సదుపాయం అందిస్తున్నామన్నారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులకు ఈఎస్ఐ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఈఎస్ఐ వర్తించే సంస్థలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబసభ్యులు సంస్థలో చేరిన రోజు నుండి వైద్య సౌకర్యం అందుకునే అర్హత పొందుతారని, అవసరమైతే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందుకోవచ్చన్నారు. కార్మికులు పనిచేస్తుండగా అస్వస్తతకు, ప్రమాదాలకు గురైతే వారు చెల్లించిన చందాతో నిమిత్తం లేకుండా ఎటువంటి పరిమితులు లేకుండా వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. తమ వద్ద పనిచేసే కార్మికుల యాజమాన్యాలు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. చందా గోరంత అయితే కార్మికునికి లభించే భద్రత కొండంత అని ఈఎస్ఐ గుణదల డా.పూజారి రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో ఐజెయు జాతీయ సమితి సభ్యులు షేక్‌బాబు, ఏపియుడబ్ల్యుజె విజయవాడ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై దాడి ఘటన బాధాకరం

### బాధితురాలికి అండగా ఉంటాం - జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

**గరివిడి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా )ప్రశాంతమైన పల్లెల్లో యువత ల పై దాడులు జరిగే విష సంస్కృతి రావడం బాధాకరమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎంపీ కలశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం గరివిడి మండలం శివరాం గ్రామంలో కోండ్రు అఖిల అనే యువతి పై దాడి జరిగిన ఘటనపై నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం లోగల ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితురాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున, అప్పలనాయుడు మాట్లాడుతూ నిందితుడినికి కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మహిళలపై దాడులు చేసే వారి పట్ల కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచబోదని స్పష్టం చేశారు.

చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నప్పటికీ.. ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు సువ్వాడ వనజాక్షి , కుమిలి శ్రీనివాసరావు,గవిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 5,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి భగత్‌కి కోఠి(జోధ్‌పూర్)వెళ్లే నెంబర్ 06181ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10వ తేదీ నుంచి జూలై 3వరకు ప్రతి గురువారం తెల్లవారుజామున 2.30గంటలకు కోయంబత్తూరు నుంచి బయలుదేరి శనివారం ఉదయం 11-30గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 06182ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూలై 6వ తేదీ వరకు ప్రతి ఆదివారం రాత్రి 11గంటలకు భగత్‌కి కోఠి నుంచి బయలుదేరి, బుధవారం ఉదయం 9.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట,కడప,ఎర్రగుంట్ల, గుత్తి,డోన్, కర్నూలు సిటీ,మహబూబ్ నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్,ముద్ఖేడ్ స్టేషన్లతో పాటు ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. బెంగళూరు-గుల్బర్గా ప్రత్యేక రైళ్లు : బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 9-15గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 7-40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 27వరక్లు ప్రతి ఆదివారం ఉదయం

గుల్బర్గా నుంచి 9-35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

మార్గమద్యలో ఈ రైళ్లు యలహంక, ధర్మవరం,అనంతపురం, గుంతకల్లు, ఆదోని,మంత్రాలయం,రాయచూరు,క్రిష్ణా,యాద్గీర్,షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ భరోసా - ప్రతిభావంతులకు ఉపకరణాలను అందించిన ముఖ్యమంత్రి



**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

# అభివృద్ధివైపు అడుగులు - భక్తులకు మెరుగైన సౌకర్యాలు, - ఎమ్మెల్సీ సోమువీర్రాజు

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నాయని బిజెపి ఎంఎల్‌సి సోమువీర్రాజు తెలిపారు.హిందూ ధర్మప్రచారానికి, ఆలయాల నిర్మాణానికి టిటిడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధివైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రఅధికారప్రతినిధి కోలా ఆనంద్‌తో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.



# వారాంతం సెలవులు తిరుమల కిటకిట

**తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** వెరసి తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు వెలుపలకు చేరాయి. రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు.

భాఅజప్రా IWAI
ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఓడరేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కాంప్లెక్స్, గవర్నర్‌పేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఏ.పి. పిన్: 520 002.
ఫోన్: 0866-2575123, ఇ-మెయిల్: dirvijayawada@iwai.gov.in, iwainw4@gamail.com
టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన
ఇ-టెండర్ నం: IWAI/VJA/NW-4/11/టెండర్లు/2024
ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) ప్రాజెక్ట్‌ల అమలు, పర్యవేక్షణ & పనిచేయుటకు IWAI, విజయవాడకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవసరమైన సాంకేతిక మానవ వనరుల సరఫరా మరియు విస్తరణకు వర్క్ కాంట్రాక్ట్ కొరకు అనుభవజ్ఞులైన, ప్రఖ్యాత మ్యాన్‌పవర్ సప్లై ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ బిడ్లు/టెండర్లను ఆహ్వానిస్తుంది.
వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్‌ను మా వెబ్‌సైట్ 'www.iwai.nic.in' మరియు CPPP పోర్టల్ 'https://eprocure.gov.in/eprocure/app' నుండి 03.04.2025 నుండి 16.04.2025 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 16.04.2025 15.00 గంటల వరకు మరియు టెండర్ తెరచు తేదీ: 17.04.2025న 15.30 గంటలకు. ఆన్‌లైన్ బిడ్లు https://eprocure.gov.in/eprocure/app ద్వారా సమర్పించవలెను.
డైరెక్టర్

5 - 4pg6exHMNWJQE.qxd:5 - 4pg6exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1



# ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్ర బాబు చెప్పడం విడ్డూరం

### కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి, ఇది అత్యంత అవశ్యం అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు పదేపదే చెప్పడం విడ్డూరం,హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలో ఆంధ్ర రత్న భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచం లో 242 దేశాలున్నాయని,ప్రపంచ జనాభా 809 కోట్లని తులసి రెడ్డి అన్నారు. ఇందులో భారత దేశ జనాభా 144 కోట్లు. చైనా జనాభా 142 కోట్లు.అమెరికా జనాభా 35 కోట్లు. ఇప్పటికే చైనాను దాటాము.ప్రపంచం లో నెంబర్ వన్ స్థానం లో ఉన్నాము. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా 18 శాతం. ప్రపంచ విస్తీర్ణం లో భారత్ విస్తీర్ణం 2.4 శాతం. జన సాంద్రత (చదరపు కిలోమీటర్ కు జనాభా) కూడా మన దేశంలో నే ఎక్కువ. జనాభా చదరపు కిలో మీటరు కు ప్రపంచ స్థాయిలో 55,భారత్ లో488,చైనాలో151,అమెరికా లో 38,రష్యాలో9. రాష్ట్రం లో,దేశం లో వున్న జనాభా కే, ప్రత్యేకించి యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేవు.మద్యం, డ్రగ్స్, గంజాయి కి బానిసలై యువత సంఘ వ్యతిరేక శక్తులుగా తయారై తల్లి దండ్రులకు భారమవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అన్న భావన రోజురోజుకూ పెరిగిపోతోంది.అమెరికా,తదితర దేశాలలో వున్న ప్రవాస భారతీయులు ఉద్యోగాలు, ఉపాధి వదులుకొని దేశానికి తిరిగి వచ్చే పరిస్థితులున్నాయి. దేశం లో, రాష్ట్రం లో నిరుద్యోగం, నిరక్షరాస్యత,పేదరికం ఎక్కువగా వున్నాయి. ఆకలి సూచికలో,సంతోష సూచిక లో అట్టడుగు స్థాయి లో ఉన్నాము.మన పొరుగు దేశాలు పై సూచికాలలో మన కంటే బాగున్నాయి. పులిని చూచి నక్క వాతలు పెట్టుకున్నట్లుంది.జపాన్, మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గిపోతూ వుంది.యువత తగ్గిపోతూ వుంది. వృద్ధులు ఎక్కువై పోతున్నారు.మనకు కూడా ఆ పరిస్థితి రాకుండా వుండాలంటే ఎక్కువమంది పిల్లల్ని కనాలని ముఖ్య మంత్రి చెప్పడం సమర్ధనీయం కాదని తులసి రెడ్డి అన్నారు.జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం.ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లు మాత్రమే.జన సాంద్రత కూడా 340 మాత్రమే. ముఖ్య మంత్రి గారు ఈ విషయం లో పునరాలోచించాలని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు వి.గురునాథం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు మాజీ ప్రధాన కార్యదర్శి పివై దాసు అమరావతి నాయకులు కొమ్మినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ చొరవతో మారుతున్న పిఠాపురం దశ

### ఒకే రోజు రూ.3.7 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

### నూతన సీసీ రోడ్లు, డ్రైయిన్లను ప్రారంభించిన్న నాగబాబు



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో , ఏప్రిల్ 5 ప్రభాత వార్త** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పిఠాపురం దశ మారుతుందని, శాసనమండలి సభ్యుడు కొణిదల నాగబాబు అన్నారు.శనివారం మండలం పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా, చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కాగా, ఎంఎల్సి నాగబాబు నూతన రహదారులు, డ్రైయిన్లను ప్రారంభించారు.శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి రెండో రోజు పర్యటనలో నిర్మాణం పూర్తి చేసుకున్న రూ.3.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పిఠాపురం నియోజక వర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారు.. శాసన సభ్యునిగా విజయం సాధించిన మొదట రోజు నుంచే మాటను నిలబెట్టుకున్నారన్నారు. తాను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖతో ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేశారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా మినీ గోకులాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, రహదారుల నిర్మాణం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి చాలా వరకు పూర్తి చేశారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అంతర్గత సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు, గ్రామాల మధ్య అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టారు.శనివారం కుమారపురం గ్రామం నుంచి అమరవిల్లి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన 21 పనులను ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ప్రారంభించారు. పిఠాపురం మండలం, కుమారపురం హౌసింగ్ లే అవుట్ 1 లో రూ. 15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ రహదారి విరవ నుంచి కోలంక, గోకివాడలను కలుపుకుంటూ ఈ రహదారి వెళ్తుంది. గోకవాడ గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించన సీసీ రోడ్డుని ప్రారంభించారు. చిన్న జగ్గంపేటలో రూ. 28.95 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. వన్నెపూడిలో జిల్లా పరిషత్ రోడ్డు నుంచి తుమ్మ చెరువుగట్టు వరకు రూ. 29.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు.. కొత్తపల్లి గ్రామంలో ప్రధాన రహదారి నుంచి బరియల్ గ్రౌండ్ వరకు రూ. 11 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్డు. ఉప్పాడ గ్రామం, కొత్తమాయపట్నం వద్ద రూ. 152 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన డ్రెయిన్లు, అంతర్గత సిమెంటు రోడ్లు.. రామన్నపాలెం ప్రధాన రహదారి నుంచి అమరవిల్లి రోడ్డు వరకు రూ. 38 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు శ్రీ నాగబాబు గారి చేతుల మీదుగా ప్రారంభించిన వాటిలో ఉన్నాయి.

# సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట వ్యవధిలో అమరావతి నిర్మాణం పూర్తి చేద్దామని సీఎం చంద్రబాబు అన్నారు.మహానగర నిర్మాణం భాగస్వామ్యమయ్యే వారిని కలుపుకుని వెళ్ళాలన్నారు.సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు గారి అధ్యక్షతన సిఆర్ డిఎ 46వ అథారిటీ సమావేశం ఉండవల్లిలో జరిగింది. మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు..అమరావతి నిర్మాణంలో పాలు పంచుకునే సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో సీఆర్డీయే 46వ అథారిటీ సమావేశం జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అవసరమైన మిగిలిన నిధులు వివిధ రూపాల్లో సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్ కు అనుమతిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా మిగిలిన అవసరమైన నిధులను వివిధ ఫైనాన్సియల్ ఇన్ స్టిట్యూషన్స్ నుంచి సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్ కు అనుమతి ఇచ్చింది.

అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ, ఎల్ వన్ గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అసెంబ్లీ బేస్ మెంట్+ జీ+ 3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్ వన్ గా నిలిచిన సంస్థకు లిఓఏ ఇచ్చేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. హైకోర్టు బేస్ మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్టప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు కాగా, ఎల్ వన్ గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఇటీవల జరిగిన అథారిటీ సమావేశంలో, రాజధాని అమరావతిలో 40 వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్డీఏ పచ్చజెండా ఊపింది. గత నెలలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్ డీఏ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్

ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. అథారిటీ ఆమోదం పొందగానే ఆయా ఏజెన్సీలతో సీఆర్డీఏ అగ్రిమెంట్లు చేసుకోనుంది. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం కానున్నాయి.

రాజధాని అమరావతి గ్రామాల అభివృద్ధిపైనా దిళిదీతి దృష్టి సారించింది. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానికులకు ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ వంటి అంశాలపై ఇప్పటికే చర్చించారు.

దీంతోపాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అభివృద్ధి చేసేందుకు సీఆర్డీఏ ప్రణాళిక రచిస్తోంది. సమావేశంలో సీఎం చంద్రబాబు రాజధాని నిర్మాణానికి అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ శాఖా మంత్రి పి. నారాయణ గారితో పాటు అధికారులు పాల్గొన్నారు.



# నేడు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

## - 7న శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం, పూర్ణాహుతి

## - వైభవంగా శ్రీ అభయాంజనేయునికి అభిషేక

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డుపై వేంచేసియున్న ఘాట్‌రోడ్డు నందు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు, ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన) లను వైభవంగా శనివారం నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

– దుర్గమ్మకు వేదోక్తంగా పుష్పార్చన

ఆదిపరాశక్తి, జగన్మాత దుర్గమ్మవారికి శనివారం ఎర్ర తామర, ఎర్ర గన్నేరు, సన్నజాజులు తో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు.

– నృత్యనీరాజనానికి ప్రశంసలు :

దుర్గమ్మవారికి శనివారం కళావేదికపై జరిగిన కూచిపూడి ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన కళాబృందం 25మంది వినాయకశబ్దం, అయిగిరినందిని, ముద్దుగారే యశోద, శృంగార లహరి, వినరోభాగ్యము తదితర కీర్తనలకనుగుణంగా పలు నృత్యరీతులతో ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# నేటి నుంచి అఖిల భారత తపాలా ఉద్యోగుల సమావేశాలు

## జాతీయ, రాష్ట్ర నాయకులు స్వాగతం

**తొట్టం బేడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల(గ్రూప్-సి, పోస్టుమేన్, మరియు ఎంటిఎస్ మరియు ఎఐజిడిఎస్‌యు) శ్రీకాళహస్తి బ్రాంచి, ఈసందర్భంగా అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ మరియు ఎంటిఎస్ శాఖ రాష్ట్ర మహాసభలు నేటి నుంచి 8వ తేదీ వరకు పట్టణంలోని మహేష్ కళ్యాణ్‌సదన్‌లో నిర్వహించనున్నామని రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు, మాజీ వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీలు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నేటి నుంచి జరిగే బహిరంగ సభకు ఎన్‌ఎఫ్‌పిఈ కేంద్ర, రాష్ట్ర సంఘాల నాయకులు హాజరవడంతో పాటు చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.ప్రకాష్, సీనియర్ సూపరిండెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ బి.నరసప్పలు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చిన 2014 నుంచి కూడా పోస్టల్‌శాఖను కార్పొరేటీకరించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందని మాజీ కేబినెట్ కార్యదర్శి టిఎస్ఆర్ సుబ్రమణ్యం నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి లాభదాయమైన పోస్టల్ సేవింగ్ బ్యాంగ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్ పార్శిల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక డైరెక్టరేట్లు ఏర్పాటు చేసిందనానరు. ఎన్‌ఎఫ్‌పిఎఫ్ అనుబంధ సంఘాలు దీనికి వ్యతిరేఖంగా పోరాటాలు, సమ్మెలు జరిపినందుకు కరోనా కాలంలో జరిగిన రైతుల ఉద్యమానికి మద్దతుగా ఫండ్స్ ఇచ్చారన్న నెపంతో ఎన్‌ఎఫ్‌పిఎఫ్ గుర్తింపును రద్దుచేసిందన్నారు. జార్ఖండ్ హైకోర్టు యూనియన్ గుర్తింపు రద్దును వ్యతిరేఖిస్తూ స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్‌ను అమలు చేయలేదని వాపోయారు. అంతేకాకుండా బిజినెస్ టార్గెట్‌లపై తీవ్ర ఒత్తిడితీసుకురావడంతో గ్రామాల్లో ఉన్న మహిళా ఉద్యోగులు నలుగురు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు మరియు కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. 8వ వేతన సంఘం ఇప్పటి వరకు ఏర్పాటు కాలేదని, ఎన్‌పిఎస్, యుపిఎస్‌రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలనే

డిమాండ్‌ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. పలు డిమాండ్లను పొందుపరచారు. సమావేశంలో రిసెప్షన్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎస్‌కె.ఖుర్దీన్ బేగం, రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌బాబు, వర్కింగ్ అధ్యక్షుడు కె.మురళీ, జె.మదన్‌మోహన్‌రెడ్డి, ఏఐపిఈయూ గ్రూప్ సి తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, మధు, వెంకటేశ్వర్లు, కె.నాగయ్య, ఎఎస్‌సి.కిషోర్, రూపేష్, మునస్వామి, కిరణ్‌కుమార్, జి.సత్యనారాయణ, బాలాజీ, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పోస్టర్‌శాఖ నాయకులు

# నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదు

## సిఎం చంద్రబాబు

**చందర్లపాడు,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులునందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని సీఎం చంద్రబాబు అన్నారు.శనివారం ఆయన నియోజకవర్గంలో ముప్పాళ్ళ గ్రామంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.,ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో వేదాద్రి ఎత్తిపోతల పథకం పడకేసింది. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ. 15 కోట్లు విడుదల చేస్తాం. రైతులకుఇబ్బంది లేకుండా రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. ఏటూరు, ముగులూరు కాజ్ వే పనుల కోసం రూ. 2 కోట్ల 20 లక్షలు విడుదల చేస్తాం. కంచకచర్ల మండలంలో స్థానికంగా బ్రిడ్జ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తాం. సుబాబుల పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అమెరికాలో పరిణామాల వల్ల ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఆక్వా సాగుపై దృష్టిపెడతాం. అలాగే రైతులు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకూ కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. ముప్పాళ్ల గ్రామంలోని ఎస్సీలందరూ 240 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేలా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేస్తాం. బీసీలకు కూడా రెండు కిలో వాట్లకు రూ. 20 వేల రూపాయిలు అదనంగా సబ్సిడీ ఇస్తాం. మూడు కిలో వాట్లు పెట్టుకుంటే రూ. 98 వేల సబ్సిడీ ఇస్తాం. అగ్రవర్ణాల వారు సోలార్ ఏర్పాటు చేసుకుంటే మూడు కిలోవాట్లకు రూ. 78 వేలు ఇస్తాం. పొలాల్లో పంప్ సెట్లకు సోలార్ ఉచితంగా పెట్టిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.సభలో సీఎం మాట్లాడుతూ మార్గదర్శిబంగారు కటుంబం ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలతో కొంత వెసులుబాటు వచ్చినా అసమానతలు తగ్గడం లేదు. ప్రజల జీవనప్రమాణాలు పడిపోతున్నాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేథావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు. అని సీఎం అన్నారు.

# శ్రీనివాస మైన్‌కి అక్రమ అనుమతులు రద్దు చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుంగపాలెం సమీపంలో ఉన్న శ్రీనివాస మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దని మైనింగ్ భాగస్వామి తుమ్మ తాటి విజయ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మైనింగ్ భాగస్వామి తుమ్మతాటి విజయ భాస్కర్ మాట్లాడుతూ మైనింగ్‌లో కొంత భాగస్వాములుగా 2013వ సంవత్సరం నుండి కార్యకలాపాలు కొనసాగిస్తున్న మన్నారు. 2023వ సంవత్సరం నుండి తనకు తెలియ కుండా ఫోర్జరీ సంతకాలు సృష్టించి నన్ను తొలగించారన్నారు. ఇటీవల తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొంత మంది అక్రమంగా మైనింగ్ చేస్తున్నా రాన్నరు. దీని వలన తాను నష్ట పోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మిగతా భాగస్వామ్యులు అయిన ప్రశాంత్ రెడ్డి, బోజీ రెడ్డి లను అడుగగా నీకు ఎటువంటి సంబంధం లేదు, నీ దిక్కున్న చోటు చెప్పుకో అని, కులం పేరుతో దూషించారని అన్నారు. తాను హై కోర్టులో రిట్ పిటీషన్ కూడా వేసాను అని, కోర్టు స్టే ఆర్డర్ ను కూడా లెక్క చేయకుండా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు చేస్తున్నారని తెలిపారు. అధికారులకు గతంలో ప్రజాభిప్రాయ సేకరణలో విన్నవించామాన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయమై సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ మైనింగ్ సంబంధించి ఈ డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

అనంతరం గూడూరు డిఎస్పీ గీతా కుమారిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, తేజ, కేశవ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోయింది

## వైసిపి రాయలసీమ ఇన్చార్జి సతీష్ రెడ్డి వెల్లడి



వైసిపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఢిఫెన్స్ లో పడ్డా.. ఆయనకు ఎప్పుడు ఇబ్బంది కల్గినా.. షర్మిల వచ్చి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ గురించి మాట్లాడుతుంటారని వైసీపీ రాయలసీమ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే వేంపల్లి సతీష్ రెడ్డి వెల్లడించారు.. రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోతూ వస్తుందని, ఎవరు ఏమి చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు... వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 8న శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె కు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి నేతలతో శనివారం అనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటిలో జరిగిన ఈ సమావేశంలో వైయస్ జగన్ పర్యటన విజయవంతం గురించి సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల చెబుతున్న ఆస్తులు పంపకాల విషయము దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయని.. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఆస్తుల విషయము లో జగన్ మోహన్ రెడ్డి షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని.. కానీ పచ్చ మీడియా ద్వారా కావాలనే జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని సతీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. చంద్రబాబు నాయుడు కు మేలు చేసేందుకే షర్మిల మాట్లాడుతున్నారని.. ఎవరెన్ని చేసిన టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందన్నారు.. ఎంపీపీ ఎన్నికల్లో టిడిపి నేతలు ప్రజాస్వామ్యం కూనీ చేసే విధంగా వ్యవహరించాలని ఆయన దుయ్య పట్టారు.ఈనెల ఎనిమిదో తేదీన తమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి హెలికాప్టర్లో సి .కె .పల్లె కి వస్తారన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె లో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు అని ఆయన తెలియజేశారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జరిగిన లింగమయ్య హత్య.. చివరి హత్య కావాలని.. అందుకే వైసిపి అధినేత జగన్ స్వయంగా ఈ హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా రంగంలోకి దిగారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారు అత్యా రాజకీయాలకు పులిస్టాప్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి నాయకులంతా ఐక్యంగా ఉంటామని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.మాకు కేసులు కొత్త కాదు, జైళ్లు, బెయిళ్లు కొత్త కాదని అన్నారు. టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న దౌర్జన్యాలు దోపిడీలను అడ్డుకునేందుకు ఎక్కడా వెనకాడబోమ్మన్నారు. 10 నెలలు భరించామని.. ఇక ఓర్చుకునే పరిస్థితి లేదన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని.. ప్రజాస్వామ్యవాదులు, మిగిలిన పార్టీ నాయకులు, పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు... ఎస్పీలు చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యేలు చెప్పినట్లు పోలీసులు వింటున్నారు అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజం .... ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీసులు ఎస్పీలు చెప్పినట్టు కాకుండా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు చెప్పినట్టుగా నడుచుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యానించారు.. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో జిల్లాలో పోలీసులే స్వయంగా ఎంపీటీసీలను టీడీపీకి అప్పగించే ప్రయత్నించారన్నారు. టీడీపీ నేతల డైరెక్షన్లో పోలీసులు పనిచేస్తున్నారన్నారు అని ఆయన ఆరోపించారు.

# జూనియర్ కళాశాలల్లో 455 అధ్యాపకులు సర్దుబాటు

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 455 లెక్చరర్ల పోస్టులను హేతుబద్దీకరిస్తూ ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్లా జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 214 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేయగా మరో 241 పోస్టులను కొత్తగా మంజూరు చేసిన 84 కళాశాలల్లో సర్దుబాటు చేశారు. ఏ జోన్ పరిధిలోని వారిని ఆ జోన్‌లోనే సర్దుబాటు చేశారు. చాలా జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. మరోపక్క గతంలో మంజూరు చేసిన 84 కళాశాలల్లో విద్యార్థులున్నా కాంట్రాక్టు అధ్యాపకులతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో గత మూడేళ్లల్లో విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా పోస్టులను హేతుబద్ధీకరించారు. జోన్-1లో 87, జోన్-2లో 97, జోన్-3లో 94, జోన్-4లో 177 పోస్టులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పు చేశారు. సరెండర్ చేసిన మిగులు పోస్టుల వివరాలను ఎస్టీఓలో నవీకరించాలని ఎక్కడికి సర్దుబాటు చేస్తే వారు అక్కడికి వెళ్లి చేరాలని డైరెక్టర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ హేతుబద్ధీకరణ పూర్తయిన తర్వాత అధ్యాపకులకు బదిలీలు చేస్తారు. ఈ నెల చివరి వారంలో బదిలీలు ఉండే అవకాశం ఉంది.

# ఏడేళ్ల సమస్యకు పరిష్కారం: మాస్టర్ ప్లాన్ వేగవంతానికి సుగమనం ఇఓ పట్టుదల: కలెక్టర్ చొరవ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ఏడేళ్లుగా మాస్టర్ ప్లాన్ భూసేకరణలో ఒకే ఒక భవనం సమస్య జటిలంగా మారింది. ఆ భవనం యజమాని తనకు నష్టపరిహారం చాలదంటూ కోర్టులను ఆశ్రయించారు.ఈ సమస్య పరిష్కారానికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి బాధితునితో పలుమార్లు చర్చించారు. అయితే ఆయన తనకు పరిహారం నేటి ధరల ప్రకారం అందించాలని పట్టుపట్టారు. అయితే ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు నెలలుగా ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనులు చూసుకుంటూ మరో వైపు మాస్టర్‌ప్లాన్ అమలుకు అడ్డంకిగా ఉన్న సన్నిధివీధిలో ఒకే ఒక భవనం సమస్య పరిష్కారానికి పూర్తిగా దృష్టి పెట్టారు. ఒక వేళ యజమాని అంగీకరించినా తరువాత ఆ భవనంపై ఉన్న అప్పులు, వాటి పరిస్థితుల నివేదికలను తెప్పించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముందు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ నిధులు మంజూరు చేయటానికి సిద్ధమని ప్రకటించగా రెవెన్యూశాఖ మంత్రి తన శాఖకు చెందిన జిల్లా కలెక్టర్‌ను వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో ఇఓ బాపిరెడ్డి నెల రోజులుగా కలెక్టర్‌ను కమిటి సమావేశంను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ శుక్రవారం రాత్రి కమిటి సమావేశం ఏర్పాటు చేసారు. కమిటి సభ్యులతో పాటు లబ్ధిదారుని కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టంగా గతంలో కమర్షియల్ భవనాలు కోల్పోయిన ఏడుగురికి ఇచ్చినట్లే నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేసారు. లేకుంటే తాము భూసేకరణకు వెళితే నష్టపోతారంటూ వివరించారు.ఈ నేపథ్యంలోభూమికి నాలుగురేట్లు పరిహారం చెల్లించుటకు, అలాగే కట్టడానికి రెండింతలు పరిహారం చెల్లించుటకు స్పష్టం చేసారు. ఒప్పించిన తరువాత నివేదికలను సిద్ధం చేస్తున్నారు. శనివారం దేవస్థానం అధికారులు ఈ నివేదికలను దేవాదాయశాఖకు పంపుటకు సిద్ధమయ్యారు.నెలాఖరుకు లబ్ధిదారునికి పరిహారం చెల్లించి భవనం పడగొట్టి మొదటి దశ పనులకు టెండర్లు పిలవటానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మాస్టర్‌ప్లాన్ అమలుకు గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నపుడు ప్రకటించారు.అప్పటిలో 2018 వరకు రూ.100కోట్లు నష్టపరిహారాలు చెల్లించి భూ సేకరణ గావించారు. కొత్తగా 3.54 ఎకరాల భూములను కూడా సేకరించారు.అయితే తరువాత వచ్చిన ప్రభుత్వంలో ఐదేళ్ళ పాటు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. కన్సల్టెన్సీల సమీక్షలకే ప్రణాళికలు మార్చటానికే ప్లాన్లకే సొమ్ములు ధార బోసారు తప్ప పట్టించుకోలేదు. ఈ ఫైలు దుమ్ముదులిపిన ఇఓ బాపిరెడ్డి బాధితునితో ఎన్నో సార్లు మాట్లాడారు ఎప్పటి కప్పుడు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎట్టకేలకు సమస్యను పరిష్కారించారు. ఇఓ చొరవను పలువురు అభినందించారు.

6-4Pg5.qxd:6-4Pg5.qxd 1/1/02 6:24 AM Page 1



# యుఎస్‌లో 20 వేలమంది రెవెన్యూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం తాజాగా రెవెన్యూ విభాగంలో సంస్కరణలకు సిద్ధమైంది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 20 నుంచి 25శాతం సిబ్బందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు యుఎస్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ అధికారులు వెల్లడించారు. వీరిలో ముందుగా పౌర హక్కుల కార్యాలయ ఉద్యోగులపై వేటు పడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి మెయిల్స్ వెళ్లాయన్నారు. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలకు కోత విధిస్తున్న అమెరికా సర్కారు ఆదేశాలమేరకు యుఎస్ ఇంటర్నల్‌రెవెన్యూ సర్వీస్ ఉద్యోగాల తొలగింఉనకు సిద్ధమయింది. ఫలితంగా రెవెన్యూ విభాగానికి చెందిన బహుళ కార్యాలయాలు ఉద్యోగాల్లోని సిబ్బందిపై వేటుపడనుందని రెవెన్యూ ఉద్యోగులకు పంపిన మెయిల్స్‌లో పేర్కొన్నారు. పౌర హక్కుల కార్యాలయంనుంచి 75శాతం మందిని తొల గిస్తామని మిగిలిన ఉద్యోగులనుప్రత్యేక కార్యా లయం కిందకు మారుస్తామని దశలవారీగా తొలగింపులు జరుగుతాయని అందులో తెలిపారు. కాగా ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌నుంచి ఇప్పటికే రెండులక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం ఇటీవల అక్కడి ఆరోగ్య విభాగంపై కొరడా ఝుళిపించింది. ఇందులో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీజూనియర్ ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మికశక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బై అవుట్‌ను అస్త్రంగాచేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఉద్యోగాలు మానే ద్దామని అనుకుని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు అని విజయవంతంగా అమలయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకూ తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## మరేం పర్వాలేదు.. బిలియనీర్లమైపోతాం..

### మార్కెట్లపతనంపై డొనాల్డ్ ట్రంప్

డొనాల్డ్‌ట్రంప్ ట్యారిఫ్‌ల ధాటికి ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అగ్రరాజ్యమార్కెట్లుకూడా వీటిలో భాగమే. మరోవైపు ఈ ఆర్థిక అనిశ్చితులతో మాంద్యం తప్పదన్న భయాలు కూడా వెంటాడుతున్నాయి. అధ్యక్షుడు ఈపరిణామాలపై స్పందిస్తూ ట్యారిఫ్‌లపై తన నిర్ణయం మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా సుసంపన్నం కావడానికి ఇదే సరైన తరుణమన్నారు. మార్కెట్లపటనంపై ఆయన ట్రూత్‌సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అమెరికాలోకి చాలా మంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెదనద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పుఉండదు. మునుపెన్నడూలేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం అని ట్రంప్ అన్నారు. పెద్ద వ్యాపారులు ఎవరికీ ఆందోళనలేదు. వారు ఇక్కడే ఉంటారని వారికి తెలుసు. మన ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే అంవంపై వారు దృష్టిపెట్టారు. ఇదే చాలాముఖ్యం అని ట్రంప్ మరోపోస్ట్‌లో వెల్లడించారు. భారత్‌స హా పలుదేశాలపై ట్రంప్ సుంకాలమోతమోగించిన సంగతి తెలిసిందే. దీనితో ట్రేడింగ్‌లోభారీగా క్షీణించాయి. డోజోన్స్ 5.5శాతం, ఎస్అండ్‌పి 500 సూచీ 5.97 శాతం మేర నష్టాలపాలయ్యాయి. ఈరెండు రోజుల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా ఐదు లక్షలకోట్ల డాలర్లమేర తగ్గిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ధరల బెంగతో స్టోర్లకు అమెరికన్లు పరుగులు

చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగకముందే వస్తువులు కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. తైవాన్‌పై ట్రంప్ 32 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రా నిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. 'యేడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా' అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు. ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాం ద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

ఇదిలా ఉండగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10 శాతాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఈ నెల 10 నుంచి విధిస్తా మని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈ క్రమంలోనే యుఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టి నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.



అయితే, యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అము సమయానికి ముందే నౌకలు, విమానాల్లోలోడ్ అయి, రవాణామధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే, ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10 శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.



## నేడు పంబన్‌లో రైల్వే వంతెన ప్రారంభం

**రామేశ్వరం(తమిళనాడు), ఏప్రిల్ 5:** రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన పంబన్‌రైల్ బ్రిడ్జిని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఓడలు వచ్చినపుడు బ్రిడ్జిని పైకిలేపి దారిచ్చేలా అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీతో ఈవంతెన నిర్మించారు. దేశంలో ఇలాంటి బ్రిడ్జిని నిర్మించడం ఇదే తొలిసారి. శ్రీరామనవమి సందర్భంగా భారత ఇంజనీరింగ్ అద్భుతానికి ప్రతీక అయిన ఈ వారధి ప్రారంభం అవుతోంది. ఈ బ్రిడ్జిని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ తమిళనాడులో పర్యటించనున్నారు. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవున ఈ పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జిమధ్యలో షిప్ వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్‌ను ఏర్పాటుచేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఇంజనిర్లు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. తుప్పుపట్టకుండా బ్రిడ్జి మొత్తం స్పెషల్‌కెమికల్‌తో కోటింగ్ చేసారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో రామేశ్వరం నుంచి మెయిన్‌ల్యాండ్‌కు అనుసంధానించే నూతన పంబన్‌రైలు వంతెన ప్రారంభిస్తారు. అలాగే తమిళనాడులో రూ.8300 కోట్లకుపైగా వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు సర్వీసును కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఇంట్లో నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌శర్మ శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారంజరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయన ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులోఎలాంటి న్యాయవిధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలోఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయాలని సుప్రీంకోర్టు కొల్లిజియం ఇటీవల సిఫారసుచేసింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించినా కొల్లీజియం సిఫారసును మార్చి 28న కేంద్రం ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సిజెఐ సంజీవ్‌ఖన్నా హామీ ఇవ్వడంతో ఆందోళనను బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గతవారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది దీనిని ప్రీమెచ్యూర్ పిటిషన్‌గా సుప్రీం బెంచ్ భావిస్తూ కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణచేస్తున్నందున పూరికాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నిర్ణయం ప్రకటిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. గతనెల14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్‌రూమ్‌లో పెద్ద ఎత్తున కాలిన నోట్లకట్టలు బయటపడ్డాయి. ఆ నోట్లకట్టలతో తనకు సంబంధంలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన పెద్ద ఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సిజెఐ నియమించిన సంగతి తెలిసిందే.

## జెలెన్‌స్కీ సొంతనగరంపై రష్యా దాడులు

**కీవ్, ఏప్రిల్ 5:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీరీపై మాస్కో క్షిపణి ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిదిమంది చిన్నారులు సహా మొత్తం 18 మంది మరణించారని 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్టుమెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడిచేస్తున్నామనే విషయం తెలిసే



రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇవిప్రమాదవశాతూనత జరిగిన దాడులు కావని, ఎక్కడ దాడులుచేస్తున్నారనే అంశం వారికి కచ్చితంగా తెలుసు అన్నారు. రష్యా ఉద్దేశ్యపూర్వకంగానే క్రైవీరీలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపైక్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతోమాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించిందన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషిచేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈదాడులతో ముగిసాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదని జెలెన్‌స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేఉద్దేశ్యం రష్యాకులేదనే సమాచారం ప్రపంచం మొత్తానికి తెలుస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లోజరిపిన చర్చల్లో భాగంగా వారు పలునిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపచేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలాచూడాలని అమెరికా రష్యా ఒప్పందంచేసుకున్నాయి. ముందుగా ఈరెండు రంగాలవరకూ దాడులు ఆపాలని ట్రంప్‌సూచించారు. పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని చెపుతోంది.

## అంతరిక్షంలో పరిశోధన ముగించుకుని తిరిగి వచ్చిన పోయం-4

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో పరిశోధనలు ముగించుకుని పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ పోయం-4 క్షేమంగా హిందూ మహాసముద్రంలో పడిపోయింది. ఇస్రో మరో గఘన పరిశోధనలు ఈ పోయం-4తో పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలను భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టిన తర్వాత పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లోని ప్రత్యేకంగా రూపొందించిన ఎగువ దశ (పిఎస్4) మరో 24 పేలోడ్లతో ఒక అంతరిక్ష కక్ష్యను చేరుకుంది. పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌గా పోయం-4గా కూడా దీన్ని పిలుస్తారు. పోయం-4 55.2 డిగ్రీల వంపుతో 350 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యకు చేరి తన పరిశోధన ప్రారంభించింది. ఇందులో మొత్తం 24 పేలోడ్లను ఉంచుకుని వివిధ రూపాలలో అంతరిక్ష పరిశోధన చేసి భూకేం ద్రాలకు విలువైన సమాచారం అందించగలిగింది. ఈ పేలోడ్లలో 14 ఇస్రో రూపొందించగా, మిగిలినవి ఇతర ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రూపొందించాయి. ఈ అన్ని ఉపకరణాలు ఇప్పటిదాకా పోయం-4లోనే ఉండి తమ పనితీరు కనబరిచిన తర్వాత శుక్రవారం క్రమేణా అంతరిక్షం నుంచి దిగి భూ వాతావరణంలోకి



పోయం-4 యొక్క చివరి జాడలు

ప్రవేశించి అనంతరం హిందూ మహా సముద్రంలో పడినట్లు ఇస్రో ప్రకటించింది. పోయం-4 కక్ష్యలో ఉన్నప్పుడు ఇస్రో రాడార్ సౌకర్యాలు మరియు యునైటెడ్ స్టేట్స్ స్పేస్ కమాండ్ సౌకర్యాల ద్వారా నిరంతరం ట్రాక్ చేయబడింది. ట్రాకింగ్ డేటా రీఎంట్రీలో కూడా ఉపయోగపడింది. చివరిగా భూమికి 174 కిలోమీటర్లు/165 కిలోమీటర్లకు చేరిన తర్వాత ఇస్రో భూకేంద్రాల నుంచి దీన్ని పరిశీలించింది. అనంతరం ఇస్రో సిస్టం ఫర్ సేఫ్ అండ్ సస్టయినబుల్ స్పేస్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ నిశితంగా దీన్ని పరిశీలించింది. పోయం-4 మాడ్యూల్ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత శుక్రవారం హిందూ మహాసముద్రంలో క్షేమంగా పడిందని, అయితే దీన్ని ప్రయోగించిన లక్ష్యం నెరవేరిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది ఇస్రోయొక్క నిబద్ధతతకు నిదర్శనమని, బాహ్య అంతరిక్ష వాతావరణంతో పాటు అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు కూడా ఇటువంటి ప్రయోగాలు,పరిశోధనలు అవసరమని చెప్తున్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

**ఛత్తీస్‌గఢ్,ఏప్రిల్ 5:** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. అమిత్‌షా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026నాటికి నక్సల్ సమస్య అంతం అవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిసాయి. ఆయుధాలు వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డంపెట్టుకుని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్‌షా అన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగం అయిన వారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గత ఏడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ



ఏడాది తొలిమూడునెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు. 50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరం అయిందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారన్నారు. అయితే స్థానికులు, వైద్య, విద్య సదుపాయాల తోపాటు ఆధార్, రేషన్‌కార్డుల, ఆరోగ్యబీమా పొందినపుడే ఇది సాధ్యం అవుతుందన్న అమిత్‌షా నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధిచెందుతుం దన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛతీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ హామీ ఇచ్చారు.

## ఉక్రెయిన్ వాసులకు హోంల్యాండ్ మెసేజ్ టెర్రర్

### తర్వాత ఎర్రర్ మెసేజ్ అని దిద్దుబాటు

**వాషింగ్టన్,ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చిన





ప్పటినుంచి వలసల పరంగా అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే అక్రమవలసదారులపై ఉక్కుపాదంమోపి వారిని దేశంనుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాత్కాలిక వలసదారులుగా వచ్చిన వారిపైనా కన్నెర్రచేస్తోంది. ఇలాంటిపరిణామాలవేళ అగ్రరాజ్యంలోని ఉక్రెయిన్ పౌరులకు వచ్చిన ఒక సందేశం వారిని హడలెత్తించింది. వారంరోజుల్లోగా దేశాన్ని వీడాలని మెయిల్ వచ్చింది. అయితే అది పొరపాటు అని చెప్పడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు.2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆదేశానికి చెందిన పౌరులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. మానవతా పెరోల్‌ప్రోగ్రావ్ కింద వారికి అగ్రరాజ్యంలో తాత్కాలిక నివాసం కల్పించారు. ఇటీవలే వీరందరికీ ఒక మెయిల్ వచినచంది. మీ పెరోల్‌ను రద్దుచేస్తున్నామని, ఇంకా అమెరికాలోనే ఉండాలని అనుకోవద్దు. ఏడురోజుల్లోగా దేశం విడిచివెళ్లిపోవాలి లేదంటే ఫెడరల్ ప్రభుత్వమే వెతికి పట్టుకుంటుంది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాలిసి ఉంటుంది. యుఎస్‌నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టేస్తాం అని ఆసందేశంలో ఉంది. ఈక్రమంలోనే తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతినిది స్పందించారు. అది పొరపాటుగా వెళ్లిన సందేశం అన్నారు. ఉక్రెయిన్‌పౌరులకు కల్పించిన పెరోల్‌ను రద్దుచేయలేదని పేరొనకన్నారు. ఎర్రర్ మెసేజ్‌లు వచ్చినవారందరికీ మళ్లీ మెయిల్స్ పంపించినట్లు తెలిపారు. వారి తాత్కాలిక నివాస హోదాలో ఎలాంటి మార్పులేదన్నారు. 2022 అక్టోబరు తన్వాత నాలుగుదేశాలనుంచి అమెరికాకు వలసవచ్చిన సుమారు 5.32 లక్షలమందికి తాత్కాలిక హోదాను కల్పించింది. అదేసమయంలో ఉక్రెయిన్‌ఋంచి వచ్చిన 2.40 లక్షలమంది తాత్కాలిక చట్టహోదాను కూడా రద్దుచేయాలని ట్రంప్ యంత్రాంగం ప్రణాళిక చేస్తున్నట్లు వార్తలువచ్చాయి. అనుకున్నట్లుగానే ఎర్రర్‌మెసేజ్ రావడంతో ఉక్రెయిన్ వలసవాదులందరూ భయపడిపోయారు.



## మయన్మార్‌కు క్వాడ్‌దేశాలు 20 మిలియన్ డాలర్ల సాయం

**నాయ్‌పైథా,(మైన్మార్), ఏప్రిల్ 5:** భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు క్వాడ్‌దేశాలుముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయం ప్రకటించాయి. భారత ప్రతినిధి రణధీర్‌జైస్వాల్ ఈ సమాచారం ప్రకటించారు. గతనెల 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నదని మయన్మార్ థాయ్‌లాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్‌దేశాలు ముందుకువచ్చాయని, 20 మిలియన్లకుపైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయన్నారు. అంతేకాకుండా ప్రాణాధార సాయం కూడా అందిస్తారని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటికే ఆపరేషన్‌బ్రహ్మా కింద భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనం అని ఆయన ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధానిమోడీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్‌మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆదేశప్రజలను ఆదుకునేందుకు భారత్‌తరపున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో అక్కడ సాధ్యమైనంతగా త్వరగా విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని హ్లాయింగ్‌కు మోడీ సూచించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు. గతనెల 28 వ తేదీ సంభవించిన భూకంపానికి మయన్మార్ పూర్తిగా దెబ్బతిన్నది.

ఈప్రకృతి విపత్తుకారణంగా ఇక్కడ మృతిచెందినవారి సంఖ్య 3వేలు దాటేసింది. ఈ క్రమంలో దేశానికి సాయం చేసేందుకు పలుదేశాలు ముందుకు వచ్చాయి. భారత్ ఆపరేషన్ బ్రహ్మా పేరుతో పెద్దఎత్తున మానవతా సాయం పంపిస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యలు చేపట్టాయి.



# స్నైపర్ షూటర్‌గా కిమ్‌జోంగ్

**ప్యాంగ్‌యాంగ్, ఏప్రిల్ 5:** ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తుపాకీ ఎక్కుపెట్టారు. స్నైపర్ రైఫిల్‌ను పేల్చారు. కొత్తగా అభివృద్ధి చేసిన దానిని పరిశీలించారు. మిలిటరీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యూనిట్లకు వీటిని సరఫరా చేయడం కోసం స్వదేశం సిద్ధం చేసిన స్నైపర్‌ను కిమ్ పేల్చారు. తర్వాత తన ప్రదర్శన ఎలా ఉందో చెక్ చేసుకొని సంతృప్తి వ్యక్తం చేశారని ప్రభుత్వరంగ మీడియా వెల్ల డించింది. ఈ నేపథ్యంలో బలగాల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుతం కిమ్ మిలిటరీ వ్యూహంలో ప్రత్యేక యూనిట్లను బలో పేతం చేయటం ఒకటి. ఉక్రెయిన్-రష్యా యు ద్ధంలో పుతిన్ సేనలకు అనుకూలంగా ఉ. కొరియా తన బలగాలను పంపిన సంగతి తెలి సిందే. వారిలో ఈ ప్రత్యేక యూనిట్లకు చెందిన సభ్యులు కూడా ఉన్నారని ద.కొరియా వెల్లడించింది. రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధం చేయడానికి ఉత్తర కొరియా నుంచి విడతల వారీగా 14,000 మంది సైనికులు వెళ్లినట్లు తెలుస్తోంది. వారిలో 4,000 మంది మరణించడమో.. గాయపడడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. కిమ్ సమక్షంలో ఇటీవల ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయ డంతోపాటు భూమి, సముద్రంపై కూడా దాడులు చేయగలవని తెలిపాయి.

## శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి కళ్యాణానికి స్పీకర్‌ను ఆహ్వానించిన ఆలయ ఈవో

విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం లో నిర్వహించే శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి కళ్యాణానికి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులను ఆలయ ఈవో సుబ్బారావు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు . ఈ సందర్భంగా ఈవో అయ్యన్నపాత్రులతో మాట్లాడుతూ ఆలయంలో ఈనెల 8న జరిగే శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 30న జరిగే చందన ఉత్సవంలో తమ పాల్గొవాలని కోరారు. ముందుగా దేవస్థానం వేద పండితులచే ఆశీర్వచనాలు చెప్పించి, దేవస్థానానికి ప్రత్యేకంగా ముద్రించిన పంచాంగం, స్వామి వారి తీర్థప్రసాదాలను కూడా స్పీకర్ దంపతులకు అందజేశారు.

## జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సమక్షంలో..

# 11 మంది మిలీషియా సభ్యులు లొంగుబాటు

పాడేరు,ఏప్రిల్5,ప్రభాతవార్త:

నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ గాలికొండ ఏరియా కమిటీకు చెందిన 11 మంది మిలీషియా సభ్యులు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పీ(అడ్మిన్) కె.ధీరజ్,చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా సమక్షంలో జన జీవన స్రవంతిలో కలవడానికి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్వచ్ఛందంగా లొంగిపోయారు.లొంగిపోయిన 11 మంది మిలీషియా సభ్యులు జి.కే. వీధి, కొయ్యూరు మండలాలలో అనేక మారుమూల ప్రాంతాలు మరియు చెరుకుంపాకలు, చీడిగొంది, జెర్రిగొంది, జి.కొత్తపాలెం, అన్నవరం, కుండలేయగొంది, చట్రాయి వంటి ప్రాంతాలలో అనేక నేరాలకు పాల్పడిన ఈ మిలీషియ సభ్యులు, మావోయిస్టు పార్టీ అవలబిస్తున్న కాలం చెల్లిన సిద్ధాంతాలకు విసుగు చెంది మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను వీడాలని నిర్ణయించుకొని లొంగిపోయారు.అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు శాఖ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా చేపట్టిన స్ఫూర్తి, ప్రేరణ, నిర్మాణ్, సరళ్, సంకల్పం వంటి కార్యక్రమాల ద్వారా అనేక మంది గిరిజన యువతియువకులు ఉద్యోగ ఉపాది అవకాశాలు పొందుతున్నారని, అదేవిధంగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు, జాగృతి వంటి ఆవరేనేస్స్ కార్యక్రమాలు, జి.కే. వీధి, కొయ్యూరు మండలాలో కోర్ ఏరియాలాలో జియో, ఎయిర్టెల్ మరియు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మారుమూల ప్రాంతాలైన కుంకుంపూడి, చిన్న అగ్రహారం, వంటి ప్రాంతాలకు రోడ్లు పూర్తయ్యాయి మరియు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాలకు మరిన్ని రోడ్లు వేయబడుతున్నాయి. ప్రస్తుత రహదారి నెట్వర్క్ కారణంగా, ప్రజలు అన్ని ముఖ్యమైన ప్రదేశాలకు అంటే, మండల ప్రధాన కార్యాలయాలు, ఆసుపత్రులు, సంతలు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటికి ప్రభుత్వ మరియు ప్రైవేట్ వాహనాల ద్వారా సులభంగా రవాణా చేయగలుగుతున్నారు. అదేవిదంగా ప్రభుత్వ నిర్మాణాత్మక సరెండర్ విధానం మరియు అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై జన జీవన స్రవంతిలో కలిసి పోలీసు వారి ఎదుట స్వచ్ఛంగా లొంగిపోయారు. ఈ లొంగిపోయిన 11 మిలీషియా సభ్యులు సుమారు 39 నేరాలలో పాల్గొని ఉన్నారన్నారు.

**పోలీసులకు లొంగిపోయిన మిలీషియా సభ్యుల వివరాలు**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు.వంతల భాస్కరరావు (24).కె. వీధి మండలం చేరుకుంపాకలు గ్రామం,తాంబేలు సుబ్బారావు(33)జి.కె వీధి మండలం, దేవరాపల్లి పంచాయితీ చింతగొంది గ్రామం,కొర్రా కృష్ణ(20)దేవరాపల్లి పంచాయితీ కుండలయిగొంది గ్రామం,గెమ్మెలి పెంటయ్య(40) దేవరాపల్లి పంచాయితీ కుండలయిగొంది గ్రామం, పాంగి సత్తిబాబు ( 25) కొయ్యూరు మండలం, చీడిపాలెం పంచాయితీ, జెర్రిగొంది గ్రామం,కొర్రా కామేష్ (27) జి.కె వీధి పంచాయితీ జి..కొత్తపాలెం గ్రామం, జర్తా రమేష్ (42)జి.కె. వీధి మండలం గుమ్మరేవుల పంచాయితీ చేరుకుంపాకలు గ్రామం, నైనా గోపాల్ (32) గుమ్మరేవుల పంచాయితీ, చేరుకుంపాకలు గ్రామం కూడా బొంజుబాబు(63) గుమ్మరేవుల పంచాయితీ, అన్నవరం గ్రామం, కిల్లో బుద్ధుడు (28) గుమ్మరేవుల పంచాయితీ అన్నవరం గ్రామం, కొర్రా చిన్నారావు( 50) దారకొండ పంచాయితీ పేట్రాయి గ్రామానికి చెందిన మిలీషియా సభ్యులు లొంగిపోయారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని మావోయిస్టులకు ఎస్పీ పిలుపు నిచ్చారు.అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గాని, బంధుమిత్రుల ద్వారా గాని, తమ దగ్గర లోని పోలీసు స్టేషన్ లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులును గాని సంప్రదించాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.

## పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా" దేవర"!





(7వ పేజీ నుంచి తరువాయి)

నియోజకవర్గానికి చెందిన టిడిపి జనసేన నాయకులు గెద్దం బుజ్జి, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, గింజల లక్ష్మణరావు ,బొందు కాశీ విశ్వనాథ్ ,వెలగా శ్రీనివాసరావు, కొరిమి సూర్య గణేష్ ,సుధా డెవలపర్స్ ఇందుకూరి రవిరాజు, సుధారాజు ,వెలగా సుధాకర్, లతోపాటు విలియం కేరి, సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, తదితరులు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడినందుకు పార్టీ పట్ల తన క్రమశిక్షణకు తగిన గుర్తింపు లభించిందని అన్నారు. నా పట్ల నమ్మకం కలిగి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి కట్టబెట్టడం ఎంతో సంతోషంగా ఉందని హెూం మంత్రి రుణం తీర్చుకోలేనని చైర్మన్గా ఎన్నికైన సత్యనారాయణ అన్నారు.

## కువైట్ నుంచి తిరుపతికి విమాన సర్వీస్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉన్న తెలుగువారు తనను ఎప్పుడైనా ఫోన్ లో గానీ, నేరుగా గానీ సంప్రదించవచ్చని చెప్పారు. తెలుగు రాష్ట్రాలకు ధీటుగా కువైట్ లో ఉగాది వేడుకలను నిర్వహిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. కువైట్ లో స్థిరపడిన వారిలో మధ్యతరగతి ప్రజలు సైతం అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పెద్ద మనసు చాటుకుంటున్నారన్నారు. విదేశంలో ఉన్నా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రశంసించారు.

**ఆంధ్రాను అగ్రస్థానంలో నిలబెడతాం**

అయిదేళ్ల వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అగ్రస్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమిస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కువైట్ ఎన్.ఆర్.ఐ. టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్నామన్నారు. కార్యకర్తలను ఆదుకోవడానికి మంత్రి లోకేష్ ప్రారంభించిన సంక్షేమ నిధి ఆలోచన పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, కూటమికి అండగా ఉండడానికి వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఓటు వేసిన ఎన్.ఆర్.ఐ.లకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తటస్తులు రాజకీయాల్లోకి రావాలన్న నినాదంతో చంద్రబాబు నాయుడు 1999లో తనకు అనకాపల్లి ఎంపీ టికెట్ ఇచ్చారని, రాజకీయాలకు కొత్త అయినప్పటికీ వినూత్న పంథాలో ప్రచారం చేసి గుడివాడ గురునాథరావు లాంటి బలమైన నాయకుడిని ఓడించానని వివరించారు. పోటీ చేసిన ఆరు సార్లు ఓటమి లేకుండా గెలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కొత్త తరం నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కువైట్ లోని పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట టీడీపీ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం, కువైట్ లోని కార్యక్రమ నిర్వాహకులు మురళి, సుధాకర్, వెంకట తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

**బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం**

**విద్య తోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పిన మహానేత**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్.**

విశాఖపట్నం, ఏప్రిల్ 05 ప్రభాతవార్త

సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహోన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు, బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం ఆర్కె బీచ్ పామ్ బీచ్ వద్ద ఆయన విగ్రహానికి అధికారులు, వివిధ సంఘాల నాయకులు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితజాతులపట్ల అవలంబించే అంటరానితనానికి, వారికి జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపడానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్తూ ఒక కార్యకర్తగా ఆయన ప్రజాజీవనంలోకి అడుగుపెట్టారని అన్నారు. సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహోన్నతమైన సేవలు అందించారని తెలిపారు. కేంద్ర కార్మిక మంత్రిగా అమలు చేసిన కార్మిక చట్టాలు ఇప్పటికి అమలులో ఉన్నాయని కార్మిక సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన కృషి, కష్టపడే తత్వం వల్ల దేశానికి ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన నిర్వహించిన ప్రతి శాఖలోనూ ఎంతో ఉన్నతంగా పనిచేశారని కొనియాడారు. జిల్లాలో దళితుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని దళిత ప్రజలు అందిపించుకోవాలని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సూచించిన విధంగా చదువు ఒక్కటే భవిష్యత్తును మారుస్తుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని అదేవిధంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ , స్టాండప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి ప్రభుత్వ పథకాలను దళితులు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో వెనుకబడిన కుటుంబాలను ఆదుకునేందుకు పి 4 కార్యక్రమం ద్వారా రూపకల్పన జరుగుతుందని చెప్పారు. జిల్లాలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల చొరవతో వెనుక బడిన తరగతుల వసతి గృహాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వెనుకబడిన తరగతులు, దళిత విద్యార్థుల్లో నైపుణ్యత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు దళిత ప్రజల కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన ఎనలేని కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహోన్నత వ్యక్తికి భారతరత్న అవార్డును అందించాలని అన్నారు. అలాగే జిల్లాలో వెనకబడిన తరగతుల వారికి నైపుణ్యాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలోసోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టర్ రామారావు, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జిల్లా అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ , మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, బి కళ్యాణ్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ , విదసం ప్రెసిడెంట్ వెంకటరావు , ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బారాయుడు,. డివిఎంసి సభ్యులు పూండి మల్లేశ్వరరావు, డి రాజబాబు , చొక్కాకుల రాంబాబు , ఏమోర్పీఎస్ సభ్యులు అలమండ ప్రసాద్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఏ. రాజు , డిఎంసి సభ్యులు అంజిబాబు, శ్రీనివాసరావు , ఆకుల మాలతి సఫాయికర్మఛారీస్, భీమసేన నాయకులు సిద్ధార్థ , జోసఫ్ సీనియర్ ఎస్సీ నాయకులు , వి చిరంజీవి , పెట్టి రమణ , వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ టూ ఢిల్లీ

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎంత ప్రయత్నం చేస్తున్నా సరే గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. గంజాయి స్మగ్లర్లు అక్రమ రవాణాను పట్టుకోకుండా ఉండేందుకు ఎవరికీ దొరక్కుండా రకరకాల మార్గాలలో గంజాయి దందా సాగిస్తున్నారు. రైళ్లు, బస్సులలో రవాణా చేయడం, నిత్యావసర వస్తువులను సరఫరా చేసే లారీలలో పంపే ప్రయత్నం చేయడం, ఇక వాహనాలలో ప్రత్యేకమైన సీక్రెట్ లాకర్లను ఏర్పాటు చేయడం వంటి అనేక మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు గంజాయి రవాణాను కట్టెడి చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు..పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నారు.. తాజాగా విశాఖ నుండి గంజాయిని ఢిల్లీ తరలిస్తున్నట్లు సమాచార రావడంతో దువ్వాడ పోలీసులు మెగా వేసి గంజాయి రవాణాను అడ్డుకున్నారు.. దీనికి సంబంధించిన వివరాలను శనివారం పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిసిపి 2 మేరీ ప్రశాంతి వివరాలను తెలియజేశారు.. ఈనెల నాలుగో తేదీన విశాఖ నుండి ఢిల్లీకి గంజాయి రవాణా జరుగుతున్నట్లు దువ్వాడ పోలీసులకు సమాచారం అందింది.. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి బీట్ సిబ్బంది ద్వారా బస్ స్టాప్ , రైల్వే స్టేషన్ లలో, నిఘా పెట్టారు.. ఈ నేపద్యంలో పశ్చిమ ఢిల్లీకి చెందిన భరత్ సింగ్(37) అనే వ్యక్తి కూర్మన్నపాలెం , వివిఎస్సిఆర్టిఎస్ డిపో ఎదురుగా కొన్ని సంచులలో లగేజ్ తో నిల్చొని ఉన్నాడు.గంజాయి బీట్ సిబ్బంది గమనించి అనుమానంతో, అధికారులకి తెలియజేశారు.. దీంతో అతనిని పట్టుకుని తనిఖీలు చేయగా అతని వద్ద గంజాయి ఉన్నట్టు గుర్తించారు.. భరత్ సింగ్ ను పోలీసులు విచారించగా అతను రాజ్ సింగ్ అనే వ్యక్తితో కలిసి ఢిల్లీ పరిసర ప్రాంతాలలో బట్టల వ్యాపారం చేస్తున్నట్లు తెలిపాడు.రాజ్ సింగ్ స్నేహితుడు ఢిల్లీకి చెందిన అమిత కుమార్ సింగ్ విశాఖలో రూమ్ అద్దెకు తీసుకుని ఉంటూ, ఏజెన్సీ ఏరియా లో గంజాయి కొని , ఢిల్లీ కి రవాణా చేస్తున్నట్లు పోలీసులు విచారణలో తెలిపాడు.. అతనికి సహకరిస్తే, కమిషన్ ఇస్తానని చెప్పగా, అతను రాజ్ సింగ్ , అమిత తో కలిసి , గత నెల మార్చి లో విశాఖ నుండి ఢిల్లీ గంజాయి తీసుకెళ్లినట్లు విచారణలో స్పష్టం చేశాడు.. అదే విదంగా ఈనెల రెండో తేదీన అమిత సింగ్ ఫ్లయిట్ టిక్కెట్స్ బుక్ చేయగా వారిద్దరూ వచ్చినట్లు, అమిత సింగ్, వారిని , మర్రిపాలెం దగ్గర ఓ ఇంట్లో ఉంచినట్టు విచారణలో చెప్పాడు.. ఈ మేరకు ఈనెల నాలుగో తేదీన ఒక ఆటో లో గంజాయి బ్యాగు లను తీసుకుని వచ్చి, కూర్మన్నపాలెం వద్ద ట్రావెల్ బస్ ఎక్కడానికి వచ్చి వేచి ఉండగా పోలీసులకు చిక్కినట్టు నేరస్తుడు చెప్పాడు. దువ్వాడ పోలీసులు భరత్ సింగ్ ను అరెస్టు చేసి అతని నుండి 6 ప్లాస్టిక్ బ్యాగు లలో ఉన్న 46 పాక్కెట్ల 126 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.. కాగా మిగిలిన ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉన్నారు.. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.. ఈ కార్యక్రమంలో సౌత్ ఏసిపి త్రినాధ రావు, దువ్వాడ సీఐ మల్లేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

## నర్సీపట్నం ట్యాంక్ బండ్ కల సాకారం కానుంది : సభాపతి స్పీకర్ అయ్యన్న

(7వ పేజీ నుంచి తరువాయి)

కాకుండా, ట్యాంక్ బండ్ అభివృద్ధి ప్రతిపాదనను రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల వ్యవధిలోనే రూ.4.50 కోట్ల రూపాయలు రోడ్లు భవనాలు శాఖ ద్వార నిధులను అయ్యన్నపాత్రుడు మంజూరు చేయించారు. ఈ ట్యాంక్ బండ్ వద్ద విగ్రహాలు, ఆధునిక లైటింగ్, భూసౌందర్యం (ల్యాండ్‌స్కేపింగ్),బ్యూటిఫికేషన్ అలంకరణతో కూడిన పూల తోటలు, ప్రతి విగ్రహం మధ్యలో స్టాల్స్ ఏర్పాటు వంటి అంశాలపై శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో చర్చించారు. త్వరలోనే టెండర్ల ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి విషయంలో, నాణ్యత విషయంలోను, ఎటువంటి రాజీపడబోనని అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో వివి రమణ, మున్సిపల్ కమిషనర్ జే సురేంద్ర, రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ ఈ విద్యాసాగర్, ఏ ఈ నారాయణరెడ్డి, ఏఈ ప్రసాద్, పర్యాటక శాఖ అధికారులు డి ఈ స్వామి, టూరిజం మేనేజర్ ఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా 62వ జాతీయ సముద్ర దినోత్సవం

(7వ పేజీ నుంచి తరువాయి)

చైర్మన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, సముద్ర యాత్రికుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పించారు. అనంతరం పోర్ట్ టగ్ ఫ్లోటిల్లా ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నౌకాయాన, సముద్ర రవాణా రంగాలు దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, పోర్ట్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో విశాఖపట్నం పోర్ట్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీ దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్టీఎస్, శ్రీ రాజేశ్ మిత్తల్, డి ఐ జి, ఇండియన్ కోస్ట్ గార్డ్, శ్రీ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్, హెచ్ఐఎంటి, విశాఖపట్నం తదితరులు పాల్గొని సముద్రయాన రంగంలో విశేష సేవలు అందించి అమరులైన ఉద్యోగులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగాదిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వర్షపు గాలులకు విరిగిన అరటి తోటలు .. అపార నష్టం.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

అనుకోకుండా శనివారం సాయంత్రం వీచిన వర్షపు గాలులకు మండలంలోని చీడిక కొత్తూరు గ్రామంలో అరటి తోటలు విరిగి అపార నష్టం సంభవించింది.! గ్రామానికి చెందిన నర్సింగరావు అనే రైతుకు చెందిన అరటి తోట ఈ గాలులకు పూర్తిస్థాయిలో విరిగిపోవడంతో సుమారు 5 లక్షలు నష్టం చోటుచేసుకుందని రైతు కన్నీరు పెట్టుకున్నాడు. తక్షణమే అధికారులు ఆదుకోవాలని కోరారు. రైతు నర్సింగ రావు తో మాట్లాడిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)





బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతిని పురస్కరించుకొని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తమ కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకన్నారు.ఈ సందర్భంగా సిపి బాగ్చి బాబు జగ్జీవన్ రామ్ ని స్మరించుకుంటూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు , గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, ఆదర్శప్రాయుడనీ బాబు జగ్జీవన్ రామ్ ని కొనియాడారు.. 1971 భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా సమర్థవంతంగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత దేశానికి చేసిన గొప్ప సేవలను కొనియాడారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చారు , భారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధాని గా కూడా వ్యవహరించారు.ఒక సామాన్య పేద దళిత కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి చేరుకున్న వారు బాబు జగ్జీవన్ రామ్ రాజనీతిజ్ఞుడు, పరిపాలన దక్షుడు పేరొందారన్నరు.. ప్రజల చేత ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్నారని, అంతేకాకుండా వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం, భారత వ్యవసాయ రంగం ఆధునీకరణకు ఎంతో కృషి చేశారనీ సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి తో పాటుగా డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్, ఎ.డి.సి.పి(అడ్మిన్), డా. వి.బి.రాజ్ కమల్ , ఏ.సి.పి (ఏ.ఆర్), ఆర్.ఐ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పోలీసు కుటుంబానికి మెడికల్ భద్రత అవసరం

**ఆకస్మికంగా ఆరోగ్యం పాడైతే ఇన్సూరెన్స్ గొడుగులా కాపాడుతుంది**

**హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై నిర్వహించిన సమావేశంలో పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**





(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

ప్రతి పోలీసు కుటుంబానికి మెడికల్ భద్రత అవసరమని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు. శనివారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్, టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ లో హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై పోలీసు సిబ్బంది తో పాటుగా పలు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పోలీసు యూనిట్ , దేశంలో, రాష్ట్రంలో పూర్తి హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన మొదటి యూనిట్ గా నిలవాలన్నారు. ఈ నెల ఏప్రిల్ 30 లోగా 100 శాతం హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తన ఉద్దేశం అన్నారు. ఏడు రోజులు పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సెల్ ద్వారా ఆసుపత్రికి వెళ్లినప్పుడు పేషెంట్ ను చూసుకుంటే సరిపోతుందన్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ సదరు పోలీస్ ఇన్సూరెన్స్ సెల్ చూసుకుంటుందని తెలిపారు, ఆకస్మికంగా ఆరోగ్యం పాడైతే, సదరు ఇన్సూరెన్స్ గొడుగులా కాపాడుతుందన్నారు..మీకు నచ్చినటువంటి ఇన్సూరెన్స్ తీసుకోవచ్చన్నారు , అవసరం మేరకు నగర పోలీసు శాఖ వెల్ఫేర్ ఫండ్ నుండి కూడా తగు నగదు విడుదల చేసేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామన్నారు., మీ కుటుంబ సభ్యులతో చర్చల అనంతరం మీకు ఉపయోగపడే ప్లాన్ తీసుకోమని తెలిపారు. అనంతరం పలు పలు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు పోలీసు సిబ్బందికి సరిపడే పలు పాలసీ వివరాలను క్షుణ్ణంగా వివరించి, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. సిపి బాగ్చి తమ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటుకు పాటుపడడం పట్ల సిబ్బందితో పాటూ వారి కుటుంబ సభ్యులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు సీతారాముల కళ్యాణం



విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్డు లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈకాళ్యాణం మహోత్సవం 300/Iలు చెల్లించిన వాళ్ళకి కళ్యాణం లడ్డు, పులిహెూర ప్రసాదములు తలంబరాలు ఇవ్వబడునని దేవాలయం కార్యనిర్వహణాథికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## ఘనంగా అశోక్ చక్రవర్తి జయంతి



జగదాంబ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అశోక్ చక్రవర్తి జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం లోని మల్కాపురం వద్ద ఉపాలి బుద్ధవిహార, ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్,విశాఖపట్నం జిల్లా వారు సంయుక్తంగా అశోక్ చక్రవర్తి జయంతి చాలా ఘనంగా నిర్వహించారు. పెయ్యల సిద్ధార్థ ఆహ్వానం పలికారు. మట్టా కృష్ణారెడ్డి , పోలారావు,గౌతం బాబు, అశోకుని , అంబేద్కర్,గౌతం బుద్ధ చిత్రపటానికి పూలమాల అలంకరించారు. బోరవేణుగోపాల్ గౌతం, సింహాద్రి బుద్ధ వందనం నిర్వహించారు. అశోకుడు బౌద్ధ దమ్మానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్రి సత్యనారాయణ, భీమరావు, కామేశ్వరరావు, ఆనంద రావు,ధర్మారావు, సింహాద్రి,ఉదయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

జగదాంబ ఏప్రిల్ 5 ప్రభాతవార్త



భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవం సంధర్భంగా 47వ వార్డు జగజ్జీవన్ నగర్ లో జగజ్జీవన్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి తెలుగు మహిళ అధికార ప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా. ఈతలపాక సుజాత ముఖ్యఅతిధిగా పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి జోహారులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు శ్రీ గుమ్మిడి హానుమంతరావు, కమిటీ మహిళామండలి వాల్లు సుజాతకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.





వివరాలు 6లో..

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి కళ్యాణానికి స్పీకర్‌ను ఆహ్వానించిన ఆలయ ఈవో



వివరాలు 6లో..

## బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం - విద్య తోనే జీవితానికి వెలుగు అని చాటి చెప్పిన మహానేత జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్.



## వర్షపు గాలులకు విరిగిన అరటి తోటలు ..

## అపార నష్టం.!

వార్త 6లో..

## కువైట్ నుంచి తిరుపతికి

# విమాన సర్వీస్

### ప్రవాసాంధ్రులకు గంటా హామీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సహకారంతో కువైట్ నుంచి తిరుపతికి విమాన సర్వీస్ నడిపేలా కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కువైట్ లోని శ్రీ కృష్ణ దేవరాయ గల్ఫ్ రాయల్ ఎన్.ఆర్.ఐ. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగిన విశ్వావసు నామ ఉగాది సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. కువైట్ కు వలస వచ్చిన భారతీయుల్లో తెలుగువారు అత్యధికంగా ఉన్నారన్నారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి అండగా నిలిచేలా ఎన్.ఆర్.ఐ. సేవల పర్యవేక్షణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సహాయ సహకారాల కోసం కువైట్‌లో

వార్త 6లో..



## నర్సీపట్నం ట్యాంక్ బండ్ కల సాకారం కానుంది

### సభాపతి స్పీకర్ అయ్యన్న



**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

సభాపతి స్పీకర్ అయ్యన్న నర్సీపట్నం ట్యాంక్ బండ్ కల సాకారం కానుంది శనివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో రోడ్లు , భవనాలు శాఖ అధికారి ఎస్ ఈ సుధాకర్, పర్యాటక శాఖ అధికారి కె రమణ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉన్న సమయంలో నర్సీపట్నం పెద్ద చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయాలని భావించి, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించారు. అప్పట్లో పనులు ప్రారంభమయ్యాయి. అయితే, తరువాత అధికారంలోకి వచ్చిన వై ఎస్ ఆర్ సిపి ప్రభుత్వం ఆ పనులను ఆపివేయడమే

తరువాయి 6లో..

## కాలిఫోర్నియా లో శాన్ రామన్ సిటీ డిప్యూటీ మేయర్‌తో

# ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భేటీ

### రోడ్స్, పార్క్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , గ్రీనరీ డెవలప్మెంట్ కు సంబంధించిన అంశాలు, క్లీన్ వాటర్ ఎడ్యుకేషన్ వంటి పలు అంశాలపై చర్చ




**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు , విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కాలిఫోర్నియా రాష్ట్రంలో గల శాన్ రామన్స్ సిటీ డిప్యూటీ మేయర్ శ్రీధర్ వెరోస్ తో సిటీ హాల్ లో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో పలు అంశాలు పై డిప్యూటీ మేయర్ తో చర్చించారు. సిటీ లో అనేక అంశాలతో పాటు రోడ్స్, పార్క్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , గ్రీనరీ డెవలప్మెంట్ కు సంబంధించిన అంశాలు, క్లీన్ వాటర్ సప్లై, ఎడ్యుకేషన్ తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా సిటీలో భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు , ప్రభుత్వ సహకారం పై డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే వంశీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, విశాలమైన రోడ్లు ఆధునిక విద్యా విధానం, త్రాగునీటి వ్యవస్థ, సిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , వివిధ అంశాలు , ప్రభుత్వ సహకారం సంబంధిత విషయాలు , మెరుగైన జీవనోపాధి అవకాశాలు పై డిప్యూటీ మేయర్ తో చర్చించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు...

# 8న గీతంలో "యోగా మహోత్సవం"

**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు అనుబంధం గా గల మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా ఈనెల 8వ తేదీన యోగా మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. 100 రోజులు, 100 నగరాలు, 100 సంస్థలు పేరిట కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా ప్రాజెక్టు ఈ ఏడాది గీతంకు కేటాయించిందని ఆయుష్ ప్రాజెక్టు నోడల్ అధికారి డాక్టర్ కె.సునీత తెలిపారు. యోగా ద్వారా సంతోస భాగస్వామ్యం అనే నినాధంతో ఈ ఏడాది దేశ వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది జున్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నాహకంగా 74 రోజుల ముందుగా కౌంట్‌డౌన్ డే పేరుతో వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఈ యోగా మహోత్సవాన్ని గీతంలో నిర్వహిస్తున్నట్లు ఆయుష్ ప్రాజెక్టు నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.సునీత తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు యోగాసనాలు, యోగా ప్రదర్శన, ప్రముఖల ప్రసంగాలు ఉంటాయని ఆమె వెల్లడిరచారు. విశాఖలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంతో పాటు, ఆయుష్ అధికారులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్.సి.సి కేడెట్‌లు, యోగా కేంద్రాల ప్రతినిధులు, నగరంలోని వివిధ విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ఈ యోగా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 8వ తేదీన గీతంలో జరిగే కార్యక్రమానికి ఆసక్తి గల వారు, యోగ సాధకులు ఎవరైన పాల్గొన వచ్చునని సూచించారు.

# ఆదర్శనీయుడు బాబు జగజ్జీవన్ రామ్

### టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యక్రమంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనియం అని అన్నారు. ప్రతి ఒక్కరు అతన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తోట రత్నం , పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ , ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్ , ఎన్ అప్పారావు , అనసూరి మధు , బోడ్డేపల్లి లలిత, జి.ఆదినారాయణ , సనపల కిర్తి, మూల అప్పారావు , గాడి సత్యం , తాతినేని శ్రీనివాసరావు, గణగళ్ళ సత్య , వాసుపల్లి రామ్ కుమార్, అప్పారావు, జనార్ధన్ తది తరలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా 62వ జాతీయ సముద్ర దినోత్సవం



**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

ప్రపంచ వాణిజ్యం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర రంగం ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా "62వ జాతీయ సముద్ర దినోత్సవం"ను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ శనివారం ఘనంగా నిర్వహించింది. భారత సముద్ర పరిశ్రమకు పూర్తి స్థాయిలో సేవలందించినవారిని "ఎన్ ఎం డి అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్" ద్వారా సత్కరించి, నౌకాదారుల అమూల్య సేవలను స్మరించుకునే ఉద్దేశంతో ఏట జాతీయ సముద్ర దినోత్సవాన్ని పోర్ట్ లు నిర్వహిస్తాయి. ఈ సందర్భంగా డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్,

తరువాయి 6లో..

## జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సమక్షంలో..

### 11 మంది మిలీషియా సభ్యులు

# లొంగుబాటు

వివరాలు 6లో..



# పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా" దేవర" .!

### ఎంపిక పట్ల అభినందన వెల్లువ..

### కష్టపడినందుకు గుర్తింపు లభించింది:" కొప్పిశెట్టి "...

### హోం మంత్రి అనిత రుణం తీర్చుకోలేను" దేవర "

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాలు కలుపుకొని ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కి చైర్మన్ గా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం దేవవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ,మాజీ సర్పంచ్, జిల్లా గొర్రెల సొసైటీ మాజీ చైర్మన్ దేవవరం దేవర సత్యనారాయణ రాష్ట్ర పార్టీ ప్రకటించిన జాబితాలో చోటు దక్కింది.! టిడిపిలో సభ్యత్వం తీసుకున్నప్పటినుంచి ఉన్నత చదువులు చదివిన దేవర సత్యనారాయణ నేటి వరకు టిడిపినే అంటిపెట్టుకొని ముందుకు సాగిన విషయం తెలిసినదే.! ఈ మేరకు దేవర సత్యనారాయణకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టాలని ఆలోచనకొచ్చిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి అటు తుని నియోజకవర్గంలో పెద్దదిక్కుగా ఉన్న మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు కుటుంబంతో మొదట్నుంచి ముందుకు సాగడం ఇవన్నీ సత్యనారాయణకు పార్టీలో కలిసి వచ్చింది .రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో మొట్టమొదటి జన్మభూమి సభ దేవవరం గ్రామంలో జరిగినప్పుడు ఆ సభ నిర్వహణలో సత్యనారాయణ కీలక పాత్ర పోషించిన సందర్భాలు కూడా ఉన్నాయి .అటువంటి సత్యనారాయణకు హోం మంత్రి అనిత గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్ప చెప్పడం ఎంతో సంతోషమని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ లకు పదవి రావడం పట్ల టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు



తరువాయి 6లో..




# విశాఖ టూ ఢిల్లీ

### నిఘా వేసిన దువ్వాడ పోలీసులు - గంజాయి రవాణాకు అడ్డుకట్ట

### ముఠాలోని ఢిల్లీకి చెందిన ఒకరు అరెస్టు - పరారీలో ఇద్దరు

### 126 కేజీల గంజాయి స్వాధీనం

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిసిపి- 2 మేరీ ప్రశాంతి

- వార్త 6లో..

## రామానాయుడు స్టూడియోకు కలెక్టర్ నోటీసులు

విశాఖపట్నం మార్చి 5 ప్రభాతవార్త

రుషికొండ బీచ్ రోడ్డు వద్దగల రామానాయుడు స్టూడియోకు జిల్లా కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. రెండు వారాలు టైం ఇస్తున్నామని తర్వాత చర్యలు ఉంటాయని అందులో పేర్కొన్నారు. రామానాయుడు స్టూడియోలో 34 ఎకరాలు మొత్తం భూమిలో 15.17 ఎకరాలు ఇళ్ల స్థలాలకు మార్పు చేయాలని యాజమాన్యం కోరారు ఇది నిబంధనకు వ్యతిరేకమని అందుకోసమని నోటీసులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.



## సమస్యలు పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. సిహెచ్. శ్రీనివాస్



మాధవధార ౧- ప్రభాతవార్త.

రవాణా శాఖలో సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రవాణా సేవలు అన్ని పూర్తిస్థాయిలో ' పరివాహన్ ' యాప్ లోనే నిర్వహిస్తున్నామని, కంప్యూటర్ పై అవగాహన ఉంటే ఇంటి నుండే ఎల్ఎల్ఆర్, లైసెన్స్, ఇతర సేవలు పొందవచ్చునని ఆయన తెలిపారు. గంభీరం డ్రైవింగ్ ట్రాక్ లో కొత్తగా సెన్సార్ పెట్టడంతో డ్రైవింగ్ పరీక్షలో పాల్గొన్న వారు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ట్రాక్ వద్ద భారీ స్క్రీం ఏర్పాటు చేసి వాహనదారులకు ఏ విధంగా డ్రైవింగ్ చేయాలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తల్లి జన్మనిస్తే, హెల్మెట్ పునర్జన్మణిస్తుందని, వెనక్కు ఉండేవారు ఇద్దరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ప్రతిరోజు ట్రాఫిక్ పోలీసులు, రవాణా అధికారులు కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపారు.

## 16 నుంచి సమ్మెకు సిద్ధపడుతున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు



గాజువాక,ఏప్రిల్ 05,ప్రభాతవార్త:

విశాఖ స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధంమవుతున్నాయి. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపునకు నిరసనగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ నెల 7, 8 తేదీల్లో యాజమాన్యంతో చర్చిస్తామని, సానుకూలంగా స్పందించకపోతే 16 నుంచి విధులు బహిష్కరిస్తామని ప్రకటించాయి. త్వరలో ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతిపత్రాలు ఇస్తామని అఖిలపక్ష కార్మిక సంఘాలు పేర్కొన్నాయి.

## విశాఖ చిత్ర కళా పరిషత్ చిత్రకారులను ప్రశంసించిన మంత్రి కందుల దుర్గేష్




గాజువాక,ఏప్రిల్05,ప్రభాతవార్త:

చిత్ర కళా వీధి చిత్రకళ ప్రదర్శనను ఏప్రిల్ 4 న రాజమహేంద్రవరం లో జైలు రోడ్డు లో అద్భుతం గా ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విశాఖ చిత్రకళ పరిషత్ చిత్ర కళాకారులు చిత్రించిన 200 లకు పైగా పెయింటింగ్స్ ను వివిధ 8 స్టాల్స్ లో ఏర్పాటు చేశారు. సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్,రాష్ట్ర సృజనాత్మకత, సాంకృతిక చైర్ పర్సన్ తేజస్విని పొడపాటి చిత్రకళ స్టాల్స్ లను సందర్శించిన క్రమంలో విశాఖ చిత్రకారులను శాలువాతో సత్కరించి,సర్టిఫికెట్ ను అందజేసి ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమంలో చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాస్, వి. రాహుల్ పట్నాయక్, పి. జోకబ్ రాజు, పి.నాగేశ్వర రావు, డి. భుజంగరావు, నరసింహం, అక్కిరెడ్డి శ్రీనివాస్, కె. మహేష్, వి. శివ సత్యనారాయణ, పి. శంకర్షణ, కె. శివ కుమార్, శ్రీశైలపు రాజు,వి. కృపాల్, కళా రత్న సుంకర చలపతి రావు, చిత్రకారులు డి. త్యాగరాజు, బి. మోహనరావు పాల్గొన్నారు.

## బి.జె.పి.కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



పద్మనాభం,ఏప్రిల్ 5, ప్రభాతవార్త

: పద్మనాభం జంక్షనులో ఉన్న బి.జె.పి.కార్యాలయంలో మండల బి.జె.పి. అధ్యక్షురాలు టి.నాగమణి ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవనరాం 118 వ జయంతి వేడుకలను బి.జె.పి.నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణితో పాటు,మండల ఇనచార్జి రూపాకుల రవికుమార్ జగ్జీవనరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవనరాం కేంద్రమంత్రిగా హరితవిప్లవం, వ్యవసాయ ఆధునీకరణ పద్ధతులకు కృషిచేసారన్నారు. అలాగే స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్తగా సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, పాలూరి కృష్ణారావు, సోమేశ్వరరావు, గౌరిరెడ్డి,పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి.డాక్టర్ నుండి భీమిలి మార్కెట్ చైర్మన్‌గా కె.రామస్వామినాయుడు



పద్మనాభం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త

: మండలంలో అయినాడ గ్రామంలో ఆర్.ఎం.పి.డాక్టర్ గా ప్రజలకు వైద్య సేవలు అందించిన కురిమిన రామస్వామినాయుడు భీమిలి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ఎదిగారు. రామస్వామినాయుడును మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనట్లు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే రామస్వామినాయుడు ఇంత వరకు గ్రామంలో ఆర్.ఎం.పి.డాక్టర్ గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మండల జనసేన అధ్యక్షుడుగా వ్యవహరించారు. ఈ పదవి తమకు దక్కుతుందని తాను కలలో కూడా ఊహిచలేదని ఆయన అన్నారు. అయితే పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన సామాన్య కార్యకర్తకి కూడా మంచి పదవులు ఉంటాయని జనసేన నిరూపించిందని ఆయన అన్నారు. ఈయనకి పదవి లభించడం పట్ల నియోజకవర్గంలో జనసైనికులలో ఆనందోత్సవాలు వెల్లువిరిస్తున్నాయి.ఇప్పటికే పలువురు రామస్వామినాయుడుకి అభినందనలు తెలిపి సత్కరించారు. రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సబ్సిడీపై విత్తనాలు, ఎరువులను అందించడానికి కృషి చేస్తారని ఆయన అన్నారు.

## బాల్యవివాహాల కారణంగా కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు



ఆరిలోవ , ఏప్రిల్ 5 , ప్రభాతవార్త

స్థానిక 13 వ వార్డు ఏ ఎస్ ఆర్ నగర్ ఎంపీపీ స్కూల్ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో శనివారం బాల్యవివాహాల చేయడం కారణంగా కలిగే అనర్థాలపై తల్లితండ్రులకు, స్కూల్ పిల్లల డ్రాప్ అవుట్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణతో పాటు వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రతి విద్యార్థి బడికి వెళ్లేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలన్నారు. బాలివివాహాలు స్కూల్ పిల్లలు డ్రాపౌట్ నివారణ కొరకు ఐసిడిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లతో వార్డు కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు, పిల్లలను చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, అడ్డూరి వెంకటరమణ, అంగన్వాడి టీచర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయులు



గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:

బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా 76వ వార్డు బాబూ జగ్జీవన్ రామ్ కోలనీలో నూతన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ,గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ లోని మారుమూల గ్రామంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులని అన్నారు. భారత తొలి కార్మిక శాఖ మంత్రిగా , ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని కొనియాడారు. నలభై యేళ్ళ సుదీర్ఘకాలం వివిధ శాఖల్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రధాని నరేంద్ర మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు. కార్యక్రమంలో కోలనీ నూతన కమిటీ అధ్యక్షులు రాజేష్, ప్రదాన కార్యదర్శి సురేష్ , సభ్యులు మనోహర్,కన్నారావు,భోగిరాజు,గ్రామ పెద్దలు గంట్యాడ,గురుమూర్తి,పెంటారావు, రమణ,పరదేశి , చిన్నారావు, సత్యారావు,అప్పలరాజు పాల్గొన్నారు.

## యువత బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

గాజువాక,ఏప్రిల్ 05,ప్రభాతవార్త:



ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సమతావాది, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ యువతకు ఆదర్శనీయం అని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ .పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- భారతదేశంలో అత్యధిక కాలం కేంద్ర కేబినెట్ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భారత ప్రగతిలో కీలక పాత్ర వహించారని అన్నారు. ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం వచ్చిందని, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇండియాకు - పాకిస్తాన్ కు మధ్య జరిగిన యుద్ధంలో ఇండియాకు ఘనవిజయం లభించిందని, ఆయన సేవలు దేశానికి గర్వకారణం అని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, ఇతర ప్రోగ్రాం అధికారులు అంజలీదేవి, సంధ్య, నదియా మాట్లాడారు. పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు. అంతా జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

## అయినాడ గ్రామంలో ఘనంగా రాములవారి పెళ్లిరాట ఉత్సవం





పద్మనాభం, ఏప్రిల్ 5,ప్రభాతవార్త :

మండలంలో అయినాడ గ్రామంలో ఉన్న రామాలయం వద్ద శ్రీరామనవమి సందర్భంగా శనివారం గ్రామనాయకుడు మామిడి శివరామకృష్ణ ఆధ్వర్యంలో రాములవారి పెళ్లరాట ఉత్సవంను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ అర్చకులు మంత్రాలు, విష్వక్సేన పూజ , పుణ్యాహవచనంలతో పెళ్లిరాట కార్యక్రమంను నిర్వహించారు. ఆరువ తేదీన ఉదయం కళ్యాణం జరుగుతుందని అన్నారు. శ్రీరామ నవమికి అన్ని గ్రామ పంచాయితీలలో ఏర్పాట్లును పూర్తి చేసారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



జగదాంబ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సంధర్భంగా జివిఎంసి 55వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా. ఈతలపాక సుజాత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి జోహారులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈశ్వరరావు, జి.వీరుబాబు, ఎం,అప్పారావు, ఎం.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ సంస్థలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి...



భీమునిపట్నం ఏప్రిల్ 5 ప్రభాత వార్త

భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో భీమిలి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు డిఏఎన్ రాజు అధ్యక్షతన మండల పార్టీ నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసి సరగడ. అప్పారావు గృహంలో సమావేశం అయినారు. ఈకార్యక్రమంలో ముందుగా మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు మాట్లాడుతూ భీమిలి మండలంలో పంచాయతీలలో నిరుద్యోగులైన యువకులకు కెమిస్ట్రీలుగా ఉద్యోగాలు కల్పించాలని, దివిస్ ఫ్యాక్టరీ అభివృద్ధి చెందాలని, అందుకు అందరం సహకరిస్తామని, స్థానికులకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆదుకోవాలని, మొదటిసారిగా అందరం కలసి సమావేశమైయ్యమని, ఈ విషయం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు మరియుఎంపీ శ్రీ భరత్ దృష్టికి తీసుకొని వెళ్తామని ఆయన చెప్పారు. అనంతరం జడ్పిటిసి గాడు. వెంకటప్పడు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనే విషయం దివిస్ యజమాన్యం మర్చిపోయిందని, దివిస్ ఫ్యాక్టరీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫ్యాక్టరీ పరంగా అనేక నష్టాలు భీమిలి మండల ప్రజలు అనుభవిస్తున్నారని, ఉద్యోగాలు మాత్రం ఇతర జిల్లాల్లో వాళ్లకి కల్పించడం న్యాయం కాదనీ, ఫ్యాక్టరీలో కెమిస్ట్రీలుగా ఉద్యోగాలు భీమిలి మండల పంచాయతీలలో కెమిస్ట్రీ చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ ఆయన డిమాండ్ చేశారు. అనంతరం భీమిలి నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు పతివాడ.రాంబాబు మాట్లాడుతూ భీమిలి మండల నాయకులు శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు చొరవతో స్థానికులకు న్యాయం చేయించాలన్నారు. ఒకవేళ అప్పటికి దివిస్ యజమాన్యం మాట వినని పక్షంలో సీఎం చంద్రబాబు దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లి భీమిలి మండల నిరుద్యోగ యువతకు న్యాయం చేయించాలన్నారు. తదుపరి అన్నవరం మాజీ సర్పంచ్ ఫిష్ బోట్ల సంఘం అధ్యక్షుడు మైలపల్లి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఒకప్పుడు దివిస్ రాకముందు 160 బోట్లు ఫిషింగ్ చేసేవనీ, నేడు నాలుగు బోట్లు మాత్రమే వేట చేస్తున్నాయని చెప్పారు. సముద్రంలో చేపలు పడకపోవడంతో మత్స్యకారులు వలస వెళ్లిపోయారన్నారు. ఈ కార్యక్రమం లో అన్నవరం ఉమ్మడి అప్పన్న ఎంపీటీసీ .కాకర వెంకటరమణ. పరశురాం, సింగన బంద సర్పంచ్ గాడు.వెంకటనారాయణ, అల్లు. చిన్నయ్య, తాళ్లవలస పంచాయతీ ఉపసర్పంచ్ సింగపూర్ రాజు, వేణుబాబు, రామచంద్రరాజు, కరుబుక్త.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**ఆనందపురం సర్పంచ్ గెస్ట్ హౌస్ లో ఘటన - అంత్యక్రియలను అడ్డుకున్న ఆనందపురం పోలీసులు**

**కేసు నమోదు.. ప్రారంభమైన దర్యాప్తు**

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖ నగరంలోని ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వెలుగు చూసింది.. వివరాల్లోకి వెళ్తే ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి ఇంట్లో అదే గ్రామానికి చెందిన కెల్ల అచ్చిబాబు గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నాడు.ఈ మేరకు ఏం జరిగిందో తెలియదు గానీ శుక్రవారం రాత్రి అచ్చిబాబు ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి గెస్ట్ హౌస్ వద్ద విగత జీవిగా పడి ఉన్నాడు.. ఈ సమాచారాన్ని స్థానికులు మృతుని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.. అచ్చిబాబు మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఇంటికి తరలించారు. ఫిట్స్ రావడం వల్ల చనిపోయి ఉండవచ్చని భావించి దహన సంస్కారాలకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఇది ఎలా ఉండగా స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకుని సర్పంచ్ గెస్ట్ హౌస్ వద్ద సిసి ఫుటేజ్ ను పరిశీలించారు. అచ్చిబాబు పురుగులు మందు తాగి ఆత్మహత్యచేసుకున్నట్టు గుర్తించారు. దీంతో అచ్చిబాబు ఇంటికి పోలీసులు వెళ్లి మృతదేహానికి అంత్యక్రియలు చేయవద్దని చెప్పి, పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమునిపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అచ్చిబాబు ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.. సీఐ సిహెచ్ వాసు నాయుడు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఎం గాంధీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

## దార్ల ప్రతిభ



నక్కపల్లి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త

శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్య రామ మందిరం నమూనా శ్రీరాముని పేరు హిందీలో రామ్ అని రామబాణం ఆకారంతో మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కతో చెక్కి ప్రతిభ చూపించారు. దీన్ని తయారు చేయడానికి రెండు గంటల సమయం పట్టిందని రవి తెలిపారు.

## విద్యుత్ వైర్లు తగిలి వృద్ధుడు మృతి.!

నక్కపల్లి,ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు కాలకు తగిలి ఒక వృద్ధుడు కాలిపోయిన సంఘటన మండలంలోని జానకయ్యపేటలో శనివారం చోటుచేసుకుంది.! ఈగల తాతబ్బాయి 70 శనివారం ఉదయం వ్యవసాయ పనులు కోసం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా దారిలో తాటి చెట్టు పడి కరెంటు వైర్ కింది పడి ఉన్న విషయాన్ని గమనించక ఆ కాళ్లకు ఈ వైర్లు తగలడంతో మంటలు వ్యాపించి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ విద్యుత్ వైర్ల నుంచి వచ్చిన అగ్నికి గుర్తు పట్టని విధంగా కాలి బూడిద అయ్యాడు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సై సన్నీ బాబు చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ జడ్ టిటిసి కురం దాసు నూకరాజు, సర్పంచ్ సింహాచలం, జిల్లా జనసేన పార్టీ సహాయ కార్యదర్శి అప్పలరాజులు కలసి కుటుంబ సభ్యుల ఓదార్చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కసింకోటలో డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కసింకోట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట శ్రీ మహాకవి గుఱ్ఱం జాషువా కాలనీలో, శనివారం ఉదయం 10గం.కు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో డా.బాబు జగజీవన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టీడీపీ నాయకులు, వేగి గోపి, సిద్ధి రెడ్డి శ్రీను, జనసేన నాయకులు, బుద్ధిరెడ్డి మోహన్, డా.బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. డా.బాబు జగజీవన్‌రావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు,, నాయకులు మాటలు ఆడుతు, మన భారతదేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, న్యాయశాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, తంతి తపాలా శాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించారని అన్నారు.1972 భారతదేశానికి ఆహారం కొరత సమయం లో నూతన వంగడాలు ప్రవేశపెట్టారు, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశాన్ని రక్షించాడు ఈ దేశానికి ఎన్నో సేవలు అందించరన్నారు. శ్రీ మహాకవి గుర్రం జాషు కాలనీ, పెద్దలు, యూత్ పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలంలోని ఉద్దండపురం నక్కపల్లి గ్రామాల్లో ఆయన విగ్రహానికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయని అన్నారు. ప్రతి ఒక్కరు అతన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. జనసేన పార్టీ నాయకులు పేకేటి రాజారావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వర రావు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్య క్షులు వైబోయిన వెంకటరమణ, మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ, టిడిపి నాయకులు రమణ, మాజీ ఉపసర్పంచ్ బొల్లం రమణ, కమిటీ సభ్యులు యువకులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లిలో జరిగిన కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు విశ్రాంతి ఉపాధ్యాయులు శేఖర్ మాస్టర్, మేడేటి శంకర్, అడ్డూరి భూషణం, లోవ రాజు, కక్కిరాల సురేష్, అల్లాడ సన్యాసిరావు, ఆకేటి సత్యనారాయణ, దేవవరపు లోవరాజు సంఘ సభ్యులు ఉన్నారు.



## నేటి సమాజంలో బాబూ జగ్జీవన్ రామ్ జీవితం యువత ఆదర్శం కావాలి : మాజీ ఎమ్మెల్యే కంబాల, తోట, వీసం!



నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

నేటి సమాజంలో బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని చక్కగా చదువుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు జిల్లా మాజీ గ్రంథాల య సంస్థ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణలు పిలుపునిచ్చారు. బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా మండలంలోని ఉద్దండపురం గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముందుగా వారు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కంబాల జోగులు మాట్లాడుతూ 1908 సంవ త్సరంలో అత్యంత వెనుకబడిన రాష్ట్రమైన బీహార్‌లో షెడ్యూల్ కులంలో పుట్టి చదువే ఆయుధంగా చేసుకొని అత్యంత ఉన్నత స్థానానికి చేరారని, అనేక ఉన్నత పదవులు నిర్వహించి, దేశానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే ఈనాడు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందని అన్నారు తోట నగేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధించే నాటికి ఆహార కొరతతో ఉన్న భారతదేశంలో హరిత విప్లవం అమలు చేయడం ద్వారా స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేశారన్నారు. వీసం రామ కృష్ణ మాట్లాడుతూ 1971లో రక్షణ శాఖ మంత్రిగా యుద్ధ సమయంలో కీలకపాత్ర పోషించి బంగ్లాదేశ్ ఆవిర్భావంలో ముఖ్య భూమిక వహించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యునిగా బడుగు బలహీన వర్గాలకు సామా జిక న్యాయం అందించుటకు గాను రిజర్వేషన్లు అమలు చేశాడని తెలిపారు. మండల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన డా.బాబూ జగ్జీవన్ రామ్ కష్టపడి చదువు కొనుట ద్వారానే ఆ స్థాయికి చేరుకున్నారని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కమిటీ సభ్యులు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు పేకేటి రాజారావు, జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణిరాజు), పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు, ఎంపీటీసీ బచ్చల రాజు, గొర్ల గోవిందు, మన బాల తాతారావు, వియ్యపు శ్రీను, మాజీ ఉప సర్పంచ్ బొల్లం రమణ, పలువురు గ్రామానికి చెందిన పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త డా.బాబు జగ్జీవన్ రామ్ : చైర్‌పర్సన్ పిల్ల రమాకుమారి

ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భారత తొలి దళిత ఉప ప్రధాని మంత్రి సంఘ సంస్కర్త డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పట్టణంలోని దళితవాడలోని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామాకుమారి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పిల్లా రామా కుమారి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

మాకవరపాలెం ఏప్రిల్ 5 ప్రభాతవార్త



అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మాకవర పాలెం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ మొదటిగా బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేశారు. వివిధ జట్లలో పాల్గొన్న ఆటగాళ్ళు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఒక్కొక్క టీంని ఒక్కొక్కరు ఆర్థిక సహకారంతో స్పాన్సర్ చేస్తున్నారు. అల్లంపల్లి వెంకటరమణ, మార్తి సాంబ, గుడిబండి శ్రీనివాసు స్పాన్సర్స్‌గా ఉన్నారు. మొత్తము ఆరు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు అంబేద్కర్ జయంతి రోజున సర్పంచ్ అల్లంపల్లి శిరీష చేతుల మీదుగా 5000 బహుమతి అందిస్తారు. ఈ సందర్భంగా అల్లంపపల్లి వెంకటరమణ మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాలను, స్నేహభావాన్ని మెరుగుపరచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో గంజి ముత్యాలు, రావాడ శివ,కాపారపు రమేష్, మచ్చ శివాజీ ఈరెళ్ళి కరుణ్ కుమార్, నేతల రాజా, నేతల వాసు, బొండాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్లు పంపిణీ



ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని మొలకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆధ్వర్యంలో మండలంలో గల పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల్లో 8వ తరగతి 9వ తరగతిలో చూపిన ప్రతిభ ఆధారంగా 2024వ సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు నిలిచిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 8వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 6వేలు, తృతీయ బహుమతిగా రూ. 4వేలు, ఒక్కొక్క స్కూలుకి 18, 000 చొప్పున 10 స్కూళ్లకు ?1,80,000 చెక్స్ ను సిమెంట్ ఫ్యాక్టరీ తరపున మహాస్కాలర్ సర్టిఫికెట్లను అందజేసిన ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్) బి.రామస్వామి. ఈ సందర్భంగా బి.రామస్వామి మాట్లాడుతూ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య ప్రతిభ చూపిన వారికి ప్రోత్సహించే భాగంలో ఈ సర్టిఫికెట్లు నగదును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఫ్యాక్టరీ సీనియర్ డిజిఎం (పి.అండ్.ఏ) ఎల్.శ్రీనివాస రావు, సిఎస్ఓ (సెక్యూరిటీ) డి.వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలం కేంద్రమైన నక్కపల్లి కాలనీ వద్ద ఆయన విగ్రహానికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనియని అన్నారు. ప్రతి ఒక్కరు అతన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ రాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు శేఖర్, మాస్టర్, మాజీ సర్పంచ్ మన బాల తాతారావు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, జిల్లా వైకాపా నాయకులు గొర్ల గోవిందు, అల్లాడ బాబ్జి తోపాటు పలువురు మహిళలు, సంఘ నాయకులు ఉన్నారు.

## డా.బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం యువతకు స్ఫూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి ఏప్రిల్ 5, ప్రభాతవార్త



డా.బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణం అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1908 సంవత్సరంలో అత్యంత వెనుకబడిన రాష్ట్రమైన బీహార్ లో షెడ్యూల్ కులంలో పుట్టి చదువే ఆయుధంగా చేసుకొని అత్యంత ఉన్నత స్థానానికి చేరారని, అనేక ఉన్నత పదవులు నిర్వహించి, దేశానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. 1971లో రక్షణ శాఖ మంత్రిగా యుద్ధ సమయంలో కీలకపాత్ర పోషించి బంగ్లాదేశ్ ఆవిర్భావంలో ముఖ్య భూమిక వహించారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కష్టపడి చదువుకొనుట ద్వారానే ఆ స్థాయికి చేరుకున్నా రని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరు కోవాలని అభిలసించారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ 1985వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు ప్రభుత్వం సమయంలో అధికారిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌ని కలవడం జరిగిందని, అటువంటి మహానుభావుని కలుసుకోవడం తన అదృష్టమని తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మిక హక్కులను కాపాడి, కార్మిక చట్టాలను రూపొందించి అమలు చేయడం జరిగిందని, నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు ఆయన కృషి ఫలితమేనని తెలిపారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణం మాట్లాడుతూ డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం గూర్చిన విషయాలను తెలియజేస్తూ, ఆయన స్ఫూర్తిగా ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, ఆర్డిఓ షేక్ ఆయిషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని రాజేశ్వరి, ఇతర జిల్లా అధికారులు, షెడ్యూల్ కులాల, జాతుల సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధిద్దాం: సిపిఎం నేత అప్పలరాజు

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మాజీ ఉప ప్రధాని దివంగత డా.బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా నక్కపల్లి మండలం, డొంకాడ గ్రామంలో ఆయన విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ డా.బాబూ జగ్జీవన్‌రామ్ భారతదేశ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా, ఇతర అనేక పదవులు, బాధ్యతలు నిర్వహించి, దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘ సంస్కర్తగా సమసమాజం రావాలని పరితపించారని, అంటరాని తనం పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారని తెలిపారు, అయినా నేడు వారు ఆశించిన సమసమాజం కాని రాలేదని సమాజంలో పేద, ధనిక అసమానతలు పెరిగిపోయాయని ఆవేదన చెందారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. యువకులు అందరూ జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధనకు నడుం కొట్టి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నూకరాజు, నాని, పండు, గణపతి, ప్రసాద్ యువకులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో గాదె శ్రీనివాసుల నాయుడు పూజలు



నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసుల నాయుడు ఉప్మాక వెంకటేశ్వర స్వామిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తానని మెరుగైన పిఆర్సి సాధనకు, సర్వీస్ రూల్స్ అమలకు కృషి చేస్తానని, తన గెలుపుకు కృషి చేసిన ఉపాధ్యాయులు అందరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిం దని, ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దర్శించుకున్నారని తెలిపారు. ముందుగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు. ఆయనతో పాటు దర్శించుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, నక్కపల్లి మండల అధ్యక్షులు తోడపు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.చలపతి రావు, జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. సన్యాసిరావు, జిల్లా కార్యదర్శిలు, డి.నాగాచారి, ఎమ్.శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు ప్రసాద్, లచ్చుబాబు, రవి, రమేష్, బి.వి. రమణ, వెంకటేశ్వరరావు, గంగ, రాజేష్, నాగదుర్గ, కిరణ్మయి, శంకరరావు ఉన్నారు.



## చికిత్స పొందుతూ మహిళా మృతి



సబ్బవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు సిఐ పి రమణ తెలిపారు, మండలంలో పాత సబ్బవరం గ్రామంలో కేఫ్ కోటపాడుకు చెందిన కళ్యాణ్ జోన్స్ 23సంవత్సరాలు పాత సబ్బ వరం బుడగజంగాల కాలనీలో తన తండ్రి ఇంటికి వచ్చి తిరిగి గతనేల 28వ తేదీన గొర్లివానిపాలెం సమీపంలో జారి పడిపోగా ఆమెను కేజిహెచ్‌కి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. భర్త మరిడయ్య 28 సంవత్సరాలు పిల్లలు డేవిత్ ఆరు సంవత్సరాలు జీవన్ కుమార్, నాలుగు సంవత్సరాలు ఉన్నారని, మృతురాలు తండ్రి శివరాత్రి రాజబాబు ఇచ్చిన ఫిర్యాదును మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రెండు లక్షల రూపాయలు ఇరవై తులాల బంగారం చోరీ

సబ్బవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద గొల్లలపాలెం గ్రామంలో ఒక ఇంట్లో రెండు లక్షల రూపాయలు 20 తులాల బంగారం చోరీ అయినట్లు సిఐ పి.రమణ శనివారం తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం పెద్ద గొల్లలపాలెం పంచాయతీలో జి.వెంకట అప్పారావు వారి కుటుంబంతో గత నెల 27వ తేదీన మల్కాపురం బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి 31వ తేదీన ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటిలో ఉండవలసిన రెండు లక్షల రూపాయలు ఇరవై తులాల బంగారం కనిపించలేదని ఈనెల 2వ తేదీన వెంకట అప్పారావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, భార్య వెంకటలక్ష్మి, కుమార్తె రేవతి, పెద్ద కుమారుడు తరుణ్, రెండో కుమారుడు జ్ఞానేశ్వర్‌రావులు ఉన్నట్లుగా తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు శ్రీ సీతారాముని కళ్యాణానికి ముస్తాబైన దేవాలయాలు



ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని, మండలం పరిధిలోగల గ్రామాలలో శ్రీరామనవమి సందర్భముగా సీతారాముల కళ్యాణానికి దేవాలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలో గల సీతారాముల కళ్యాణం నిర్వహించేందుకు దేవాలయాలను సుందరంగా అలంకరించారు. ప్రతి దేవాలయాల దగ్గర సీతారాముల కళ్యాణం అనంతరం భారీ అన్న సమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. పట్టణములోని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి దంపతులు పలు సీతారామ ఆలయాల వద్ద కళ్యాణం చేసినందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పట్టణంలోని పాత వీధిలో వేంచేసి ఉన్న శ్రీ సీతారాముల ఆలయం వద్ద యల్లపు మోహన్ దంపతులు సీతారాముని కళ్యాణ మహోత్సవానికి సంబం ధించిన ఏర్పాట్లు చేసినట్లు ఎల్లపు అయోధ్య నాగరాజు తెలిపారు. సీతారాముని కళ్యాణం సందర్భంగా పిండి వంటలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. భారీ అన్న సమారాధనా కార్యక్రమానికి విచ్చేయనున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.

## బాగా చదవాలి.. ఉన్నత స్థితికి చేరాలి: ఎమ్మెల్సీ శ్రీనివాసుల నాయుడు

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ప్రతి ఒక్క పేద విద్యార్థి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు పిలుపునిచ్చారు పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎస్.రాయ వరం మండలం పెద్ద గుమ్ములూరు హైస్కూల్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ను ఆయన చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ రావు, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు మాట్లాడుతూ టిఆర్టియు కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా విద్యార్థులకు వారి జీవితంలో ఉన్నత స్థితికి చేరడానికి ఎల్లప్పుడూ సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రారంభించిన ఎస్.రాయవరం మండల శాఖను ఎమ్మెల్సీ అభినందించారు. మహిళా ఉపాధ్యాయులు గాదే శ్రీనివాసులు నాయుడుని కలసి సత్కరించారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ జెసిబిలు సీజ్

సబ్బవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలంలో పైడివాడలో వైఎస్ఆర్ గృహాలు పక్కన ఉన్న కొండలో గురువారం రాత్రి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సీఐ పీ రమణ తమ సిబ్బందితో కలిసి ఒక లారీ ఒక జెసిబిలను అదుపులోకి తీసుకున్నామని, లారీ డ్రైవర్ ఏం.చంద్ర శేఖర్ 25సం., జెసిబి డ్రైవర్ ఎస్ సవరాల బాలాజీ 35సం.ను, అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐపి రమణ తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నట్లు పట్టుబడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామాల్లో ఎండిఓ దెందుకూరి పర్యటన.!

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలంలోని ప్రతిష్టాత్మంగా నిర్మించిన చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు శనివారం మండలంలోని గుల్లిపాడు గ్రామాల్లో పర్యటించి వాటి నిర్వహణకు సంబంధించి పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి వీటి నిర్వహణ పై పలు సూచనలు చేశారు. ముందుగా ఉపాధి హామీ పనులను పరిశీలించి పశువులకు తొట్టి నిర్మించి త్రాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయనతో ఇన్చార్జి ఈవో పిఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు, సర్పంచ్ కన్నారావు, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణలు ఉన్నారు.

## గూడుపమ్మను దర్శించుకున్న ప్రేమసాయి

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి శక్తి పీఠాన్ని విజయనగరం జిల్లా తాటిపూడి (సాయివారి పల్లె) దివ్య అమృతాశ్రమం పీఠాధిపతి ప్రేమ సాయి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నవదుర్గ సహిత అష్టాదశ శక్తిపీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మను ఆయన దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి చరిత్రను ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు ఆయనకు వివరించారు. ప్రేమసాయి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సత్యాన్ని నమ్ముకోవాలన్నారు. తమో, రజో గుణాలను వదిలి సత్వగుణం అలవర్చుకున్న వారే ప్రశాంతంగా వుంటారని చెప్పారు. భవిష్యత్లో రేబాక క్షేత్రం చాలా ఖ్యాతి చెందుతుందని, ప్రకృతి వనాల మధ్య ఎంతో అద్భుతంగా ఈ ఆలయం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటాన్ని శ్రీహరిరాజు ఆయనకు అందజేశారు.



మండలంలోని ఉద్ధండపురం గ్రామంలో జరిగిన డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కమిటీ సభ్యులు సంఘ పెద్దలు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణను ఘనంగా సత్కరించిన దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)



మండలంలోని ఉద్ధండపురం గ్రామంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు వైకాపా మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని ఘనంగా సత్కరించిన దృశ్యం. (నక్కపల్లి- ప్రభాతవార్త)

## ఆదివాసీలంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ప్రేమాభిమానాలు

**7న దుంబ్రిగుడలో డిప్యూటీ సీఎం పర్యటన -పెదపాడు గ్రామాన్ని సందర్శించనున్న ఉప ముఖ్యమంత్రి -జనసేన పార్టీ ఏఎస్ఆర్ జిల్లా, పార్లమెంట్ ఇన్చార్జి వంపూరి గంగులయ్య**

అరకులోయ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినాయకుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు గిరిజనులు అంటే ప్రత్యేక ప్రేమాభిమానాలని ఆ పార్టీ జిల్లా, పార్లమెంట్ ఇన్చార్జి వంపూరి గంగులయ్య తెలిపారు. ఈనెల 7వ తేదీ సోమవారం అరకులోయ నియోజక వర్గం దుంబ్రిగుడ మండలంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్తృతంగా పర్యటించనున్న నేపథ్యంలో శనివారం జనసేన పార్టీ నాయకులతో కలిసి వంపూరి గంగులయ్య దుంబ్రిగుడ మండలంలోని పెదపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆదివాసీలు అంటే ప్రత్యేక ప్రేమాభిమానాలని, గౌరవమని తెలియజేశారు. ఆదివాసీల సంక్షేమం కోరుతూ ఏజెన్సీ గ్రామాల్లో పర్యటనలు జరుపుతున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే డిప్యూటీ సీఎం ఈనెల 7న దుంబ్రిగుడ మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నార న్నారు. పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఎం జన్మన్ పథకం కింద రాష్ట్రంలో మంజూరైన 206 రోడ్లుకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పర్యటనను జనసైనికులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాగా డిప్యూటీ సీఎం దుంబ్రిగుడ మండల పర్యటన సందర్భంగా దుంబ్రిగుడ మండల కేంద్రంలోని జిటిడబ్ల్యుఏ పాఠశాల (బాలికలు)లో ప్రత్యేక సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం నాయకులు చిరంజీవి, సమర్ది రఘునాథ్, మధు, సత్యానందం, మాలిక్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అనుమతులు వల్ల కేబుల్ గోతులు పూడిక జాప్యం.. బి.ఎస్.ఎన్.ఎల్ పి.జి.ఎం. పి.రాజు

రాజవొమ్మంగి ఏప్రిల్ 5, ప్రభాతవార్త

**వార్త ప్రభావం**



శనివారం వార్తలో ఆర్. అండ్ బి రోడ్డుపై ప్రయాణం భయం.. భయం అంటూ వచ్చి కదనానికి రాజమహేంద్రవరం బి.ఎస్.ఎన్.ఎల్. ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు స్పందించారు. చెరుకుంపాలెం పంచాయితీ సంజీవనగరం నుండి బోర్నగూడెం వరకూ ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరుప్రక్కల కేబుల్ కోసం తీసిన గోతులు పూడ్చడానికి అటవీ అభ్యంతరాలు వల్ల ఆగి పోయిందని, అనుమతులు వచ్చాయని సరి చేస్తామన్నారు. ఏడు ప్రాంతాల్లో బి.ఎస్.ఎన్.ఎల్ టవర్లు పనిచేయక ఇబ్బందులు అంటూ మరొకవార్తపై ఆయన వివరణ ఇచ్చారు. అన్ని టవర్స్‌తో బాటు సేవలు పరిశీలనకు ఏలేశ్వరంలో ఒక జె.టి.ఓని ప్రత్యేకంగా నియమించామన్నారు. ప్రతీ టవర్ వద్ద సంబంధిత అధికారులు ఫోన్ నంబర్లుతో బోర్డులు త్వరగా ఏర్పాటు చేస్తామన్నాను. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఉన్న 35 టవర్స్‌ను 4జి సేవలుగా మార్పు చేయడం జరిగిందని అన్నారు. క్రొత్తగా 320 టవర్స్ 4జి సేవలతో నిర్మించడానికి సంతృప్తత ప్రాజెక్టు పనులు చేపట్టారని 44 టవర్స్ వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. నాణ్యమైన సేవలను. వినియోగ దారులకు అందించడానికి బి.ఎస్.ఎన్.ఎల్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన వెల్లడించారు.

## చిత్రలేఖన పోటీల్లో రాజవొమ్మంగి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ

**నాలుగు బంగారు, నాలుగు వెండి పతకాలు**

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



విజయవాడలో జరిగిన 12వ ఆల్ ఇండియా యూత్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ కాంపిటీషన్ పోటీల్లో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాలుగు బంగారు, నాలుగు వెండి పతకాలను సాధించినట్లు డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబు తెలిపారు. శనివారం విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ వేదికగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎస్ వి రాజశేఖర్ బాబు, డ్రీమ్ ఆర్ట్ ఫౌండర్ డా.రమేష్ బాబు, జి సతీష్ చేతుల మీదుగా విద్యార్థులు ఇస్సాక్ అహ్మద్ (6వ తరగతి), ఎం.హిమాశ్రీ (8వ తరగతి), టి.హారిక (9వతరగతి), ఎస్.కంట (8వతరగతి), బంగారు పతకాల ను అందుకొన్నారు. బి.జీవన్ దుర్గేంధ్ర (5వ తరగతి), డి.శృతి (4వ తరగతి), జి.అమూల్య (3వతరగతి), యు.వల్లిక (5వతరగతి) వెండి పతకాలు అందుకున్నారు. ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, చెన్నై, తిరుపూరు, కోణంగి, గుంటూరు, విజయవాడ, బందరు, రాజమండ్రి, నందిగామ, గొల్లపూడి, కుప్పం, మదనపల్లి, కస్తూరి భాయ్ పేట, తదితర ప్రదేశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబును గజమాలతో సత్కరించారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలకు పాత్రికేయులు విరాళం.. పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ వద్ద గతంలో మరుగుదొడ్లు ఉండేవి. ఇప్పుడు మరుగుదొడ్లు లేకపోవడంతో రూ.32 వేలు సహాయాన్ని మరుగుదొడ్లు నిర్మాణానికి రాజవొమ్మంగి మండల పాత్రికేయులు విరాళంగా లబ్బర్తి ఎంపిటిసి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజుకు అందించారు. ఇంకా రూ.70 వేలు రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి సహకారంతో నిర్మించడం జరుగుతుందని పెద్దిరాజు వెల్లడించారు. శనివారం పనులు ప్రారంభించినట్లు పెద్దిరాజు తెలిపారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు


రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఎస్సీ కమ్యూనిటీ భవనంలో శనివారం యం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు మాట్లాడుతూ డా. బాబుజగ్జీవన్ రామ్ గొప్పతనాన్ని ఆయన చేసిన సేవలను బడుగు బలహీన వర్గాలకు ఆయన చూపిన మార్గాన్ని కులవివక్షపై ఆయన చేసిన పోరాటాన్ని వెల్లడించారు. ఆయన జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పెద్దాడ నూకరాజు, ఎంఆర్పీఎస్ పెద్దలు అయినవిల్లి తాతారావు, బోడపాటి కామరాజు మహిళా సంఘం సభ్యులు కాకాడ రాజేశ్వరి, మోర్త అరుణ, అయినవిల్లి ఏసురత్నం, గోరంట్ల విజయ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బాయ్స్-2 ఆశ్రమ పాఠశాలలో జగజీవన్ రాయ్ జయంతి

కొయ్యూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



శనివారం కొయ్యూరు జిటిడబ్ల్యుఏ స్కూల్ బాయ్స్-2లో బాబు జగజీవన్ రాయ్ జయంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రాధోనోపాధ్యాయులు దట్టెం బాలమురళి కృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దుమంతి వేణుగోపాల్, తెలుగు ఉపాధ్యాయుడు వనుము రామకృష్ణ. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గడుతూరి బాల రాజు, సిబ్బంది. పాల్గొన్న ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఓ వేణు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రాయ్‌ని స్ఫూర్తిగా తీసుకొని అందరు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## వర్షబీభత్సానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

కొయ్యూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం ఈదురు గాలుల బీభత్సానికి మండలంలోని కొమ్మిక పంచాయతీ కొమ్మిక, రేవళ్ల మధ్యగల మెయిన్ రోడ్ లోని నాలుగు విద్యుత్ స్తంభాలు, పలు వృక్షాలు నేలకొరిగాయి. దీనితో ఈ ఈ పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో పాటు, వాహన రాకపోకులకు ఇబ్బంది ఏర్పడింది. విద్యుత్ స్తంభాలను సకాలంలో సరిచేసి తమకు విద్యుత్ సరఫరా అందించాలని ఈ ప్రాంత విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు. అలాగే శుక్రవారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు మండలంలో పలుచోట్ల జీడి మామిడి, మామిడి పూతలు నేలరాలాయి. పలువురికి చెందిన పూరిళ్ళు స్వల్పంగా దెబ్బతిన్నాయి.

## దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నికైన కొర్ర మార్క్ రాజ్, కొండపల్లి కాంతరావ్

పాడేరు,ఏప్రిల్5,ప్రభాతవార్త



దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనందరావు సభాధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులుగా కొర్ర మార్క్‌రాజ్, కొండపల్లి కాంతరావ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ సలహా దారులు డాక్టర్ చెండా కేశవరావు, బోనింగి సత్యనారాయణ పడాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక విధానం అంతర్గత ప్రజాస్వామ్య పద్దతిలో జరిగిందని సంఘ నియమ నిబంధనలకు కట్టుబడి ఆశయ సాధనకు అంకిత భావంతో పనిచేస్తున్న డి.ఎల్.ఓ కీలక సభ్యులైన కొర్ర మార్క్ రాజ్ రాష్ట్ర అధ్యక్షులుగా, కొండపల్లి కాంతరావ్ ముఖ్య కార్యదర్శిగాను వీరితో పాటు కవడం కాసులమ్మ రాష్ట్ర కోశాధికారిణిగా, కుడుముల శేఖర్ బాబు చీఫ్ కోర్డినేటర్ గాను, వంతు బాలకృష్ణ, తిరుమల రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను, కాంగు వెంకయమ్మ, సిరగం బాలకృష్ణలు కార్యదర్శులు గాను తాము సూరిబాబు, సీదరి భీమేశ్వరవు, వనుగు శేషాద్రి కోర్డినేటర్స్ గాను ఎన్నికయ్యారు. అదేవిదంగా దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులుగా కిముడు కొత్తయ్య, ముఖ్య కార్యదర్శిగా కిల్లో మనోజ్‌కుమార్, కోశాధికారిగా సల్లంగి కృష్ణారావు, ముఖ్య సమన్వయ కర్తగా దళాయి రాజుబాబు ఎన్నికయ్యారు. దండకారణ్య ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులుగా గంపదొర ధనంజయ్, ముఖ్య కార్యదర్శిగా పాతుని చిట్టిబాబు, కోశాధికారిగా జర్ర ఆజాద్, చీఫ్ కోర్డినేటర్ దురియా ప్రవీణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గం భారతదేశ ఆదివాసులకు స్వయం పాలన రాజ్యాధికారమే ఏకైక మార్గమని ఆ దిశగా డీ.ఎల్.ఓ ఆశయాన్ని ప్రజల్లో తీసుకెళ్తామని వారు అన్నారు. డీ.ఎల్.ఓ రాష్ట్ర సలహాదారులు జీ.కొండబాబు, దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం, రాష్ట్ర ఫైనాన్సియల్ కార్యదర్శి మెల్లకి రాజబాబు, మచ్చమ్మ, దారాలమ్మ హాజరయ్యారు.

## జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళితుల సంక్షేమానికి అంకితం : కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త



బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి, దళారుల సంక్షేమానికి అంకితం చేసారని అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకుని అందరం సమాజ సేవకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పుష్ప మాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేసినప్పటికీ ఆయన రైతుగా స్థిరపడ్డారని, చిన్నతనంలోనే ధర్మ ప్రవర్తనలో ఉన్న బాబూజీ గురువులపై భక్తి చూపేవారని తెలిపారు. 1921లో మెట్రిక్ పూర్తి చేసిన జగజ్జీవెన్ రామ్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యను కొనసాగించారు. గాంధీ నాయకత్వంలో 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారని, బీహార్ శాసనమండలికి నామినేట్ అయ్యి తదుపరి బీహార్ శాసనసడకు. ఎన్నికయ్యారని తెలిపారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారని, నెహ్రూ ప్రభుత్వంలో, ఇందిరాగాంధీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారని తెలిపారు. 1971లో ఇండో- పాకిస్తాన్ యుద్ధంలో కీలక పాత్ర పోషించారని, తరువాత ఉప ప్రధాని పదవి చేపట్టారన్నారు. ఆయన దళితుల కోసం పని చేస్తూ, సమాజంలో సమానత్వం కోసం పోరాడాలని, దళిత నాయకులతో కలిసి సమాజ సంస్కరణల కోసం పాటు పడ్డారని వివరించారు. వ్యవసాయ మంత్రిగా ఉండగా, దేశంలో ఆహార ఉత్పత్తి పెరిగడానికి కృషి చేసారన్, రవాణా మరియు రైల్వే వ్యవస్థలను ఆధునీకరించారని, రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో, బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్కు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.పద్మలత, సాంఘిక సంక్షేమ అధికారి జనార్ధన రావు, డిఆర్డిఎ, డ్వామ పిడీలు వి.మురళి, విద్యాసాగర్, ఉద్యాన సాఖాధికారి పి.రమేష్ కుమార్ రావు, ఎపిసి స్వామి నాయుడు, డిపిఆర్ఓ గోవింద రాజులు, డివిజినల్ పిఆర్ఓ పండు రాములు, డీఎంహెచ్ పోఓ డా.జమాల్ బాష, క్రీడాశాఖాధికారి జగన్మోహన్ రావు, వీ బాలసుందర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


పాడేరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



అఖిల భారత యువజన సంఘాలసమాఖ్య (ఎ.ఐ.వై. ఎఫ్) 17వ జాతీయ మహాసభల పోస్టర్‌ను స్థానిక రేకుల కాలనీ వద్ద సిపిఐ పార్టీ కార్యాలయంలో శని వారం ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిస్కరణకు విచ్చేసిన ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు వై రాంబాబు మాట్లాడుతూ 140 కోట్లకు పైబడిన జనాభా వున్న భారతదేశంలో 80 కోట్లకు పైగా యువత అందులో 35సం.లోపు ఉండే యువత ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో శక్తివంతమైన మానవ వనరులుగా, శ్రమ జీవులుగా ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే మన దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోదీ 2014 ఎన్నికల సమయంలో దేశంలో యువతకు ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోదీ హామీ దశాబ్ద కాలంగా అమలుకు నోచుకోలేదు. ఈ 11 సంవత్సరాల్లో నిరుద్యోగం దేశంలో అత్యధిక శాతం పెరిగిందని ఆర్థిక గణాంకాలు తేటతెల్లం చేశాయన్నారు. కోట్లాది మంది యువత చాలీచాలని వేతనాలతో బ్రతుకీడుస్తున్నారనీ. ప్రైవేట్ సెక్టార్లో కూడా కోట్లాది మంది యువత రోజుకు 12 గంటలకు పైగా పనిచేస్తూ తక్కువ వేతనాలు తీసుకుంటున్నారు. ఈమధ్య కార్పొరేట్ దిగ్గజాలు వారానికి 90 గంటలు పని చెయ్యాలని సలహాలిస్తున్నారంటే మన దేశాన్ని మళ్ళీ వెట్టిచాకిరి వ్యవస్థకు తీసుకెళ్ళే ప్రణాళికలో బాగమే అన్నారు . అందరికీ విద్య, ఉపాధి ప్రభుత్వ బాధ్యత.. కానీ ప్రభుత్వానికి నిరుద్యోగం ను నిర్మూలించాలన్న సంకల్పం లేదు. రైల్వే సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 45 లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో తల్లిదండ్రులెవ్వరూ తమ బిడ్డలు వ్యవసాయం వైపు చూడకుండా అప్పులు చేసి ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికి అందుకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు అన్నికా రాము, కార్యదర్శి మువ్వల లక్ష్మణ్, పాంగి బాలు, వంతల మోహన్ పాల్గొన్నారు.

## ఆర్. అండ్ బి ప్రమాదాలు నివారణకు స్వచ్ఛంద సేవలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామం వద్ద ప్రమాదాలు జరుగకుండా ఆర్.అండ్‌బి. అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా కర్రలతో వంతెన గోడను శనివారం ఏర్పాటు చేశారు.గ్రామ సమీపంలో ఆర్. అండ్ బి. రోడ్డు మధ్యలో కాలువపై ఉన్న వంతేనను ఆర్టీసీ బస్సు డీ కొట్టి వాగులో పడిపోయే ప్రమాదంలో స్వల్పగాయాలతో ప్రయాణికులు బయట పడ్డారు. నాలుగు జిల్లాలకు ప్రధాన రహదారిపై ప్రమాద ప్రాంతం కళ్ళు ఎదుట కన్పిస్తున్నా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్నగూడెం గ్రామస్తులు ప్రమాదాలు జరుగకుండా తాత్కాలికంగా కర్రలతో వంతెనను ఏర్పాటు చేశారు.

## జడ్డంగి సచివాలయంలో ప్రభుత్వ ఆధార్ సేవలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జడ్డంగి సచివాలయంలో ఐ.టి.డి.ఏ మొబైల్ ప్రభుత్వ ఆధార్ సేవలు కొనసాగుతున్నాయి. ప్రతీ శనివారం ఆధార్ కేంద్రం జడ్డంగిలో కొనసాగుతుందని ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వర రావు తెలిపారు. కొత్తగా ఆధార్, ఆధార్‌లో పేరు, చిరునామా, ఫోటోలు మార్పు, ఫోన్ నెంబర్ లింకు అన్ని చేయడం జరుగుతుందని అన్నారు. ఆధార్ తీసుకొని 10సం. పూర్తి అయినవారు తప్పనిసరిగా ఆధార్ అప్ డేట్ చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు పొందటానికి ఆధార్ అవసరమని తెలిపారు.

## అదనపునిధులతో పివిటిజి గ్రామాల్లో ఇళ్లనిర్మాణం వేగవంతం

**గృహ నిర్మాణ శాఖ ఏఈ గోవింద్ వెల్లడి**

కొయ్యూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



పివిటిజి (ఆదివాసీ) గిరిజనుల గృహాలకు కూటమి ప్రభుత్వం అదనపు సాయంగా అందిస్తున్న రూ.లక్ష రూపాయిల నిధులతో మండలంలో మారుమూల పివిటిజి గ్రామాలలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నారు. ఈ మేరకు పది రోజులుగా హౌసింగ్ ఏఈ గోవింద్, సిబ్బంది పలు గ్రామాల్లోని గృహాలు మంజూరైన పివిటిజి లబ్ధిదారులతో చర్చించి పూర్తి స్థాయిలో ఇళ్లపూర్తికి అవగాహన సదస్సులు కల్పిస్తుండటంతో చాలా చోట్ల పివిటిజి గ్రామాల్లో ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు తమ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్టు కొయ్యూరు మండల ఏఈ గోవింద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎం.భీమవరం పంచాయితీ శివారు కాకుల మామిడి, పెదలంక గ్రామాల్లో అదనంగా రూ. లక్ష నిధులను మంజూరు చేయటంతో ఇళ్ల పనులను ముమ్మరంగా సాగిస్తున్నట్లు ఏ ఈ తెలిపారు. గతంలో ఈ పివిటిజి గృహాలకు రూ.2.98 లక్షలు మాత్రమే నిధులు ఇచ్చేవారు. ఏజెన్సీ కొండ ప్రాంతాల్లో ఈ నిధులతో మెటీరియల్ కూడా రాకపోవటంతో ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాలేని పరిస్థితి ఉండేది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు పీవిటిజి ఇళ్ల నిర్మాణాలపై స్పందించి వీటి పూర్తికి అదనంగా పెంచిన లక్ష రూ.లతో అన్నీ ప్రాంతాల్లో పనుల వేగం అయ్యాయి. కాకుల మామిడి లో 26 ఇళ్లలో 14 బెస్మెంట్, 3 స్లాబ్ లేవీల్ కాగా, పెదలంకలో మంజూరైన 28 లో 14 బెస్ మెంట్, మరో 3 బేస్మెంట్, 3రూఫ్ లెవిల్ స్టేజీలో పనులు జరుగుతున్నట్టు ఏఈ గోవింద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయిలతో త్వరితంగా తమ ఇల్లులు పూర్తి చూసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్‌తో పాటు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పిఓ, హౌసింగ్ పిడి బాబులకు ఆ రెండు గ్రామాల పివిటిజి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## గ్రామ సర్వే నుంచి పింఛన్ నగదు రికవరీ

**లబ్ధిదారులకు వచ్చేనెల పింఛన్‌తో కలిపి పంపిణీ చేస్తాం : ఎంపీడీవ యుఎస్ వి.శ్రీనివాసరావు**

చింతపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని తాజంగి మేజర్ పంచాయతీలో గ్రామ సచివాలయం 2 సర్వేయర్ నుండి పింఛన్ నగదును రికవరీ చేశామని స్థానిక ఎంపీడీవో యు.ఎస్.పి శ్రీనివాసరావు తెలిపారు. లబ్ధిదారులకు ఏప్రిల్ నెల పింఛన్‌ను మే నెలతో కలిపి పంపిణీ చేస్తామన్నారు. తాజంగి గ్రామ సర్వేయర్ సాగిన రవికుమార్ ఈనెల 51 మందికి సంబంధించిన పింఛను నగదు తీసుకుని 40 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ మేరకు శనివారం ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సర్వే పింఛను నగదును తిరిగి చెల్లించాలని షోకాజ్ నోటీస్ జారీ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. శుక్రవారం లక్ష రూపాయలు శనివారం ఉదయం 88000 వెల్ఫేర్ అసిస్టెంట్ పాంగి చిలకమ్మ రవికుమార్ అందజేస్తామన్నారు. కాగా పోలీసులు ఇచ్చిన గడువు లోపల పింఛన్ నగదు చెల్లించడంలో గ్రామ సర్వేయర్ పై ఇచ్చిన ఫిర్యాదును వెల్ఫేర్ అసిస్టెంట్ వెనక్కి తీసుకున్నారు. లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయకపోవడంపై అధికారులు శాఖాపరమైన విచారణ చేపడుతున్నారు.

## గ్రామ పంచాయతీ ముందు చలివేంద్రం ఏర్పాటు

**వేసవిని దృష్టిలో ఉంచుకొని దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు -చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దుర్గా పుష్పలత**

చింతపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త




చింతపల్లి గ్రామంలో వేసవికాలంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకొని చింతపల్లి గ్రామపంచాయతీ సమన్వయంతో, పంచాయితీ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రదేశంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ సమన్వయంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వివిధ వర్గాల ప్రజలు వారి వారి పనుల నిమిత్తం వస్తారని, వారికి చల్లని నీటిని అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వేసవికాలం మొత్తం ఈ సేవలు కొనసాగిస్తామని ఆమె తెలిపారు. మండల కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీడీవో యువిఎస్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంబేద్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి గిరిజన సహకార సంస్థలో ఘనంగా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి

చింతపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని గిరిజన సహకార సంస్థ చింతపల్లి డివిజనల్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి సంఘసంస్కర్తలు నేటి రోజుల్లో చూడడం కరువు అవుతుందన్నారు. ప్రస్తుతం దేశానికి, బడుగు, బలహీన ప్రజలకు ఏ రకంగా మేలు చేద్దామని ఏ ఒక్క నాయకుడు ఆలోచించడం లేదని అన్నారు. స్వార్థపూరిత రాజకీయాలు మనిషి ఎంతకాలం బ్రతికామన్నది కాదు గాని, ఎలా బ్రతకాం, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నామా లేదా అనేది మహనీయుల ఆలోచనని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అటువంటి వ్యక్తుల్లో సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ ఒకరని, అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం ఆనందదాయ కమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంఎల్ఎస్ ఇంచార్జ్ యం.వి. రమణమూర్తి, కాఫీ గోడౌన్ ఇన్చార్చ్ శెట్టి చిన్నబ్బాయి, ఎం.మూర్తి, ఇస్మాయిల్, నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ముఖ్య ఫైల్స్

**సమాచారం సెల్ కెమెరాలో దొంగిలించిన ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు**

**-సిసిలో రికార్డు కావడంతో దొంగతనం బహిర్గతం -వైరల్ అయిన వీడియో.. కలెక్టర్ ఆగ్రహం -ముగ్గుర్నీ సరెండర్ చేసిన కలెక్టర్ -ఈ వ్యవహారంపై విచారణకు కలెక్టర్ ఆదేశం -విచారణ అధికారిగా ఎడిఎంఅండ్ హెచ్‌ఓ ప్రతాప్**

పాడేరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీలక ఫైల్స్‌ను ఉన్నతాధికారులు అనుమతులు లేకుండా గత నెల 23వ తేది ఆదివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలో చొరబడి శాఖాపరమైన కీలక ఫైల్స్ బీరువా నుంచి బయటకు తీసి ఆ ఫైల్స్‌లో ఉన్న సమాచారాన్ని సెల్ కెమెరాల్లో ఫోటోలు తీసారు. అయితే అనంతరం గుట్టుచప్పుడు కాకుండా కార్యాలయం నుండి బయటకు జూనియర్ అసిస్టెంట్లు వెళ్లిపోయారు. ఈ వ్యవహారం అంతా డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఉన్న సిసి కెమెరాల్లో రికార్డు కావటంతో ఈ వ్యవహారం అంతా బయటకు వచ్చింది. దీంతో కీలక ఫైల్స్ సెల్ కెమెరాలో రికార్డు కావడంతో ఈ వ్యవహారం బయటకు రావడంతో ఫైల్స్ సెల్ కెమెరాలో బంధించిన జూనియర్ అసిస్టెంట్లు తీరుపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ సరండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేసారు. అంతే కాకుండా ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రతాప్ ను నియమించినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జామాల్ భాష పేర్కొన్నారు. ఫైల్స్ సెల్ కెమెరాలో దొంగి లించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాడేరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా మణికంఠ, కిరణ్మయి, చంద్రశేఖర్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత నెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలో సెలవు రోజున కార్యాలయంలోకి చొరబడి కార్యాలయంలో ఉన్న బీరువాను తెరిచి ఫైల్స్‌ను బయటకు తీసి అఫైల్స్‌లో ఉన్న సమాచారం కరక్టా? కాదో? ఒకసారి చదువు చెక్ చేసుకుని అనంతరం సెల్ కెమెరాలో పేజీలు తిరగేస్తూ వారికి కావలసిన సమాచారాన్ని సెల్ కెమెరాలో ఫోటోలు తీసారు. సుమారు 55 నిమిషాలు పాటు ఫైల్స్‌లో ఉన్న సమాచారాన్ని జూనియర్ అసిస్టెంట్ దొంగిలించారు. ఈ వ్యవహారం అంతా కార్యాలయంలో ఉన్న సిసి కెమెరాలో రికార్డు అయింది. దీంతో సిసి కెమెరాల్లో రికార్డు అయిన వ్యవహారం అంతా జిల్లా కల్కట్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టికి వెళ్ళడమే కాకుండా సిసి పుటేజ్ బహిర్గతం కావడమే కాకుండా వైరల్ కావడంతో అల్లూరి జిల్లాలో వార్త వ్యాపించి ఫైల్స్ ఫోటోలు జూనియర్ అసిస్టెంట్ తీస్తున్న వీడియో వైరల్ కావడంతో ఉద్యోగ వర్గాల్లో హట్ టాపిక్‌గా మారింది. దీంతో ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అగ్రహం వ్యక్తం చేస్తూ ఈ దొంగచాటు చర్యలకు పాల్పడిన జూనియర్ అసిస్టెంట్లు తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు మణికంఠ, కిర్మాయిలను సరెండర్ చేయగా ఆ ఇద్దరినీ చింతూరు మండలం ఏడుగుర్రాలపల్లె పీహెచ్‌సికి బదిలీ చేయగా మరో జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌ను కిలగాడ పీహెచ్‌సికి బదిలీ చేసామని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డ.జమ భాష తెలియజేసారు. అలాగే ఈ వ్యవహారంపై విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా పాడేరు ఏడీఎం అండ్ హెచ్ ప్రతాప్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించినట్టు జమాల్ భాష తెలియజేసారు. జూనియర్ అసిస్టెంట్లు ఏ ముఖ్య సమాచారాన్ని సెల్ కెమెరాలో దొంగిలించారు? వాటి వివరాలు ఏమిటనేది విచారణలో వెల్లడికానున్నాయి. ముఖ్య ఫైల్స్ సెల్ కెమెరాలో ఫోటోలు ద్వారా దొంగతనం చేయడానికి ముందస్తుగా పక్కా పథకం ప్రకారమే చేసినట్టు తెలిసింది.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలం కేంద్రమైన నక్కపల్లి కాలనీ వద్ద ఆయన విగ్రహానికి జిల్లా బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలతో పాటు జనసేన నాయకులు బర్రి, టిడిపి నాయకులు దేవరపు లోవ రాజు ఉన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్, డా.బాబు జగజీవన్ రావు విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

చోడవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



డా.బి.ఆర్ అంబేద్కర్, డా.బాబు జగజీవన్ రావ్ విగ్రహాలను చోడవరం ఎమ్మెల్యే ఏఎస్ ఎన్ఎస్ రాజు ఆవిష్కరించారు. పూలదండలు వేసి నివాళులు అర్పించారు దివంగత డాక్టర్ బాబు జగజీవన్ రావు మాజీ ఉపరాష్ట్రపతి 118వ జయంతి వేడుకలు డా.బాబు జగజీవన్ రావు యువజన సేవా సంఘం అనకాపల్లి జిల్లా తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లి బాబు ఆధ్వర్యంలో కండెల్లి వెంకటరావు అధ్యక్షతన చోడవరంలో ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా చోడవరం ఎమ్మెల్యే ఏఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ భారతదేశ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ, తంతి తపాలా శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి అనేక మన్ననలను పొందారు 1972లో ఆహార కొరత ఏర్పడడంతో క్రొత్త వంగడాలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు అందరూ ఆయన ఆదర్శంగా తీసుకొని యువత మంచి మార్గంలో నడవాలని సూచించారు ప్రపంచ మేధావుల విగ్రహాలు ఏర్పాటు చేసే ఆలోచన మల్లి బాబుకు రావడం శుభ పరిణామం అని తెలిపారు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరవ్వడం నా పూర్వజన్మ సుకృతం అని తెలిపారు రిజర్వేషన్లు దళితులకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సమాన న్యాయం కోసం పాటుపడ్డారని తెలియజేశారు ఈ సందర్భంగా యువత ఇందిరా కాలనీలో కళ్యాణ మండపం కొరకు అర్జీ ఇవ్వగా తప్పకుండా నిధులు కేటాయించి కళ్యాణ మండపం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం మల్లి బాబును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ పెదబాబు, సర్పంచ్ బండి నూకాలమ్మ, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీటీసీ అరుణ, మాజీ మెంబర్ ఎలక పార్వతి, విశ్రాంత ఉపాధ్యాయులు నడుపూరు దేవుడు మాస్టారు, ఎర్రంశెట్టి వరప్రసాద్, నల్లమిల్లి గనిరెడ్డి, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, సక్రు కోటేశ్వరరావు, కొల్లి చిన్న అప్పారావు, మాజీ ఏపీపీ కృష్ణవేణి, మార్తా శ్రీనివాసరావు, ఎలక ప్రసాద్, చిన్నం రాజు, నూకరాజు, ఎలక ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తకోట గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

చోడవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధులు, అణగారిన వర్గాల ప్రజల తరఫున పోరాటం చేసి స్ఫూర్తిగా నిలిచిన బాబు జగ్జీవన్ రామ్ నూట పద్దెనిమిదవ జయంతి ఉత్సవాలు గురువారం కొత్తకోట గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చోడవరం జనసేన పార్టీ ఇం చార్జి పివిఎస్ఎన్ రాజు శ్రీ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రభుత్వంలో సుదీర్ఘకాలం కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసి, పేద, బడుగు ప్రజల తరఫున జీవితకాలం పోరాడి, ప్రజలందరికీ మేలు జరిగే విధంగా తనదైన ముద్ర వేసి చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్న బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తి వర్తమాన రాజకీయ నాయకులు అందరూ అందిపుచ్చుకొని ప్రజా శ్రేయస్సుకోసం పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా అందరికీ న్యాయం చేసే విధంగా వ్యవహరించిందని ఈ వర్గీకరణ ఫలితాలను తో అందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట గ్రామ ఉప సర్పంచ్ పందల దేవా, మాజీ సర్పంచ్ కోట నీలవేణి, నాయకులు చింతల కిషోర్, లొట్ల శివ, కోట గోవింద్, బాలిజ మహారాజు, పరవాద దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామనవమి వేడుకలు..

### ఘనంగా ఏర్పాట్లు... వేంపాడులో సారె ఊరేగింపు.!





నక్కపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామనవమి సందర్భంగా అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తులు రామాలయాలను అందంగా తీర్చిదిద్దారు విద్యుత్తు అలంకరణలతో గ్రామాలు కలకలలాడుతున్నాయి. ఈ సందర్భంగా వేంపాడు గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున సారె ఊరేగింపు నిర్వహించారు. కోలాటాల మధ్య ఆలయానికి చేరుకున్నారు గ్రామం అంతా రామ నామస్మరణతో మారు మ్రోగింది.

## ఘనంగా భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

నియోజకవర్గ మునగపాక మండలం నాగుల పల్లి గ్రామంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి మహానుభావుల జయంతి రోజు పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, వారి స్ఫూర్తి దేశానికి ఎంతగానో దోహద పడిందని ఇటువంటి మహనీయులు మరణించిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ ఉపసర్పంచ్ గొనేల గోవింద్, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు, జడ్పీ హైస్కూల్ చైర్మన్ పలమరశెట్టి నూకాలయ్య, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పలమరశెట్టి నాగు, మళ్ల అప్పలనాయుడు, పి. రాజనాయుడు. జనసేన వీర మహిళలు. సరోజినీ సరస్వతి. ఆదారి గణేష్, కొణతాల రమేష్, రావాడ శ్రీను దొక్కా రాజు. మోహన్ రావు మురళి. దేవుళ్ళు. పరదేశి. ముప్పిడి గాంధీ. పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రమాదేవి


అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాదేవి పట్టువస్త్రాలు, తలంబ్రాలు శనివారం సమర్పించారు. నాగులాపల్లి గ్రామంలో గల రెండు రామాలయాలను సందర్శించి ఆలయ కమిటీ వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గం లో ఉన్న ప్రతి రామాలయం కి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని తెలిపారు.

## ఏఎల్ పురంలో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గొలుగొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఏ ఎల్ పురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోచుల సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఎస్ఐ తారకేశ్వర రావు జగజ్జివన్ రేమ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రగతిలో ఎన్నో సంస్కరణ తీసుకువచ్చి కులవివేక్షితపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. మాల సోదరులు, రెల్లి సోదరులు, గ్రామ పెద్దలు, గజమాల అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రచారకార్యదర్శి రమేష్ మాదిగ, సత్యనారాయణ మాదిగ,దేవుడు బాబు, నాగేశ్వరావు, అప్పారావు, రాజుబాబు, శివసత్యనారాయణ, చిన్నారావు, ఆనంద్, రమణ, అచ్చిబాబు లు,మహిళలు, యూత్ సభ్యులు భారీగా నువ్వే పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖ

అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు కలిసి డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, “డా. బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడు, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు, సమానత్వం స్థాపించేం దుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశ రాజ్యాంగంలో సామాజిక న్యాయాన్ని సుస్పష్టం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనదక్షుడిగా దేశానికి ఎంతో సేవలందించారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి” అని అన్నారు. ఎస్.బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండుపాలలో ఇంటింటి చెత్త సేకరణ

గొలుగొండ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త




ఇంటింటి చెత్త సేకరణ ద్వారా గ్రామాల పరిశుభ్రతతో పాటు సంపదను సృష్టించే అవకాశం ఉందని ఈవోపీఆర్డి శ్రీనివాసరావు అన్నారు. గ్రామపంచాయతీలో శనివారం ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం సర్పంచ్ జాగు రాజు,ఇంచార్జ్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రతి ఒక్కరి ఇంటి దగ్గర నుంచి తడి పొడి చెత్తను వేరు చేయాలని తద్వారా ఆ చెత్తను క్లాప్ మిత్రులు వచ్చి సేకరిస్తారు అన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేటి నుంచి వారంలో ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇంటింట చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. తడి పొడి చెత్త సేకరణ మరియు చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలింపు అంశాలపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించి గ్రామ పంచాయతీ ల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం అని ఈఓపిఆర్డి శ్రీనివాస్ తెలియజేశారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ జాగు రాజు మరియు ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు

అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అన్నివర్గాల వారికి ఆదర్శ ప్రాయుడని పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అన్నారు. శనివారం కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడపై ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన జీవితం గడిపిన జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ కె. లలిత, కేవీఎస్ అప్పారావు, పౌర్ణమి సేవా సంస్థ సభ్యులు, విద్యార్థులు తదితరులు

## డిప్యూటీ సీఎం పర్యటనకు ఏర్పాట్లు

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఈనెల 7న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు స్థల పరిశీలన శనివారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, స్థల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ రోడ్లు, భవనాలు, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనా చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ జనసేన ఇన్చార్జి గంగులయ్య మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ నుంచి తెలుసుకున్నారు.

## విశాఖలో చంపి.. చీపురువలసలో వేలాడ దీశారు

**ప్రేమ,పెళ్లి పేరిట యువతిని విశాఖకు తీసుకొచ్చిన వైనం -ఆరిలోవలో మూడు నెలలు సహజీవనం -పెళ్లి ప్రస్తావన రావడంతో యువతి మెడకు తాడు బిగించి హత్య -స్నేహితుల సహాయంతో మృతదేహాన్ని చీపురువలసకు తరలించి ఆత్మహత్యగా చిత్రీకరణ - ప్రధాన ముద్దాయిని అరెస్టు చేసిన సాలూరు పోలీసులు -తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసు ఆరిలోవ పోలీసులకు ట్రాన్స్ఫర్- పూర్తి స్థాయి దర్యాప్తు చేసి మిగిలిన ఇద్దరు నేరస్థులను అరెస్ట్ చేసిన ఆరిలోవ పోలీసులు**

(విశాఖ క్రైమ్/ఆరిలోవ - ప్రభాతవార్త)



ప్రేమ ,పెళ్లి పేరిట మరో యువతి మోసపోయి ప్రత్యేక గురైంది.. పెళ్లి చేసుకోమ్మని బలవంతం చేయడంతో ప్రియురాలిని ప్రియుడు గొంతు నులిమి చంపి అనంతరం చెట్టుకు ఉరేశాడు. విశాఖలో హత్య చేసి చీపురు వలసలో ఆత్మహత్యగా చిత్రీకరించినప్పటికీ నేరస్తులు పోలీసుల నుండి తప్పించుకోలేకపోయారు. పోలీసుల సమాచారం మేరకు దత్తవలస గ్రామానికి చెందిన పెరుమాళ్ల రాంబాబు మద్రివానివలస గ్రామానికి చెందిన ఐశ్వర్య(20)కి ప్రేమ, పెళ్లి పేరిట దగ్గర అయ్యాడు..పలుమార్లు పెళ్లి చేసుకోవాలని రాంబాబును ఐశ్వర్య నిలదీసింది. దీంతో విశాఖలోని ఆరిలోవ పరిధి, పైనాపిల్ కాలనీ, హుదూద్ బిల్డింగ్స్ కు ఆమెను తీసుకొొచ్చి మకాం పెట్టాడు..ఇదిలా ఉండగా గత నెల 27వ తేదీ మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో వారిద్దరి మధ్య గొడవ జరిగి, రాంబాబు ఐశ్వర్య, మెడకు తాడు బిగించి చంపాడు.తర్వాత స్నేహితుడు మజ్జి వల్లయ్య ను పిలిచి వారిద్దరూ రాంబాబు బండిమీద, ఐశ్వర్య మృతదేహాన్ని మధ్యలో కూర్చోబెట్టుకొని ఇక్కడ నుండి బయలుదేరి, మార్గమధ్యలో రాంబద్రపురం వెళ్ళారు.అక్కడ మరో స్నేహితుడు చెట్టుపల్లి శంకర్రావు తో కలిసి ముగ్గురు కూడా సాలూరు మండలంలోని చీపురు వలస గ్రామ శివారులో ఐశ్వర్య మృతదేహాన్ని చున్నీతో ఉరి వేసుకున్నట్లు చెట్టు కొమ్మకు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించి పరారయ్యారు... దీంతో సాలూరు పోలీసులకు సమాచారం రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడు రాంబాబుని కనిపెట్టి అరెస్టు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం ఆరిలోవ పోలీసులకు సమాచారం ఇచ్చారు..ఈ మేరకు ఆరిలోవ పోలీసులు మిగిలిన దర్యాప్తు జరిపి మిగిలిన ఇద్దరు ముద్దాయిలు మజ్జి మల్లయ్యను ,చెట్టు పిల్ల శంకర్రావులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## పదవ తరగతి విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య..

### పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.. ఇది హత్య...

### ఆత్మహత్య పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు

కశింకోట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



సమాజంలో నేడు చాలామంది పిల్లలు చదువు, తమ భవిష్యత్తు పట్ల దృష్టి పెట్టకుండా వెర్రి మొర్రి ఆలోచనలతో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. తాము అనుకున్నది నెరవేరకపోతే మరణమే శరణ్యం అనుకుంటూ ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. లేదా మరొకరు చేతిలో మరణం కొనితెచ్చుకుంటు న్నారు. అలాంటి సంఘటనే మండ లంలోని నర్సింగ పల్లిలో జరిగింది. పదవ తరగతి విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బంధువుల అందించిన వివరాలు ప్రకారం మండలంలోని నరసింగపల్లి జడ్పీహెచ్ హైస్కూల్లో చదివిన పదవ తరగతి విద్యార్థిని పిల్లిబోయిన బోలా శుక్రవారం తమ ఇంట్లోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బోలా తల్లిదండ్రులు వరహాలు, దుర్గ మండలంలోని త్రిపురవాణి పాలెం గ్రామస్తులు వారు కొన్ని సంవత్సరాల నుండి నరసింగపల్లి జంగాల కాలనీలో నివాసముంటున్నారు. వారికి ఒక కుమారుడు జాన్ అభిషేక్, అమ్మాయి బోలా వరహాలు కళాసిగా పని చేస్తున్నాడు . అతని భార్య దుర్గ బ్రాండ్ ఎక్స్ లో పనిచేస్తుంది. బోలా పదవ తరగతి జడ్.పి.హెచ్ స్కూల్లో చదివి పరీక్షలు రాసింది. మరి ఏమైందో ఏమో శుక్రవారం మధ్యాహ్నం తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మరణించింది. సాయంత్రం బ్రాండెక్స్ నుంచి వచ్చిన తల్లి చూసేసరికి కూతురు ఆత్మహత్య చేసుకుని ఉంది. వెంటనే తల్లిదండ్రులు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోలా మృత దేహాన్ని పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం వంద పడకల ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆత్మ హత్యకు కారణం ప్రేమ వ్యవహారమే అని పలువురు అంటున్నారు. అయితే ఇది ఆత్మహత్య కాదని ఎందుకంటే చనిపోయే ముందు ఎవరైనా తలుపులు వేసుకొని చనిపోతారు గాని తలుపులు తీసుకొని టీవీ కూడా ఆన్ చేసి ఉండగా చనిపోవడం జరగదని ఇది ఆత్మహత్య కాదు హత్యా అని బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలు తండ్రి పిల్లిబోయిన వరహాల బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కసింకోట ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అనకాపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



నేటితరం బాబూ జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకల్పన లో జగ్జీవన్ రాం కీలకపాత్ర పోషించారని అన్నారు. దేశానికి ఉప ముఖ్యమంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని 1986లో మరణించే వరకు పార్లమెంట్ సభ్యులుగా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, మల్ల శివన్నారాయణ, విల్లూరి రమణ బాబు, కాండ్రే గుల రవీంద్ర, సారిపల్లి శ్రీనివాసరావు, విల్లూరి సత్తి బాబు, బుద్ధ భువనేశ్వరావు, కొణతాల బాల, పేట్ల నాగేశ్వరరావు, పొలిమేర నాయుడు, బుద్ధ విశ్వనాథం, బిజెపి నాయకులు మారిశెట్టి భాస్కరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 2 BHK, 750 Sq.ft, దక్షిణ ముఖం, ఇటీవలే పునరుద్ధరించబడింది, TW Parking Only. కృష్ణరాయపురం Main Road నుండి 100 మీటర్ల దూరం. ఫోన్ : 9985711731.

(Ro.No.48791)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో “వార్త” దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భీమునిపట్నం బ్రాంచ్ (01007)
కోర్టు ప్రాంగణం ఎదురుగా, పాత బస్టాండ్, భీమునిపట్నం, విశాఖపట్నం-531163.

అమ్మకం కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(5) & 8(6) నిబంధనల ప్రకారము జారీచేయడమైనది (స్థిరాస్తి కొరకు)

ఋ, ఋణగ్రహీత పేరు & చిరునామా : 1) శ్రీ అలజంగి మధు, తండ్రి. అలజంగి యెరకయ్య, ఎస్.ఎఫ్-1, సర్వే నెం.237/3, డి.నెం.6-124/8, ఎస్-1, శ్రీ వెంకటాద్రి అపార్ట్‌మెంట్, సంపత్ నగర్, మధురవాడ, విశాఖపట్నం-530048. మరియు : 2) శ్రీ అలజంగి మధు, తండ్రి. అలజంగి యెరకయ్య, డి.నెం.11-106, అయ్యప్ప నగర్ కాలనీ, శివశక్తి నగర్, మధురవాడ, విశాఖపట్నం-530048. 3) శ్రీ అలజంగి మధు, తండ్రి. అలజంగి యెరకయ్య, డి.నెం.2-23, ఇందిరా నగర్, బలిజీపేట, చిలకలపల్లి, విజయనగరం-535557. 4) శ్రీ అలజంగి మధు, తండ్రి. అలజంగి యెరకయ్య, డి.నెం.17-24, స్వతంత్ర నగర్, మధురవాడ బజార్ రోడ్డు, విశాఖపట్నం గ్రామం, విశాఖపట్నం (అర్బన్) మండలం, విశాఖపట్నం-530048.

(Housing Loan : 39528679437, Suraksha Loan : 39651857932)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమునిపట్నం బ్రాంచ్ (01007), విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.15.04.2024 న డిమాండ్ నోటీసు మరియు తేది.21.06.2024 న స్వాధీనత నోటీసును రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపినాము. పై తెలిపిన విధంగా లోన్ బకాయి తేది.15.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.55,54,533/- (అక్షరాల యాభై ఐదు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.16.04.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4) క్రింద మరియు ఈ చట్టంలోని వర్తించే ఇతర నిబంధనల క్రింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.23.06.2024 న వార్త మరియు ది టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తిపై గల డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తి విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : "శ్రీ వెంకటాద్రి" అపార్ట్‌మెంట్స్ యొక్క మొత్తం స్థలం : విశాఖపట్నం, మధురవాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, టి.డి.నెం.44, మధురవాడ గ్రామం వద్ద గల సర్వే నెం.237/3 నందు విస్తీర్ణం 726 చ॥గ॥లు లేదా 606.936 చ॥మీ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : పి. కృష్ణంరాజు గారికి చెందిన భూమి, పడమర : పి. రాంబాబు గారికి చెందిన భూమి, ఉత్తరం : జె. వెంకటేశ్వర్లు గారికి చెందిన భూమి.

షెడ్యూల్-బి : ఫ్లాట్ నెం.ఎస్-1 : విశాఖపట్నం, మధురవాడ ఎస్ఆర్.ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, టి.డి.నెం.44, మధురవాడ గ్రామం, బ్లాక్ నెం.6, సంపత్ నగర్, సర్వే నెం.237/3 వద్ద గల పైన చెప్పబడిన మొత్తం విస్తీర్ణం 726 చ॥గ॥లు లేదా 606.936 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 51.0 చ॥గ॥లు లేదా 42.63 చ॥మీ॥లులోని "శ్రీ వెంకటాద్రి" అపార్ట్‌మెంట్స్ రెండవ అంతస్తులోని విస్తీర్ణం 1080 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ఫ్లాట్ నెం.ఎస్-1 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ డోర్ నెం. 6/124/8, ఎస్-1, అసెస్‌మెంట్ నెం.1086518009, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.1 16512C011004337 తో షైడ్ రిజిష్టర్ అమ్మకపు దస్తావేజు నెం.3332/2020, తేది. 30.07.2020 ప్రకారం శ్రీ అలజంగి మధు, తండ్రి. అలజంగి యెరకయ్య గారి పేరున కలదు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్-1 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది : 31.03.2025
ప్రదేశం : భీమునిపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సుంకరిపేట కుర్రోడు గ్రూప్ 2 కొట్టాడు



విజయనగరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి

గ్రామీణ మండలంలోని సుంకరపేట గ్రామానికి చెందిన సుంకర శ్రీనివాస్ గ్రూపు 2కి ఎంపికై మరోసారి తన టాలెంట్‌ను చాటుకున్నాడు. గతనెలలో విడుదలైన స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సీజీఎల్ ఫలితాల్లోను సత్తాచూపి జీఎస్టీ, కస్టమ్స్ డిపార్ట్మెంట్‌లో టాక్స్ అసిస్టెంట్‌గా ఎంపిక య్యాడు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను చదివిన శ్రీనివాస్, హైస్కూలు విద్యను అరుణోదయ రెసిడెన్షియల్ పాఠశాలలో పూర్తిచేశాడు. విజయనగరం ఎంఎస్ ఎన్ కళాశాలలో ఇంటర్, ఎమ్మార్ కాలేజీలో డిగ్రీ కంప్లీట్ చేసిన శ్రీనివాస్, 2003లో జరిగిన ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంటులో ఎయిర్ మేన్‌గా ఎంపికై 2024 వరకు దేశసేవకు అంకితమై ఆ ఏడాదిలో స్వచ్ఛంద పదవీవిరమణ చేశాడు. 2009లో ఫస్ట్ జోన్ ఏపీ పోలీసులో ఎస్ఐగా ఎంపికైనప్పటికీ 2024 జనవరి 31 వరకు వాయుసేనలో సేవలందించి దేశభక్తిని చాటుకున్నాడు. మట్టిలో మాణిక్యంవంటి శ్రీనివాస్‌ను పలువురు అభినందిన్నారు. నేటి యువతకు మార్గ దర్శకుడిగా నిలిచాడని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు బాబు జగజ్జీవన్ రావ్

చీపురుపల్లి, ఏప్రిల్ 5,ప్రభాతవార్త



దేశ స్వాతంత్రంతో పాటు సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు బాబు జగజ్జీవన్ రావు అని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి అన్నారు. శనివారం బాబు జగజ్జీవన్ రావ్ నూట పద్దెనిమిదవ జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం.. అణగారిన వర్గాల హక్కుల కోసం.. అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరందరుడు, ఓటమి ఎరుగని ధీరుడు బాబు జగజ్జివన్ రావు అని ఆయన సేవలను కొనియాడారు.నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు, 50 ఏండ్ల పార్లమెంటేరియన్, 30 ఏండ్ల కేబినెట్ మినిష్టర్ అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు ఆయన కేంద్రబిందువు అని అన్నారు. జడ్పిటిసి ప్రతినిధి వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాలు వరహాల నాయుడు, మురళి మాస్టర్, ఎంపీటీసీ దాలయ్య, పలువురు వార్డు మెంబర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం గింజలపై 'శ్రీరామ' అని రాసి..

### శ్రీరామ ఆలయాలకు పంచి.. శ్రీరామ భక్తి చాటుకున్న భక్తురాలు

నెల్లిమర్ల, ఏప్రిల్ 5



వేలాది బియ్యపు గింజలపై 'శ్రీరామ' అనే పదం రాసి శ్రీరామునిపై ఉన్న భక్తిని చాటుకుంది ఓ మహిళ. అంతే కాకండా ఆ బియ్యం గింజలను జిల్లాలో పలు శ్రీరామ ఆలయాలకు పంపిణీచేసి ఆదివారం జరుగునున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణోత్సవంలో తలం బ్రాలుగా వాడుకునేందుకు వీలు కల్పించింది. వివరాలు ఇలా ఉన్నాయి. శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కాపుగంటి సుజన, కనకరాజు దంపతులు శ్రీరాముని భక్తులు. గత ఏడాది సుమారు 22 వేల బియ్యం గింజలపై పెన్నుతో శ్రీరామ అనే పదం రాసి జిల్లాలోపి పలు శ్రీరామ ఆలయాలకు పంపిణీ చేశారు. ఈ ఏడాది కూడా సుమారు 15వేలు బియ్యం గింజలను తీసుకుని గత కొన్ని రోజులుగా ప్రతి రోజు గంటల తరబడి ఓపిగ్గా ఒక్కో బియ్యం గింజపైన శ్రీరామ అని పెన్నుతో రాసి చిన్న చిన్న కవర్లుగా తయారు చేసి జిల్లాలోని ఇంతవరకు 11 శ్రీరామ ఆలయాలకు పంపిణీ చేసినట్లు సుజన, కనకరాజు శనివారం రామతీర్థంలో విలేకర్లకు వెల్లడించారు. జిల్లాలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో కూడా కనకరాజు, సుజన దంపతులు శనివారం ఆలయ ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులుకు ఈ బియ్యం గింజలను అందజేశారు. ఈ బియ్యం గింజలను ఆదివారం జరుగునున్న శ్రీరామ నవమి, సీతారాముల కళ్యాణోత్సవంలో తలంబ్రాలులో కలిపి వాడనున్నారు. ఈ సందర్భంగా కాపుగంటి కనకరాజు, సుజన దంపతులను అర్చకులు అభినందించారు.

## శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం

### రామతీర్థంలో ఏర్పాటులో పూర్తిచేసిన అధికారులు -కళ్యాణోత్సవానికి హాజరుకానున్న మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యేలు



నెల్లిమర్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఆదివారం శ్రీరామనవమి వేడుకలు, సీతారాముల కళ్యాణం ఉత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు దేవస్థానం ఈవో వైస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటులో పూర్తి చేశారు. దేవస్థానం వెనుక ఉన్న భారీ విశాలమైన స్థలంలో ఎప్పటికీ నిర్మితమై ఉన్న ప్రత్యేక వేదికపై కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేదిక ఎదురుగా అతిథులు కూర్చునేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీతారాముల కళ్యాణం ఉత్సవం తిలకించేందుకు వేలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో వారికోసం వేదిక చుట్టూ టెంట్ హౌస్‌లో, కుర్చీలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, మధ్యాహ్నం భోజనంకి ఏర్పాటు చేశారు. కళ్యాణ ఉత్సవం తిలకించేందుకు దేవస్థానం ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే అజితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎంఎల్‌సిలు బొత్స సత్యనారాయణ, డాక్టర్ పి వి సూర్యనారాయణ రాజు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. సీతారాముల కళ్యాణం ఉత్సవానికి ముందు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దేవస్థాన అధికారులకు అర్చకులకు అందజేయనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు సుమారు 30 వేల మంది భక్తులు హాజరవుతారని అంచనా. అలాగే ప్రధాన దేవాలయంలో దర్శనానికి వచ్చే అతిధులు భక్తులు రద్దీన్ క్రమబద్ధీకరించేందుకు పోలీసులు గట్టి ఏర్పాట్లు చేశారు. విజయనగరం డిఎస్పి శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ ఈ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి :ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, ఏప్రిల్5, ప్రభాతవార్త

ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా... టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) నిలుస్తుంది అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నానని దీనికి పూర్వ ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు. టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం లో పట్టణం నుంచి ప్రజానికం, పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

## గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పాచిపెంట, ఏప్రిల్5, ప్రభాతవార్త



ఏజెన్సీ గిరిజన పంచాయతీలో గల గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించడం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుమ్మడి గూడ జంక్షన్ వద్ద గిరిజన యువత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం నాయకులు గిన్నిపల్లి రాజు ఎర్రజన్ని చందర్రావు బోయిన వెంకట్రావు మాట్లాడుతూ గుమ్మడిగూడ బీటీ రోడ్ నుండి తాటి మాను చదివి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని దిగువ చింతలవలస నుండి కాకులు మామిడి వలస వరకు రోడ్డు వెయ్యాలని, కటారి కోట బీటీ రోడ్డు నుండి గ్రామం వరకు రోడ్డు వేయాలని అధికారులు స్పందించి రహదారుల పైన ప్రత్యేక శ్రద్ధ నిర్వహించాలని కోరారు. విద్య వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలంటే రహదారులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. మండల సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ హిల్ టాప్ గిరిగిన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అధికారులు సర్వేలు జరిపి రహదారులు సమస్య లేకుండా అన్ని గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. రహదారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

## మహోన్నత వ్యక్తి బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సాలూరు, ఏప్రిల్5, ప్రభాతవార్త



సాలూరు పట్టణ కోటవీధిలో ఉన్న శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాలలో కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఉదయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ బంగారునంది అవార్డు గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అలాగే మాజీ కేంద్రమంత్రి బాబుజగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5 జన్మించారన్నారు. అంతేకాకుండా ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా" సమతా దివాస్" లేదా "సమానత్వ దినోత్సవం"గా జరుపుకుంటారని తెలిపారు.అలాగే భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా 40 ఏళ్లకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రి గా పనిచేసారని అంటరాని వారి సమానత్వం కోసం కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గజపతినగరం ఏఎంసీ నూతన కార్యవర్గం

గజపతినగరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఏఎంసీ చైర్మన్లతో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లను కూడా ప్రకటించింది. ఈ విధంగా ప్రకటించిన జాబితాలో గజపతినగరం ఏఎంసి నూతన కార్యవర్గం ఇలా ఉంది. చైర్మన్గా పి.వి.వి గోపాలరాజు, వైస్ చైర్మన్‌గా కోరాడ కృష్ణ, డైరెక్టర్లుగా గంద్రేటి ఆదిలక్ష్మి, కలిగి స్వాతి, మండపాక భారతి, ఎం.ఏరుకుకునాయుడు, వసంత రామారావు ,కె .వెంకటరమణ, మిత్తిరెడ్డి లక్ష్మి, పైల మహేష్, ఎన్.సీతారామమూర్తి, రొంగలి సత్యవతి, గేదెల మహేశ్వరరావు, గంటా వరలక్ష్మి లను నియమించారు. ఇందులో జనసేన, బిజెపి నాయకులకు కూడా స్థానం కల్పించారు.

## రామతీర్థం సీతారాములకు పట్టు వస్త్రాలను బహూకరించిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ

నెల్లిమర్ల ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ ఆదివారం జరగనున్న సీతారాముల కళ్యాణో త్సవానికి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు పట్టు వస్త్రాలను, ముత్యాలను దేవస్థానం అధికారులకు అర్చకులకు శనివారం అందజేశారు. పట్టు వస్త్రాలను ముత్యాలను పళ్లెంలో ఉంచి తలపై పెట్టుకుని దేవస్థానంలో ప్రవేశించి సాంప్రదాయ బద్ధంగా ఈవో వై శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావుతో పాటు, అర్చకులు సాయి రామాచార్యులు, రేజేటి మల్లికార్జున శర్మ, ఖండవిల్లి కిరణ్ కుమార్ గొడవర్తి నరసింహచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి

నెల్లిమర్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయములో శనివారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భముగా జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్ పర్సన్ సముద్రపు రామారావు, కమిషనర్ కే అప్పలరాజు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. ఈ కార్యక్రమములో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు ప్రసంగిస్తూ.. కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహానీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన కృషివలుడు, భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజానాయకుడు, 50 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, రాజ్యాంగ సభ్యుడుగా, పనిచేసినటువంటి మహనీయుడు బాబు జగజ్జీవానరామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు లెంక అప్పల నాయుడు, కార్యాలయాసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం,ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, దళిత తొలి ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషివాలుడు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహానీయుడుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం ఎమ్మెల్యే జగదీశ్వరి నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌లో పలు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి వారి యొక్క సమస్యలను వినతిపత్రలను అందించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి, పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### శాసనసభ్యులు బోనెల విజయచంద్ర



పార్వతీపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి స్థానికంగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి , మునిసిపల్ కమిషనర్, బలిజిపేట మండలం యం.ఈ.ఓ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు, ప్రెసిడెంట్ కె. సల్మాన్, సెక్రటరీ బి.రవికుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## 6న శ్రీసీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం



గరుగుబిల్లి ఏప్రిల్ 5, ప్రభాతవార్త

శ్రీరామనవమి సందర్భ ముగా ఈనెల 6న తోటపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీసీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవము ను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాటు చేస్తున్నా మని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. ఈమేరకు ఉదయం శ్రీరామ సుప్రభాతసేవ, ఆరాధన మంగళశాసనములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీఅఖి లాండకోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్తముడు, వేదాంత వేద్యుడు, దేవాదిదేవుడైన, శ్రీసీతా రామ స్వామివారి కళ్యాణ మహోరీత్సవమును ఆలయ ప్రదాన అర్చకులు వివి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు అతి వైభవంగా నిర్వ హించడం జరుగుతుందని దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి వి. 2 సూర్యనారాయణ పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మవారికి ఉత్సవ మూర్తులకు, అర్చకస్వాములకు, దీక్షవస్త్రములు, పూజా సామాగ్రిని బొబ్బిలికి చెందిన జయంతి మోహన వెంకటశేషాచలపతిరావు, లక్ష్మి దంపతులు అందజేస్తున్నారని తెలిపారు. భక్తులు తమ గోత్రనామాలతో శ్రీస్వామి వారి కల్యాణం జరిపించుకోదలచిన వారు 500 రూపాయలు నగదును దేవస్థానం అధికారులకు చెల్లించి శ్రీ స్వామివారి కళ్యాణం జరిపించుకోవాలని కోరారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించాలని ఈవో సూర్యనారా యణ పేర్కొన్నారు.

## లాభసాటి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

గరుగుబిల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో ఉజ్వల భవిష్యతు ఉండ బోతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర సమీపంలోని డా.వై.యస్.ఆర్. ఉద్యానవన కళాశాలలో ఖరీఫ్ పంటల సాగులో ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి, లాభసాటి పంటల ద్వారా రైతు లకు అధిక ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. తద్వారా రైతులను ప్రోత్స హిస్తూ, వారి జీవనోపాధులు మెరుగుపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో వరి పంటతో పాటు కంది, చిరుధాన్యాలు, నిమ్మగడ్డి వంటి వాటికి అనుకూలమని, కావున వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంతర పంటల దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.మాధవి, డా.ఎస్. మన్మధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు సుధారాణి, కె.రామచంద్రరావు, కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనజీవామృతం ఉండగా యూరియా దండగ



కురుపాం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

ఘనజీవామృతం ఉండగా యూరియా దండగ అని ఎపిసిఎన్ ఎఫ్ సిబ్బంది అన్నారు. శనివారం కురుపాం మండలం వలస బల్లేరు యూనిట్‌లో పెద్దగొత్తిలి పంచాయతీ గ్రామంలో గ్రామసంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఏపీ సీఎంఎఫ్ ప్రకృతి వ్యవసాయ పద్దతులలో భాగంగా ఘనజీవామృతం తయ్యారు చేసి వాటి ఉపయోగాలు చెప్పటం జరిగింది. ఘనజీవామృతం ఉండగా యూరియా దండగ అని వివరించారు.సిబ్బంది ఈ కార్యక్రమంలో సభ్యులు రైతులు ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది సన్నిదొర హాజరైరు.



మహా ప్రభో (విజయనగరం -ప్రభాతవార్త ప్రతినిధి)


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. ఇందుపూరి కృష్ణ మోహన్ (మరణించినారు), తండ్రి: లక్ష్మణరావు, డి.నెం. 17-1-19, నెయ్యాలవీధి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా, పిన్ కోడ్ – 535501. (ఋణగ్రహీత).
2. ఇందుపూరి కృష్ణ మోహన్ యొక్క చట్టపరమైన వారసురాలు: ఇందుపూరి విశాలి, భర్త: కృష్ణమోహన్, డి.నెం. 17-1-19, నెయ్యాలవీధి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా, పిన్ కోడ్ – 535501.
3. ఇందుపూరి కృష్ణ మోహన్ యొక్క చట్టపరమైన వారసురాలు: ఇందుపూరి లక్ష్మి రిషిత, తండ్రి: ఇందుపూరి కృష్ణమోహన్, డి.నెం. 17-1-19, నెయ్యాలవీధి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా, పిన్ కోడ్ – 535501.
4. ఇందువూరి కృష్ణ మోహన్ యొక్క చట్టపరమైన వారసురాలు: ఇందుపూరి లక్ష్మి వర్షిత, తండ్రి: ఇందుపూరి కృష్ణమోహన్, డి.నెం. 17-1-19, నెయ్యాలవీధి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా, పిన్ కోడ్ – 535501.

డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పార్వతీపురం బ్రాంచ్ నుండి ఇందుపూరి కృష్ణమోహన్ (మరణించినారు) గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేది. నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 0897619006506 | రూ. 29,00,000/- తేది. 27.06.2018 | రూ. 26,95,990.00 తేది: 31.03.2025 నాటికి | ప్రస్తుతం 9% + 2% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 31.03.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.26,95,990.00 (అక్షరాల ఇరవై ఆరు లక్షలు తొంభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏదేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు ఉంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
చరాస్తి : మంజూరు చేసిన లెటర్ ప్రకారం మెషినరీ.
స్థిరాస్తి : పార్టిషన్ డీడ్ ఈ-షెడ్యూల్ ఐటమ్ నెం.1 డాక్యుమెంట్ నెం. 2688/2010, రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1987/2017.
విజయనగరం జిల్లా, పార్వతీపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, పార్వతీపురం మున్సిపాలిటీ పరిధి, పార్వతీపురం రెవెన్యూ గ్రామం, 5వ వార్డు, 24వ బ్లాక్, సేతులవారివీధి (నెయ్యాలవీధి) దక్షిణం వైపు, అసెస్‌మెంట్ నెం. 1091008612, డోర్ నెం. 7-1-19, సర్వే నెం. 348/9బి భాగం, మొత్తం 344.44 చ॥గ॥ స్థలంతో అందులోని 3100 చ॥అ॥ ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 3100 చ॥అ॥ ఆర్‌సిసి మొదటి అంతస్తు మరియు 350 చ॥అ॥ ఆర్‌సిసి రెండవ అంతస్తు గల బిల్డింగ్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: గుద్ద ఉమానాగేశ్వరరావు యొక్క ఉమ్మడి గోడ, దక్షిణం: పరద రాజేశ్వరమ్మ మరియు పిచ్చిక, సత్యం మరియు వెనుక ఉన్న ఉమ్మడి గోడ యొక్క ఖాళీ స్థలం, పడమర: తాటి సూర్యరావు మరియు ఇతరుల ఉమ్మడి గోడ, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు వైపు కాలువ మరియు రోడ్డు. టైటిల్ హోల్డర్: ఇందుపూరి కృష్ణమోహన్, CERSAI ID: 400051470206.

తేది: 02.04.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# దళితుల అభ్యున్నతికి డా.బాబు జగ్జీవన్‌రామ్ విశేష కృషి

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు -అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాంస్య విగ్రహం ఆవిష్కరణ



శ్రీకాకుళం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాంస్య విగ్రహాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళంలో అభివృద్ధి జగ్జీవన్‌రామ్ జయంతి రోజు నుంచి మరింత వేగవంతం అవుతున్నాయని. దేశానికి ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు, అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో అందరూ ముందుకు సాగి పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం పట్టణంలో బాబు జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర ఫలాలు అందే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే అమరావతిలో 11 ఎకరాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ స్మృతి వనం నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు, కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు బోను మన్మధరావు, ఎన్.చిన్నారావు, రాంగోపాల్, రమణ మాదిగ, ఖంట వేణు, గోర సురేష్, బోసెల అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందే విధంగా కార్యకారం దాల్చుదానికి ప్రధాన కారణం ఎందరో మహాను భావులు అన్నారు. భారతదేశానికి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ డివిజ ఎస్ ప్రసాదరావు, శ్రీకాకుళం తహశీల్దార్ గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ పైడిశెట్టి జయంతి, అరవల రవీంద్ర, దళిత నాయకులు తైక్వాండో శ్రీను, కల్లేపల్లి రాంగోపాల్, కంట వేణు, ఎన్‌వి రమణ మాదిగ, బోను మన్మధరావు, బోనాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

కంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కంచిలి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకరంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని, కుల నిర్మూలనకు జరిగిన సామాజిక సంస్కరణోద్యముడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంపీడీఓ తిరుమలరావు అన్నారు. పార్లమెంటేరియన్‌గా, కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.శివరాంప్రసాద్, మండల పరిషత్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాముడి అవతారంలో వెంకటేశ్వరస్వామి



నరసన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి శ్రీరాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం స్వామిని తిలకించి దర్శనం చేసుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ వసంత శ్రీరామ ఉత్సవాలలో భాగంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించామని ఆయన పేర్కొన్నారు. ఉచితంగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

# దండుగోపాలపురంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలంలోని దండుగోపాలపురం కోదండరాముని ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు మూడు రోజులుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు శనివారం మండపపూజ, క్షేత్ర పాలక హోమం, 108 కలశాలతతో పంచామృతాభిషేకం, నవగ్రహ హోమం, వేద పండితులు నిర్వహించారు. పొందల కుటుంబ వ్యవస్థాపక దేవాలయంలో ధర్మకర్తలతో గ్రామ పురోహితులు గౌరిశంకర పండితులు, దేవాలయ పురోహితులు భాగవతుల నరేంద్రశర్మ భక్తులతో పూజలు జరిపించారు. ఆదివారం స్వామివారి కళ్యాణం, అన్నసమారాధన జరుగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కృష్ణవేణి నియామకంపై భగ్గుమన్న తెదేపా శ్రేణులు

రాజాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



రాజాం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పొగిరి కృష్ణవేణి నియామకంపై స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేసే పార్టీని గెలిపిస్తే అసలు అవి ఏమీ చూడకుండా ముక్కు మొహం తెలియని పొగిరి కృష్ణవేణికు చైర్మన్ పదవిని కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరాలోచన చేసి పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించి వారికి తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఫ్యాషన్ వీక్‌లో అరంగేట్రం

ఎచ్చెర్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ప్రముఖ ఫ్యాషన్ డెస్టినేషన్‌గా పేరుగాంచిన లాక్మే ఫ్యాషన్ వీక్ ఎఫ్ డీసీఐ యొక్క 25వ ఎడిషన్‌లో మాక్స్ ఫ్యాషన్ అరంగేట్రం చేసింది. దీనిక ప్రముఖ నటి కేల్కి కేక్లా నాయకత్వం వహించారు. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్‌వేలలో ఒకటైన హైస్ట్రీట్ స్టైల్‌ని మాక్స్ ఫ్యాషన్ సరికొత్తగా లిఖించిందని ఈ సందర్భంగా మ్యాక్స్ మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే చెప్పారు. ప్రపంచ ఫ్యాషన్ అందరికీ అందుబాటులో ఉండే, ట్రెండ్ ఆధారిత సులభంగా ధరించగలిగే స్టైల్‌ని మ్యాక్స్ ఫ్యాషన్ స్వీకరిస్తుందని ఈ రన్‌వే ద్వారా చాటి చెప్పినట్లు అయ్యిందన్నారు.

# 'కస్టమైజ్డ్ కూలింగ్' పరిచయం

టెక్కలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, తమ తాజా ఆవిష్కరణ కస్టమైజ్డ్ కూలింగ్‌తో ఇంటి చల్లదనాన్ని పునర్నిర్వచిస్తోంది. ఈ తరహా మొట్టమొదటి ఫీచర్, సామ్‌సంగ్ స్మార్ట్ ఎయిర్ కండిషనర్లను వర్క్స్ విత్ స్మార్ట్ థింగ్స్ సర్టిఫైడ్ ఫ్యాన్లు స్విచ్‌లతో సమకాలీకరిస్తుంది. మెరుగైన విద్యుత్ పొదుపుతో నిరంతరాయ సౌకర్యాన్ని అందిస్తుంది. విద్యుత్ డిమాండ్ ఏటా 6–7 శాతం పెరుగుతోంది. వేసవి నెలల్లో ఎయిర్ కండిషనర్ల వాడకం పెరగడం వల్ల ఇది మరింతగా పెరుగుతోందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# ధర్మాన టీవీఎస్ షోరూం సీజ్

## మున్సిపాలిటీపై హైకోర్టు ఆగ్రహం -వెంటనే తాళాలు తెరవాలంటూ ఆదేశం

శ్రీకాకుళం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

నగరంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డులో ఉన్న ధర్మాన టీవీఎస్ షోరూంనకు మున్సిపల్ అధికారులు ఈ నెల 1వ తేదీన బలవంతంగా తాళాలు వేసి, సీజ్ చేసి ఏకపక్షంగా వ్యవహరించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మున్సిపల్ అధికారుల చర్యను నిలిపివేస్తూ వెంటనే షోరూంను తెరవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సరైన పద్ధతిలో లైసెన్స్ కోసం ధర్మాన టీవీఎస్ ధరఖాస్తు చేసుకున్నప్పటికీ మున్సిపల్ యంత్రాంగం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు నాలుగు వారాల పాటు స్టే విధించింది. ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో ఏప్రిల్ 1న మున్సిపల్ అధికారులు ధర్మాన టీవీఎస్ షోరూంను తాళం వేశారు. అయితే పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపిన వివరాల ప్రకారం లైసెన్స్ ధరఖాస్తు, ఫీజు చెల్లింపులు పూర్తయ్యాయి. కేవలం ఫారం–17 సంతకంలో ఉన్న సాంకేతిక లోపం కారణంగా షోరూంను మూసివేయడం అన్యాయమని వాదించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి విజయ్ ట్రేడ్ లైసెన్స్ ఏ విభాగంలతో అవసరమో స్పష్టత లేకుండానే చర్యలు తీసుకోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన తాళాలు వేసిన ఉత్తర్వులను నాలుగు వారాల పాటు నిలిపి వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో ధర్మాన టీవీఎస్ షోరూం త్వరలోనే తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.

# జీఓ నెంబర్ 117 ఉపసంహరణతో బహుళ ప్రయోజనాలు

## ప్రభుత్వ విప్ డా. బెందాళం అశోక్



కవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

జీఓ నెంబర్ 117 ఉపసంహరణతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఉదయం కవిటి, ఇచ్ఛాపురం మండలాల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ బెందాళం అశోక్ మాట్లాడుతూ విద్యావిధానంలో నూతన సంస్కరణలలో భాగంగా జీఓ నెంబర్ 117 ఉపసంహరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# జనసేన పార్టీని బలోపేతం చేయండి : జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

వీరఘట్టం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



జనసేన పార్టీని గ్రామాల్లో బూత్‌స్థాయి నుంచే బలోపేతం చేయాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ పిసిని చంద్ర మోహన్ అన్నారు. శనివారం ఆయన స్వగ్రామం బురిడీ కంచరాం గ్రామంలో వీరఘట్టం జనసేన పార్టీ నాయకులు కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేన పార్టీలో కష్టపడిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఆయన చెబుతూ ఉదాహరణకు బొడ్లపాడు గ్రామానికి చెందిన జనసేన జానీ పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేస్తున్నారని, దీన్ని జనసేర పార్టీ గుర్తించి ఆయన భార్య వజ్రగడ సుమతికి పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించారని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణలు పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారని ఇందుకు ఇదే నిలువెత్తు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి, బూత్‌స్థాయి, మండలస్థాయి కమిటీలను త్వరగా నియామకం చేపడితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని వీరఘట్టం మండల జనసేన నాయకులు చంద్రమోహన్‌కు వివరించారు. చంద్రమోహన్‌ను మర్యాద పూర్వకంగా దుశ్శాలు వలతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఆయనను కలిసిన వారిలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బి.పి.నాయుడు, సంయుక్త కార్యదర్శి జనసేన జాని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మత్స పుండరీకం, వీరఘట్టం పట్టణ నాయకులు కర్నెన సాయిపవన్‌లు ఉన్నారు.

# ఊడికలపాడులో ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

మండలం ఊడికలపాడు గ్రామ శ్రీరామక్షేత్రంలో కోటబొమ్మాళి ఆర్య సమాజం వారిచే శనివారం ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు వందలాది మంది భక్తులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అలాగే భగవద్గీత ప్రవచనాలు భక్తులకు వివరించారు. రాత్రి 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఏఎంసి నూతన సభ్యులకు ఘనంగా సన్మానం

సీతంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



పాలకొండ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన సభ్యులకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి దుశ్శాలువతో ఘనంగా సనత్కరించారు. ఈ సందర్భంగా శనివారం తన కార్యాలయంలో నూతన ఏఎంసి వైస్‌చైర్మన్‌గా ముంజేటి త్రినాధరావు, డైరెక్టర్‌లు మూర మోహనరావు, సవర మంగయ్య, కొత్తకోట వేనమ్మ, మండల గజలక్ష్మిలును సన్మానించారు. వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పదవులకు వన్నె తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సవర కుంపి, సవర మోహన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేతో రైతు సమస్యలు పరిష్కారం : ఆర్డీఓ సాయిప్రత్యూష



## -కట్టాచార్యులపేటలో రీసర్వే అవగాహన ర్యాలీ

ఆముదాలవలస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలను తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆర్డీఓ సాయిప్రత్యూష అన్నారు. మండలంలో కట్టాచార్యులపేట గ్రామంలో శనివారం రీసర్వే అవగాహన ర్యాలీ, గ్రామ సభను నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని రైతుల సమస్యలకు ఈ కార్యక్రమంతో మేలు జరుగుతుందన్నారు. రైతులు తమ సమస్యలపై ధరఖాస్తులను అందజేయాలని సూచించారు. రైతులు అందజేసిన ఫిర్యాదుల ఆధారంగా కొన్ని భూమి సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించారు. భూహక్కులు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ రీసర్వేను అమలు చేస్తుందన్నారు. సర్పంచ్ ఎన్ని రామచంద్ర రావు, తహశీల్దార్ రాంబాబు, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల నృత్యాలు

ఆముదాలవలస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పట్టణంలోని భవిత పాఠశాలలో శనివారం జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. జానపద, సినీ గేయాలకు చిన్నారులు చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్.మురళీధరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.సునీత, హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విలువలతో కూడిన విద్య అవసరం

కవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఎస్‌విజె ఆవరణలో శనివారం ఎస్‌విజె ఇంగ్లీష్ మీడియం స్కూల్ 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కవిటి మండల విద్యాశాఖ అధికారి ఎం.ధనుం జయం మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విజె మేనేజ్‌మెంట్ బివివి ప్రసాదరావు, బి.ఝాన్సీ, హైస్కూల్ హెచ్ఎం బి.జగ్గారావు, సిహెచ్.జోష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# బడేకుప్పన్నపేటలో విద్యార్థినిల కోలాటం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలంలోని బడేకుప్పన్నపేట గ్రామంలో వెలసిన శ్రీనీలమణి దుర్గ అమ్మవారి 11వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన బాగా ఆకట్టుకుంది. చెవుల్లు చిల్లుపడే శబ్ధాలతో, చిన్నపిల్లలు వినలేని ద్వంద్వార్ధాలతో పిల్లలతో కలిసి ఇంటిల్లిపాది చూడలేని అశ్లీల నృత్యాలతో ఉగ్రూతలూగుతున్న ఈ రోజుల్లో దానికి భిన్నంగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు కోటబొమ్మాళి మండలంకు చెందిన కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కోలాటం, జానపదం, భరతనాట్య నృత్య ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇలాంటి శాస్త్రీయ ఆరోగ్యకర నృత్యాలనే దైవ కార్యక్రమాలలో ప్రోత్సహించి భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశం చేయాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. పిల్లల నృత్య గురువు ముద్దాడ నాగేశ్వరరావు దంపతులకు సర్పంచ్ భూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల బైరాగి, షన్ముఖ మాస్టర్, పోతన్న, రామిరెడ్డి తదితరులు దుశ్శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీ రామారావు పరామర్శ



సోంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

సోంపేట మండలం గొల్లవూరు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తెప్పల సావిత్రి అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. అలాగే నర్తుపుట్టుగ గ్రామంలో కిడ్నీ వ్యాధి వలన ఇటీవల మృతి చెందిన నర్తు జేజమ్మ, నర్తు పాపమ్మ కుటుంబ సభ్యులను శాసన మండలి సభ్యులు నర్తు రామారావు శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

# మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన తిలక్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మండలం ఎత్తురాళ్లపాడు గ్రామ ఉపసర్పంచ్ తమ్మినేని కనకారావు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి శనివారం వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతరావు హేమసుందరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, బీసీ సెల్ అధ్యక్షులు పేడాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ తలగాన గణపతి మాస్టారు, మండల వైసీపీ యువజన అధ్యక్షులు మెండ జగన్, సీనియర్ కార్యకర్తలు కూన దాలప్ప, నగరంపల్లి షన్ముఖరావు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు



నందిగాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

నందిగాం మండలం పెద్దతామరాపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం కె.గున్నయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బాలక శంకరరావు, వి.కుమారి, పి.వనిత పర్యవేక్షణలో చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. అలాగే వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఎంఈఓలు జి.నర్సింహులు, ఎ.చిన్నారావు చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

సీతంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్, త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు అమోఘం : ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి



కవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

దేశ మాజీ ప్రధాని, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు అమోఘమంటూ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు జగ్జీవన్ రామ్ వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశ పార్లమెంట్‌లో అనేక మంత్రి పదవులు చేపట్టడమే కాక, దేశ ఉపప్రధానిగా ఉంటూ సామాజిక న్యాయం కోసం, బలహీనవర్గాల కోసం శ్రమించిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి శివాజీ, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, కార్యదర్శి అబ్దుల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గోండేల దాసుకు సత్కారం

రాజాం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తి పన్ను, మిగతా పన్నుల వసూళ్ల విషయంలో రాజాం పురపాలక సంఘాన్ని 3వ స్థానంలో చేరుకునే స్థితికి కృషి చేసిన పురపాలక సిబ్బందికి సత్కారాలు చేశారు. ఈ విధంగా కృషి చేసిన వారిలో రాజాం పెద్దహరిజనవీధికి చెందిన గోండేల దాసు ఉండడం విశేషం. ఆయన ప్రస్తుతం స్థానిక పురపాలక సంఘంలో కాంట్రాక్ట్ విధానంలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఈ విధంగా రెవెన్యూ వసూళ్లలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను ఆయనకు పురపాలక కమిషనర్ రామప్పలనాయుడు ఘనంగా సత్కరించారు. ఈ విధంగా ఆయనకు సత్కారం జరగడంతో పురపాలక సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రేగిడి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేవీఎస్ ప్రసాద్ అన్నారు. రాజాం జి.ఎం.ఆర్.ఐ.టి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని తాడిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం ఉచిత పశువైద్య శిబిరం, పచ్చదనం–పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ముందుగా ఉచిత పశువైద్య శిబిరంను ప్రారంభించారు. సుమారు 213 పశువులకు, గొర్రెలకు, మేకలకు, కుక్కలకు, కోళ్లకు ఈ శిబిరంలో వైద్య సేవలు అందించారు. వాటిలో 18 ఆవులకు గర్భకోశ సమస్యలకు చికిత్స, 112 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, 14 ఆవులకు చూడి పరీక్షలు, 21 దూడలకు, 16 ఆవులకు, 32 మేకలకు నట్టల నివారణ చికిత్స చేశారు. కార్యక్రమంలో రేగిడి పశువైద్యాధికారి దుర్గా ప్రసాద్ సేవలు అందించారు. అనంతరం పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కల పెంపకం వలన ప్రయోజనాలను వివరిస్తూ గ్రామంలో ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలో చేసిన నినాదాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మనసున్న మా రాజు 'బామిడి రాజు'

కొత్తూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



అభం శుభం తెలియని ఓ ఐదేళ్ల బాలిక తన తల్లిదండ్రులను శాశ్వతంగా పోగొట్టుకుని నిస్సహాయ స్థితిలో ఉంటూ ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో అన్నీ తానై ఓ మానవతావాది నిలిచిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తూరు మండలం ఓంద్రుజోల పంచాయతీ గులివిందలపేటకు చెందిన ఐదేళ్ల ఓ చిన్నారి ఈసర్ల అవనిక తన తల్లిదండ్రులు ఈసర్ల తిరుపతిరావు, అమ్ములును చిన్నతనంలోనే పోగొట్టుకుని అనాధగా మిగిలిపోయిన వైనం. దీంతో అనాధ బాలిక అవనిక నాన్నమ్మ ఈసర్ల అమ్మన్నమ్మ చెంతకు చేరింది. ఇటీవల కిడ్నీ సమస్యతో ఆమె కూడా మృతి చెందడంతో ఐదేళ్ల అవనిక నిస్సహాయురాలిగా ఉంటూ ప్రస్తుతం వరుసకు అత్త అయిన ఓ ఆమె వద్ద ఉంటున్న నేపథ్యంలో స్థానికులు ఇదే విషయాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజికవేత్త, యువకులు తెదేపా నాయకులైన బామిడి రాజు దృష్టికి తీసుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న రాజు తక్షణ సాయం కింద రూ.5వేలు ఆవనికకు అందజేశారు. అక్కడితో ఆయన ఆగకుండా మరో అడుగు ముందుకేసి విశాఖ జిల్లా భీమిలిలోని ఎస్ఓఎస్ఓ అనాధ ఆశ్రమంలో చేర్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పూర్తి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ రోజుల్లో ఎవరో తెలియని ఓ అనాధ బాలికకు అన్నీ తానై అండగా నిలిచిన మనసున్న మా రాజు మా బామిడి రాజు అంటూఐ గ్రామస్తులతో పాటు పలువురు నుంచి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమంలో గులివిందలపేట గ్రామస్తులు పడాల నాగభూషణరావు, తొగిరి రవి మాస్టారు, బత్తిలి భాస్కరరావు, పడాల యశ్వంత్‌కుమార్, శంకరరావు, దంపక రామారావు, చింతాడ సంతు, గుర్రాల శరత్‌బాబు,యాగాటి కళ్యాణ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

6 -4pg9Cheli.qxd:6 -4pg9Cheli.qxd 1/1/02 7:00 AM Page 1



# విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు



శరీరానికి సి-విటమిన్ ఎంతో అవసరం. కణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి.. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణం సి-విటమిన్‌కు ఉంది. ఇంతకీ ఏయే పండ్లలో సి-విటమిన్ ఎక్కువ దొరుకుతుందో తెల్చుకుందాం. వందగ్రాముల నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు నల్లద్రాక్ష తింటే 181 మి.గ్రా సి.విటమిన్ లభ్యమవుతుంది. అంటే నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ. కివి పండ్లలో మినరల్స్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ. వంద గ్రాముల కివి పండ్లలో 93 మి.గ్రా. విటమిన్-సి దొరుకుతుంది. స్ట్రాబెర్రీస్‌లో అధికంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. కనీసం వందగ్రాముల స్ట్రాబెర్రీలను తింటే 58 గ్రాములు సి- విటమిన్ శరీరానికి అందుతుంది.

## మధురం శ్రీరామనామం


పవిత్రతకు సీతాదేవి
సోదర మైత్రికి లక్ష్మణుడు
వినయానికి భరతుడు
విశ్వాసానికి గుహుడు
స్నేహానికి సుగ్రీవుడు
భక్తికి శబరి, హనుమంతుడు
ఇలా ఎన్నో మహోన్నత
విలువలతో కూడిన
రమణీయమైన రామ కథను
ఎన్ని సార్లు విన్నా తనివి తీరదు
శ్రీరామ నామం ఎంతో మధురం
శ్రీరాముని జన్మదినం
లోకానికంతటికీ పర్వదినం
సీతారాముల కళ్యాణం
సర్వజనులకు ఆనంద దాయకం.

- కాయల నాగేంద్ర

## జుట్టురాలకుండా ఉండేందుకు

**నల్లని ఒత్తైన పొడవాటి జుట్టు ఉండాలని అమ్మాయిలంతా కోరుకుంటారు. కానీ ఆ ఆశ అందరికీ నెరవేరడం లేదు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, రక్తహీనత వంటి కారణాల వల్ల యువతులు, మహిళలు జుట్టురాలే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు..**

**పోషకాహారం :** జుట్టు రాలడానికి ప్రధాన కారణం వెంట్రుకల కుదుళ్లు బలహీనమవడమే. కుదుళ్లు బలంగా ఉండాలంటే విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు ఉండే పోషకాహారం తీసుకోవాలి. రోజు ఆకుకూరలు, గుడ్లు, చేపలు, నట్స్, మొలకలు, పండ్లు ఉండేలా డైట్ ప్లాన్ చేసుకోవాలి.



**మసాజ్ :** వెంట్రుకల కుదుళ్లు బలంగా ఉండేందుకు వాటికి తగినంత రక్త ప్రవాహం అందేందుకు మాడుమీద మసాజ్ చేసుకోవాలి. ప్రతీ రోజూ కనీసం పదిహేను నిమిషాలు కొబ్బరినూనెతో తలమీద సున్నితంగా మర్దన చేసుకోవాలి. దీని వల్ల కుదుళ్లు ఉత్తేజితమై శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**గుడ్లు :** జుట్టు రాలడాన్ని అరికట్టి వెంట్రుకలకు పోషణ అందించడంలో గుడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన వేసి నురుగు వచ్చేలా బాగా గిలక్కొట్టాలి. దీనిని వెంట్రుకల కుదుళ్లకు చేరేలా తలకు పట్టించాలి. కనీసం ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగి మైల్డ్ షాంపుతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

**కొబ్బరి పాలు :** కొబ్బరి పాలలో క్యాల్షియం, ఐరన్, పాస్పరస్, విటమిన్లు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. తాజా కొబ్బరి పాలను తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది. వెంట్రుకలకు కాల్సిన తేమ పోషణ అందుతాయి.

**కలబంద :** కలబంద గుజ్జును తలకు పట్టించి గంట సేపు ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడగాలి. కలబంద గుజ్జు తలలోని పీహెచ్ లెవల్స్‌ని సమతుల్యం చేస్తేంది. చుండ్రును నివారిస్తుంది.

**గ్రీన్ టీ :** ముందుగా గ్రీన్ టీ తయారు చేసుకుని చల్లార్చి పక్కన పెట్టండి. తలస్నానం పూర్తయిన తరువాత ఈ టీని తల వెంట్రుకలకు పట్టిస్తే కండిషనర్‌లా చేసి వెంట్రుకలకు మెరుపు నిస్తుంది.

# కమనీయం, రమణీయం సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. హిందూ మతంలో శ్రీరామ నవమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీరామ నవమి పండుగ రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా శ్రీరాముని ఆలయాలు, ఆంజనేయుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో శ్రీరాముని ప్రాముఖ్యత, శ్రీ సీతారాముల కళ్యాణ విశిష్టత, పూజా విధానాలేంటో తెలుసుకుందాం.



**శ్రీరాముని ప్రాముఖ్యత:** రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామ స్మరణ చేయడం వలన అనేక పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీరామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామనామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు అంటారు.

శ్రీరామచంద్రుడు అయోధ్య రాజు దశరథుని కుమారుడిగా అవతరించాడు, అతను ఇక్ష్వాకుల మహారాజు వంశానికి చెందినవాడు. దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, కైకేయి, సుమిత్ర, కానీ అతనికి పిల్లలు లేరు. మహర్షి వశిష్టుని సలహా మేరకు రాజు పుత్రకామేష్ఠి యాగం చేస్తాడు. ఫలితంగా, ముగ్గురు భార్యలకు కుమారులు జన్మిస్తారు. కౌసల్యకు రాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు.

శ్రీరాముని జీవితం, కార్యకలాపాలను మహర్షి వాల్మీకి రామాయణంలో వివరించారు. శుకదేవ గోస్వామి పరీక్షిత్ మహారాజుకు చెప్పిన రామాయణం యొక్క సంగ్రహరూపం శ్రీమద్‌భాగవతం (భాగవత పురాణం) తొమ్మిదవ స్కంధంలో చేర్చబడింది. శ్రీరామనవమి అనేది హిందూ మతం ప్రకారం చైత్ర మాసం తొమ్మిదవ రోజున రాముడి జన్మదినాన్ని జరుపుకునే ఒక హిందూ పండుగ. రాముడు అయోధ్య రాజు దశరథుడు, కౌసల్య దంపతుల మొదటి కుమారుడు, హిందూ దేవుడు విష్ణువు యొక్క ఏడవ అవతారంగా నమ్ముతారు. రాముడు కేవలం ఒక సాధారణ యువరాజు కాదు. అతను విశ్వాన్ని సంరక్షించే భగవంతుడు విష్ణువు అవతారమని నమ్ముతారు. భూమి నుండి చెడును తొలగించి ధర్మాన్ని స్థాపించడానికి భువికి దిగివచ్చాడు. అందువల్ల, అతని జననం అయోధ్య ప్రజలు, స్వర్గంలో దేవతలు జరుపుకునే ఒక చిరస్మరణీయ సందర్భం.

**పూజా విధానం:**

శ్రీరామ నవమి రోజున సూర్యోదయం కంటే ముందే నిద్రలేవాలి. ఇంట్లో మామిడాకుల తోరణాలు కట్టాలి, కొబ్బరికాయను కలశంపై ఉంచాలి. శ్రీ సీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి. రాములోరికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత విష్ణు సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి. సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి.

**రామ జపం విశిష్టత:**

రామ అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుష్ఫలితాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు భగవంతుని విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రీరాముని అనుగ్రహం కోసం శ్రీరామ నవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈ శ్లోకాలను కూడా మీ పిల్లలతో చదివించండి.. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.

**ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్।**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥**
**దక్షిణే లక్ష్మణస్య వామేచ జనకాత్మజాపురతో**
**మారుతిర్యస్యతం వందే రఘునందనమ్**
**కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం**
**ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్**

ఈ శ్లోకాలను పఠించడం వల్ల శ్రీరాముని అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని నమ్ముతారు. సుందరకాండ పఠించాలి. శ్రీరామనవమి రోజున రామ భక్తులందరూ విధిగా శ్రీరాముడిని స్మరించుకోవాలి. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం శ్రీ సీతారాములను పూజించాలి. జీవితంలో కష్టాల నుంచి విముక్తి పొందడానికి గంగా జలాన్ని లేదా ఏదైనా పవిత్ర నది నీటిని ఒక పాత్రలో తీసుకుని ఓం హ్రీం క్లీం రామచంద్రాయ శ్రీ నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. దాన ధర్మాలు చేయాలి.

శ్రీరామ నవమి రోజున రామాలయంలో పసుపు రంగు వస్త్రాలను సమర్పించాలి. అదే విధంగా సామర్థ్యం మేరకు పేదలకు అన్నం, బట్టలు తదితర వస్తువులను దానం చేయాలి. తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైనా నిరంతరం ఆమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు. ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువే లోక కళ్యాణం కోసం రాముడిగా అవతరించి, దుష్ట శిక్షణ చేశాడని రామాయణం తెలుపుతుంది. తండ్రి ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తే. రామాయణంలో రాముడి లక్షణాలు గురించి వర్ణిస్తూ షోడశ మహాగుణాలు ఆయనలో ఉన్నట్లు తెలిపారు. అయితే రాముడితోపాటు సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా కొన్ని ధర్మాలకు ప్రతీకలుగా నిలిచారు. అయితే రాముడిలోని పదహారు గుణాలే మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయి. గుణ వంతుడు, వీర్యవంతుడు, ధర్మా త్ముడు, కృతజ్ఞతాభావం కలిగిన వాడు, సత్యం పలికేవాడు, దృఢమైన సంకల్పం కలిగిన వాడు, చారిత్రం కలిగిన వాడు, సకల ప్రాణుల మంచి కోరేవాడు, విద్యా వంతుడు, సమం ర్థుడు, ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించే సౌందర్యం కలిగినవాడు, ధైర్య వంతుడు, క్రోధాన్ని జయిం చినవాడు, తేజస్సు కలిగిన వాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడు, అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగినవాడు.



శ్రీరామ నవమిని వివిధ ఆచారాలు, ప్రార్థనలు, ఉత్సవాలతో జరుపుకుంటారు. చాలా మంది భక్తులు రామనవమి నాడు ఉపవాసం ఉండి తపస్సు ద్ధిని సాధిస్తారు. వారు ఆహారం తినకుండా ఉండి, శాంతి, శ్రేయస్సు, కోరికలు నెరవేరాలని శ్రీరాముని ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేస్తారు. కొంతమంది భక్తులు రామాయణం నుండి శ్లోకాలు పఠించడంలో లేదా రాముడి జీవితం, బోధనల ప్రాముఖ్యతను ప్రతిబింబించే ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. కొన్ని ప్రాంతాలలో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి అలంకరించబడిన విగ్రహాలతో ఊరేగింపులు సంగీతం, మంత్రోచ్చారణలు, నృత్యాల మధ్య నిర్వహించబడతాయి. ఈ ఊరేగింపులు రాముడి దైవిక అవతారం యొక్క ఆనందకరమైన వేడుక, చెడుపై మంచి విజయాన్ని సూచిస్తాయి. శ్రీరాముడు ఆశీర్వదించిన దైవిక నైవేద్యం వలె పండ్లతో కూడిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు. రామ నవమి సమయంలో భక్తులు ఇతరుల పట్ల తమ కృతజ్ఞత, కరుణను వ్యక్తం చేయడంతో పేదలకు ఆహారం పెట్టడం, దానధర్మాలు కూడా సర్వసాధారణం. శ్రీరామ నవమి అనేది ఆధ్యాత్మికతకు ప్రతిబింబం, భక్తి, వేడుకల సమయం, శ్రీరాముని దైవిక ఆదర్శాలైన నీతి, ప్రేమ, కరుణ భక్తులను ఏకం చేస్తుంది. ధర్మం యొక్క శాశ్వత సూత్రాలను, భక్తి యొక్క శాశ్వత శక్తిని గుర్తు చేస్తుంది.

- రేపాక రఘునందన్

# కొత్త ఆర్థిక సంవత్సరంలో.. సర్కార్‌కు నిధుల సవాల్

**ఆర్థిక ప్రణాళికపై కేంద్రం ఆంక్షల ప్రభావం**
**సొంత ఆదాయంపైనే ఎక్కువ ఆధారం**
**కీలకం కానున్న హామీల అమలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26లో తెలంగాణ సర్కార్‌కు నిధులు పెద్ద సవాల్ కానున్నాయి. అప్పులను సమకూర్చుకునే విషయంలో కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాటి ప్రభావం రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై చూపించనుంది. ఇచ్చిన హామీలను విధిగా అమలు చేయడం తప్పనిసరి పరిస్థితుల్లో అందుకు అవసరమైన నిధుల సమీకరణపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. అసలే తెలంగాణ ఖజానా లోటుతో కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. ఆదాయ, వ్యయాలు మధ్య వ్యత్యాసం భారీగా ఉండటంతో అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కొరత ఏర్పడింది. నెలవారీ ఆదాయం మరో రూ.4వేల కోట్లు పెరిగితే తప్ప ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా కనిపించడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడం విశేషం. ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం నెలకు రూ.18వేల 500కోట్ల ఆదాయం వస్తోంది. అయితే. తెచ్చిన అప్పుల కిస్తీలు, వడ్డీలు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా రూ.13వేల కోట్లు ఖర్చవుతోంది. మిగిలిన రూ.5 వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఈ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3,04,965 కోట్లతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది. ఇందులో ఆరు ఎన్నికల హామీల అమలు కోసం రూ.56,000 కోట్లకు పైగా అవసరం ఉండగా, బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.64,000 కోట్లు సేకరించాలని భావిస్తోంది. మరో పక్క రాష్ట్ర బకాయిలు రూ. 4.51 లక్షల కోట్లకు పైగా (ఎఫ్ఆర్‌బిఎం రుణాలు) ఉన్నాయి మరియు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుతుందని అంచనా వేసింది. 2025-26లో సొంత పన్ను ఆదాయం రూ.1,45,420 కోట్లుగా బడ్జెట్‌లో అంచనా వేయబడింది. ఇదే సమయంలో బడ్జెట్ వెలుపల రుణాల సమస్యను పరిష్కరించడానికి, రుణ ఖర్చులను తగ్గించడానికి మరియు ఈ రుణాలకు సంబంధించిన తిరిగి చెల్లించే కాలాలను పొడిగించడానికి రాష్ట్రం ఆర్థిక సంస్థలతో చురుకుగా చర్చలు జరుపుతోంది, ఈ పరిస్థితుల్లో అప్పుల విషయంలో కేంద్ర ఆర్థిక నియంత్రణ చర్యలు సర్కార్‌ను ఇబ్బందులపాల్జేసేవిగా ఉన్నాయి. కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 64 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. కీలకమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు ఎన్నికల హామీలలో మహిళలకు నెలకు రూ.2,500, రూ.500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రైతులు మరియు కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 ఉన్నాయి. ఇక గృహ జ్యోతి కింద అన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల కింద ఇంటి స్థలం మరియు ఇల్లు లేని వారికి ఐదు లక్షలు, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షలు, చేయు పథకం ప్రకారం నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వానికి సవాల్‌గా మారనుంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు కేటాయించగా, ఇందులో రైతు భరోసా నిమిత్తం ఎకరానికి ఏటా రూ.12,000 పెట్టుబడి మద్దతు, రైతుల నుండి సేకరించిన సన్న రకం వరికి క్వింటాలుకు రూ.500 అదనపు ప్రోత్సాహకం చెల్లించాల్సి ఉంది. వీటన్నింటికీ పెద్ద ఎత్తున నిధులు కావాల్సి ఉంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. మరోపక్క పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. దీంతో పాటు కొత్త ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ వల్ల శాలరీ బడ్జెట్ పెరగనుంది. దీనికి ఒకట్రెండు పెండింగ్ డీఏలు తోడైతే ఆ మేరకు అదనపు నిధులు కావాలి. పైగా గత ఏడాదితో పోలిస్తే అప్పుల కిస్తీలు, వడ్డీల మొత్తం కూడా పెరగనుంది. నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చు కోవడంపై దృష్టిసారించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న పులుల సంఖ్య

**13 జిల్లాల్లో నమోదైన కదలికలు - అమ్రాబాద్ టైగర్ రిజర్వ్**
**అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు నిర్ధారణ**
**- కవ్వాల్ టైగర్ రిజర్వ్ వెలుపల ఐదారు తిరుగుతున్నట్లు గుర్తింపు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** తెలంగాణలో పెద్ద పులుల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలోని రెండు పులుల అభయారణ్యాలైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలోనే కాకుండా కొత్త ప్రదేశాల్లోనూ పులులు కనిపిస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల 30, 40 ఏళ్ల తర్వాత వాటి కదలికలు రికార్డవుతున్నట్లు తెలిసింది. టైగర్ రిజర్వ్‌లలో పులుల సంఖ్య పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఉండటంతోపాటు పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా, ఛత్తీస్ గఢ్ లోని ఇంద్రావతి అభయారణ్యాల్లోంచి రాష్ట్రంలోకి పులుల వలసలు క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగిన సంఖ్యలో జంతువులు, నీటివనరులు, గడ్డి భూములు ఉన్నాయి. దీంతో పులులు ఇక్కడకు తరలి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో పులుల కదలికలను అధికారులు ఇటీవల గుర్తించారు. ఒక పులి స్వేచ్ఛగా తిరుగుతూ తన జీవనాన్ని సాగించేందుకు 50 చ.కి.మీ. అడవి అవసరమవుతుంది. దీన్నిబట్టి తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లతో కలుపుకుంటే దాదాపు 5 వేల చ.కి.మీ. అటవీ ప్రాంతం అందుబాటులో ఉంది. ఇది సుమారు 100 పులులు జీవించేందుకు, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక కవ్వాల్లో కోర్ ఏరియాలో కొంతకాలంగా ఒక్క పులి కూడా స్థిరనివాసం ఏర్పరచుకోలేదంటున్నారు. అయితే మహారాష్ట్ర తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) టైగర్ కారిడార్, సరిహద్దు ప్రాంతాల్లో ఐదారు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మనుషులపై పులుల దాడులు, ఒకరి మృతి, మరొకరు తీవ్రంగా గాయపడటం, పలుచోట్ల పశువుల సంహారం వంటివి చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దాదాపు 10 నుంచి 15 ఏళ్ల కిందట టైగర్ టెరిటరీగా ఉన్న అడవులు కొన్నిచోట్ల ఆక్రమణలతో పొలాలు, పత్తి చేన్లుగా మారిపోయాయి. మళ్లీ పులులు అక్కడకు చేరుకొనేటప్పటికి పత్తిచేన్లు మూడున్నర, నాలుగు అడుగుల మేర ఏపుగా పెరగడం, కిందకు వంగి పత్తి ఏరే కూలీలను వెనక నుంచి చూసి పులులు ఎరగా పొరబడి దాడులకు పాల్పడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మహారాష్ట్రలో సంతానానికి జన్మనిచ్చిన తర్వాత పెద్ద పులులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న క్రమంలో సరైన ఆవాసం దొరకకపోవడంతోపాటు ఆహారాన్వేషణలో దాడులు జరుగుతున్నాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పులులు ఒకే మార్గంలో కాకుండా 3, 4 దిశల నుంచి వస్తుండటం వల్ల వాటి కదలికలను అంచనా వేయడం కష్టంగా మారుతోందన అధికారులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్ఈఆర్) 3,728 చ.కి.మీ.లలో. తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. పులికి హాని జరగకుండా సంరక్షించుకుంటే దాని ద్వారా ఇతర జంతువులకూ రక్షణ లభిస్తుంది. పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం కూడా పులితోనే ముడిపడి ఉంది. అడవులు, ముఖ్యంగా పులుల అభయాణ్యాల నుంచే వర్షపునీరు కిందకు ప్రవహించి నదుల్లోకి చేరుతోంది. వాననీటితోపాటు బురద, ఇసుక వంటివి నదుల్లోకి సిల్ట్ రూపంలో చేరకుండా అడవులు అడ్డుకుంటాయి. పండ్లు, ఫలాలతోపాటు అడవుల్లోని ఔషధ మొక్కల ద్వారా మనకు మందులు లభిస్తున్నాయి.



# కుటుంబాల్లో చిచ్చురేపుతున్న వివాహేతర సంబంధాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధాలు అనేక కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి. పెళ్లయి ఐదేళ్లు అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు గడిచి ఇద్దరు, ముగ్గురు పిల్లలు వున్న తరువాత కూడా దంపతుల్లో ఒకరు దారితప్పుతూ అక్రమ సంబంధాల బాటన పయనించడంతో పాటు తమ జీవిత భాగస్వాములు లేదా పిల్లలను చంపుతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. గడచిన నెలన్నర రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని నాలుగు వేరు వేరు ప్రాంతాలలో జరిగిన ఘటనల్లో మూడు చోట్ల భర్తలు హత్యలకు గురికాగా ఒకచోట ముగ్గురు చిన్నారులు అసువులు బాశారు. నాలుగు ఘటనల్లోనూ భార్యలతో పాటు వారి ప్రియులు, కిరాయి హంతకులు నిందితులుగా వుండడం గమనార్హం. కొన్ని రకాల సినిమాలు, సీరియళ్లు సోషల్ మీడియా ప్రభావం వల్ల ఇటువంటివి పెరిగాయని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో దంపతుల మధ్య తలెత్తుతున్న చిన్నపాటి గొడవలు, మనస్పర్థలు వివాహేతర సంబంధాలకు దారితీస్తూ చివరకు పగలు, ప్రతీకారాల వరకు వెళుతూ జీవిత భాగస్వాముల హత్యలకు దారితీస్తోంది. ఇందులో మొదటగా వరంగల్ జిల్లా హనుమకొండలో ఫిబ్రవరి నెలలో జరిగిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆసుపత్రి నుంచి కారులో వస్తున్న అతన్ని గుర్తు తెలియని దుండగులు దాడిచేసి తలపై సుత్తితో కొట్టడం తెలిసిందే. ఈ దాడి లో తీవ్రంగా గాయపడ్డ అతను ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించాడు. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ దారుణానికి వైద్యుడి భార్య ఫ్లోరా మారియా, ఆమె ప్రియుడు శామ్యూల్, వారి సహచరుడు సైబరాబాద్‌లో ఏ ఆర్ కానిస్టేబుల్‌గా వున్న రాజ్‌కుమార్‌లు కారణమని తేలింది. వైద్యుడి భార్య శామూ ్యల్‌తో వున్న అక్రమ సంబంధం కారణంగా వైద్యుడు హత్యకు గురయ్యాడు. దీని తరువాత మహబూబాబాద్ జిల్లా శనిపురంలో వారం రోజుల క్రితం హెల్త్ సూపర్ వై జర్ పార్థసారథి హత్య ఈ కోవలోకే వస్తుంది. ఇతని భార్య స్వప్న తన ప్రియుడు టీచర్‌గా వున్న విద్యాసాగర్‌తో కలిసి మరో ఇద్దరు కిరాయి హంతకులను నియమిం చుకుని భర్తను చంపేసి ఏమీ ఎరగనట్లు నటించగా పోలీసుల విచారణలో బండారం రట్టయ్యింది. ఈ ఘటనలో ఐదేళ్ల లోపు వున్న ఈ దంపతుల ఇద్దరు పిల్లలు అ నాథలయ్యారు. దీని తరువాత నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో విఠల్ రెడ్డి అనే రైతును అతని భార్య కాశవ్వ ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఈ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు కాగా ఒకరికి వివాహం జరిగింది, మరో ఇద్దరిరి వివాహం కుదిరిన దశలో తల్లి ఇలాంటి నీచానికి దిగింది. ఈ ఘటన తరువాత విఠల్ రెడ్డి కుటుంబం పరువు ప్రతిష్టలు ఊళ్లో మంటకలిశాయి. దీని తరువాత తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రజిత అనే మహిళ ప్రియుడి మోజులో 12, 10, ఎనిమిదేళ్ల ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఈ కేసులో ట్విస్ట్ ఏమిటంటే రజిత కంటే ఆమె భర్త 20 ఏళ్ల పెద్దవాడు. మొదటి భార్య చనిపోవడంతో రజితను రెండవ వివాహం చేసుకున్నాడు. వీరికి పెళ్లయి 14 ఏళ్లయ్యింది. 15 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన వారు గెట్ టు గెదర్ పార్టీ చేసుకుంటే నాటి స్నేహితుడు కలవ గానే అతనితో గతంలో వున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని అతనితోనే కలిసి జీవించాలని అనుకుంది. దీని తరువాత ప్రియుడు చెప్పినట్లు ముగ్గురు పిల్లలను రజిత చంపేసింది. తరువాత భర్తను హత్య చేసేందుకు అన్నంలో విషం కలిపింది. అయితే ఆ అన్నం అతను తినక పోవడంతో బతికిపోయాడు. దీని తరువాత తనకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని నాటకం ఆడింది. అయితే పోలీసుల విచారణలో అన్ని విషయాలు వెలుగు చూడడంతో ప్రియుడితో కలిసి కటకటాల పాలయ్యింది. అంతకు ముందు జరిగిన మూడు ఘటనల్లోనూ నిందితులు అరెస్టయ్యారు. ఇక ఈ ఘటనలతో పాటు వరంగల్ జిల్లా నర్సం పేట్‌లో బ్యాంకు ఉద్యోగి ధరావత్ సుమన్‌పై జరి గిన హత్యా యత్నం కేసును పోలీసులు చేధించారు.

6-4-25 TERA PAGE 8.qxd OK:6-4-25 TERA PAGE 8.qxd 1/1/02 6:28 AM Page 1



# 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది.



అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్‌ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది. ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు. ఈ చిత్రం గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతోఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది.

# 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవం

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక లో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళి పోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2



తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్‌కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్‌చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం అన్నారు. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్‌లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు అన్నారు. చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్‌కి వచ్చిన బావ(ఎన్టీఆర్) అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్‌లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావ ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది అన్నారు.

# 'మహాకాళి'లో అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)ను ప్రేక్షకులను పరిచయం చేసిన హనుమాన్ పాన్‌ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి పివిసియులో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఆర్‌కెడి స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల చావాలో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళి తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్‌కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయ బోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మహాకాళి ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: అక్షయ్ ఖన్నా

సాంకేతిక సిబ్బంది:
షోరన్నర్: ప్రశాంత్ వర్మ
బ్యానర్: ఆర్‌కెడి స్టూడియోస్
పీఆర్వో: వంశీ శేఖర్.



మన్నారా చోప్రా
నయా లుక్



# అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఓటిటిలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించిందీ సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బాలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న



కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్‌గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్‌లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్‌లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ, ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఈటీవీ విన్ రీసెంట్‌గా ఎన్నో క్లాసిక్ మూవీస్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివరలో ముత్తయ్య ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుండటం సంతోషంగా ఉంది అని అన్నారు. నిర్మాత వృందా ప్రసాద్ మాట్లాడుతూ, ముత్తయ్య ఒక గొప్ప మూవీ. ఈ స్క్రిప్ట్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. డైరెక్టర్ భాస్కర్ మౌర్యతో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షి త్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ రేయి లోలోతుల రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రేయి లోలోతుల పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. రేయి లోలోతుల పాట ఎలా ఉందో చూస్తే రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగు తుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షి త్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ వంశీ కాక, జీఎస్ కే మీడియా, మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ రిలీజ్

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలం టెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్ లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ సాంగ్ లవ్లీ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ లవ్లీగా వుంది. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్, స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్, డిఒపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్ డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్, మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు).



# 18న 'డియర్ ఉమ' విడుదల

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాత గా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుత మైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈసినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇక ఏప్రిల్ 18న ఈమూవీని భారీఎత్తున విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, రూప లక్ష్మీ



# 'హృదయ కాలేయం' 11వ యానివర్సరీ మీట్

హృదయ కాలేయం సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్లకిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్‌లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్‌కు ఉన్నాయి. కామెడీ తో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు. కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్‌గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశంవల్ల ఫ్లైట్స్ లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా అన్నారు.



06-04pg10exHMNWJQEKAGCLR.qxd:06-04pg10exHMNWJQEKAGCLR.qxd 1/1/02 6:52 AM Page 1



## ఫైనల్స్‌లో హితేశ్

### వరల్డ్ బాక్సింగ్ కప్ సెమీస్‌లో ఓడిన జదుమణి, విశాల్, సచిన్



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత యువ బాక్సర్, జాతీయ ఛాంపియన్ హితేశ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్ పురుషుల 70కిలోల విభాగంలో సెమీస్ బౌట్‌లో హితేశ్ 50 తేడాతో మకాన్ ట్రారోరె (ఫ్రాన్స్)పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హితేశ్ పదునైన పంచ్‌లతో చెలరేగాడు. తద్వారా టైటిల్ పోరుకు అర్హత సాధించిన తొలి భారత బాక్సర్‌గా హితేశ్ నిలిచాడు. తుది పోరులో ఇంగ్లండ్ బాక్సర్ ఒడెల్ కమారతో హితేశ్ తలపడనున్నాడు. మరోవైపు పోటీలో ఉన్న ఇతర భారతీయులలో 50కిలోల విభాగం సెమీస్‌లో జదుమణి సింగ్ అసిల్బెక్ జలీలోవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓడగా, విశాల్ (90కి), సచిన్ (60కి) పరాజయం పాలయ్యారు. జదుమణి సింగ్ మండెంగ్ బామ్ మాజీ ఆసియా అండర్ 22 ఛాంపియన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అసిల్‌బెక్ జలిలోవ్‌తో పోరాడాడు కానీ 50 కిలోల సెమీఫైనల్లో 2-3 తేడాతో ఓడిపోయాడు. అలాగే 90 కిలోల సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన తురాబెక్ ఖబిబుల్లేవ్ చేతిలో విశాల్ 0-5 తేడాతో ఓడిపోగా, 60 కిలోల బౌట్‌లో సచిన్ పోలాండ్‌కు చెందిన పావెల్ బ్రాచ్ చేతిలో ఓడిపోయాడు.

## రిషబ్‌కు 12 లక్షల జరిమానా

### మ్యాచ్ ఫీజులో దిగ్వేశ్‌కు మళ్లీ కోత



**న్యూఢిల్లీ:** లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు జరిమానా పడింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో నెగ్గింది. బౌలింగ్ జట్టు 90 నిమిషాల్లో నిర్ణీత 20 ఓవర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే 19 ఓవర్లు ముగిసే వరకు ఆ సమయం ముగిసిపోయింది. దీంతో లక్నో జట్టు చివరి ఓవర్‌లో 30 గజాల సర్కిల్ బయట ఒక ఫీల్డర్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం కెప్టెన్ రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్‌లోని బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. మ్యాచ్ ఫీజులో అతను 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. ఐపీఎల్‌లోని లెవల్1 ప్రవర్తనా నియమావళి కోడ్‌ను ఉల్లంఘించిన కేసులో అతనికి ఫైన్ వేశారు. నమన్ ధీర్‌ను ఔట్ చేసిన తర్వాత నోట్ బుక్ టిక్ సెలబ్రేషన్ చేయడంతో రాతీకి జరిమానా విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో అతని డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. అంతకు ముందు పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ పడింది.



## పాక్ ఘోర ఓటమి

### 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. ఇందులో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా అవమాన భారంతో సిరీస్‌ను కోల్పోయింది. పాకిస్థాన్‌తో స్వదేశంలోని మౌంగనూయ్‌లో శనివారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్‌లో ఘన విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. నసీం షా బౌలింగ్‌లో ఓపెనర్ నిక్ కెల్లీ 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. అయితే మరో ఓపెనర్ రైస్ మరియూ, హెన్రీ నికోల్స్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. రైస్ 61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 58 పరుగులు చేసి అర్థ సెంచరీ సాధించగా, నికోల్‌స 40 బంతుల్లో ఒక ఫోర్ సాయంతో 31 రన్స్ రాబట్టాడు. ఇక 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన డారిల్ మిచెల్ 53 బంతుల్లో 43 రన్స్‌తోను, టీమ్ సీఫర్ట్ 26 పరుగులతో రాణించారు. మిగిలిన వాళ్లలో కెప్టెన్ మైకేల్ బ్రేస్ వెల్ 40బంతుల్లో 59పరుగులతో అర్ధసెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. కాగా అవుట్ ఫీల్డ్ తడిగాఉన్న కారణంగా ఈ మ్యాచ్‌ను 42 ఓవర్లకు కుదించగా, నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ 264 పరుగులు సాధించింది. పాక్ బౌలర్లలో ఆకిఫ్ జావేద్ అత్యధికంగా 4 వికెట్లు తీయగా, నసీం షా 2, షాహి మ్ అఫ్రష్ఫ్,సుఫియాన్ ముకీమ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో లక్ష్య ఛేద నకు దిగిన పాకిస్థాన్ మరోసారి నిరాశపరిచింది. 40 ఓవర్లలో 221పరుగులు చేసిఆలౌట్ అయింది. ఓపెనర్లలో అబ్దుల్లా షఫీక్ 56 బంతుల్లో 33 రన్స్‌తో పర్వాలేదనిపించగా, ఇమామ్ ఉల్ హక్ (1) పూర్తిగా విఫలమయ్యాడు. అయితే బాబర్ అజం మాత్రం ఈసారి అర్థ శతకంతో రాణించాడు. కివీస్ బౌలర్లలో బెన్‌సీర్స్ 9 ఓవర్ల బౌలింగ్‌లో 34 పరుగులే ఇచ్చి 5 వికెట్లు కూల్చాడు. జేకబ్ డఫీ 2, మైకేల్ బ్రేస్‌వెల్, ముహమ్మద్ అబ్బాస్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ తమ ఖాతాలోవేసుకున్నారు. కాగా మూడో వన్డేలో ఓటమితో పాక్,న్యూజిలాండ్ పర్యటన పరాజయంతో ముగిసింది. అంతకు ముందు 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లోనూ పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో 4-1తో ఓటమి పాలైంది.

## క్యూరేటర్లపై ఆరోపణలు

### ఓటములపై ఫ్రాంచైజీల కొత్త పల్లవి.. తాజాగా ఈ జాబితాలో లక్నో







**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడలేక మద్దెల ఓడె అన్న చందంగా పలు ఫ్రాంచైజీల పరిస్థితి ఉంది. జట్లులోని లోపాలు కవర్ చేసుకోలేక, ఓటములపై పిచ్ క్యూరెటర్లపై చెన్నై, కేకేఆర్, లక్నో తదితర ఫ్రాంచైజీలు ఆరోపణలు చేస్తున్నాయి. ఇప్పటికే పలు జుట్లు పిచ్‌లపై బురదజల్లగా, మరో జట్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా తమ హోం గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో పిచ్ వల్లే తాము ఓడిపోయామని లక్నో సూపర్ జెయింట్స్ పేర్కొంది. ఇటీవల జరిగిని మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ చేతిలో లక్నో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో తాము పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుందని, అందుకు తగిన విధంగా సిద్ధమయ్యామని, అయితే ఆశ్చర్యకరంగా పేసర్లకు సహకరించిందని లక్నో కోచ్ జహీర్ ఖాన్ వాపోయాడు. లక్నో తమకు హోం గ్రౌండ్ అని, అందుకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకోవడం తప్పేమీ కాదు కదా అని ప్రశ్నించాడు. అయితే క్యూరెటర్లు మాత్రం స్పిన్‌కు బదులుగా పేసర్లకు సహకరించేలా పిచ్ రూపొందించారని, ఇది కరెక్ట్ కాదని వ్యాఖ్యానించాడు. దీనిపై క్యూరెటర్లతో మాట్లాడుతామని, భవిష్యత్తులో దీనిపై మరింత ఫోకస్ పెడతామని పేర్కొన్నాడు. ఇక పిచ్ గురించి లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాము స్పిన్ కు అనుకూలిస్తుందని, అందుకు తగిన విధంగా పేసర్ ప్రిన్స్‌కు బదులు సిద్ధార్థ్‌ను తీసుకున్నామని, అయితే పేసర్లకు సహకరించేలా పిచ్ ఉండటంతో తాము నష్టపోయామని పేర్కొన్నాడు. నిజానికి ఇక్కడ తాము ఏడు మ్యాచ్‌లు ఆడతామని, తమకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపాడు. రాబోయే రోజుల్లో పిచ్ క్యూరెటర్ల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ పేసర్లు కలిసి 5 వికెట్లు తీశారు. ఇక ఈ సీజన్ లో ఇప్పటికే కొన్ని జట్లు పిచ్ రూపకల్పనపై ఆరోపణలు చేశాయి. తమకు తగిన విధంగా పిచ్ రూపొందించడం లేదని ఫిర్యాదు చేస్తున్నాయి. ఫస్ట్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ ఈ అంవాన్నితెరపైకి తీసుకురాగా, ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇదే పల్లవి అందుకుంది. తమ హోం గ్రౌండ్ లోని క్యూరెటర్లకు ఆయ జట్లకు తగిన విధమైన పిచ్ లు రూపొందించడం లేదని పేర్కొంటున్నాయి. అయితే దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఆయా జట్లలో లోపాలు సరిదిద్దుకోకుండా పిచ్ లపై ఓటమి నెపం నెట్టివేయడం కరెక్ట్ కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా ఇలా సొంత గ్రౌండ్ లోని క్యూరెటర్లపై ఆరోపణలు చేయడం మాత్రం కాస్త సంచలనంగా మారింది. రాను రాను రోజుల్లో ఈ ఆరోపణలు ఏ మలుపు తీసుకోనున్నాయని చర్చ జరుగుతోంది.



## ఢిల్లీ మూడో గెలుపు

### 25 పరుగుల తేడాతో చైన్నై ఓటమి

**న్యూఢిల్లీ:**ఐపీఎల్ 18వ సీజన్‌లో అజేయంగా దూసుకెళ్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ మూడో మ్యాచ్ లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 6 వికెట్లు నష్టానికి 20 ఓవర్లలో 183 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5వికెట్లు నష్టానికి 158 పరుగులు చేయగలిగింది. దీంతో 25 పరుగుల తేడాతో క్యాపిటల్ మరో విజయాన్ని చవిచూసింది. చెపాక్ స్టేడియంలో శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకన్న ఢిల్లీకి సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. సున్నాకే వికెట్ పడిన వేళ కేఎల్ రాహుల్(), అభిషేక్ పోరెల్(33)లు దూకుడుగా ఆడి సీఎస్కేపై ఒత్తిడి పెంచారు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడుతున్న పోరెల్, రవీంద్ర జడేజా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయి పథిరనకు చిక్కాడు. పోరొల్ వెనుదిరగడంతో 54 పరుగుల వద్ద ఢిల్లీ రెండో వికెట్ కోల్పోయింది. 90 వద్ద ఢిల్లీ మూడో వికెట్ పడింది. అక్షర్ పటేల్ వెనుదిరిగాక కేఎల్ రాహుల్ గేర్ మార్చాడు. 33 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న రాహుల్ ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. సమీర్ రిజ్వీతో కలిసి నాలుగో వికెట్‌కు 56 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఢిల్లీ స్కోర్ బోర్డును ఉరికిస్తున్న ఈ జోడీని ఖలీల్ విడదీశాడు. ఆ తర్వాత ఎంట్రీ ఇచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(21) రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో జట్టు స్కోర్ 180 దాటించాడు. పథిరన వేసిన 20వ ఓవర్లో రాహుల్, ఫినిషర్ అశుతోష్ శర్మ(1)లు ఔట్ కావడంతో ఢిల్లీ 183 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల విజృంభణతో పవర్ ప్లేలో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 184 పరుగుల ఛేదనలో టాపార్డర్ వైఫల్యంతో ఓటమి అంచుల్లోకి వెళ్లింది. తొలి ఓవర్లోనే రిటర్న్ క్యాచ్‌తో రచిన్ రవీంద్ర(3)ను వెనక్కి పంపాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే డెవాన్ కాన్వే(13)ను విప్రజ్ నిగమ్ బోల్తా కొట్టించాడు. ఆ కాసేపటికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(5) పెద్ద షాట్ ఆడగా బౌండరీ లైన్ వద్ద క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆపద్బాంధవుడు శివం దూబే(18), రవీంద్ర జడేజా(2)లు ఘోరంగా విఫలమయ్యారు. దూబే ఔట్ అయ్యాక విజయ్ శంకర్(68 నాటౌట్) అండగా ఎంఎస్ ధోనీ(30 నాటౌట్) చివరివరకూ పోరాడాడు. ఆరో వికెట్‌కు 84 పరుగులు జోడించినా ఓటమి తప్పించలేకపోయారు.

## వాణిజ్యం

## బిల్‌గేట్స్ సమక్షంలోనే మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల నిరసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఉద్యోగులు నిరసన తెలిపారు. గాజా ఘర్షణ నేపథ్యంలో ఇజ్రాయెల్ మిలిటరీకి ఏఐ టెక్నాలజీని అందిస్తుండటాన్ని వారు వ్యతిరేకించారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఎఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. 50వ వార్షికోత్సవంలో భాగంగా మైక్రోసాఫ్ట్ ఏఐ అసిస్టెంట్ కోపైలట్ ప్రొడక్ట్ అప్‌డేట్స్ గురించి సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అప్పుడు ఆడియన్స్‌లో బిల్‌గేట్స్‌తో పాటు మాజీ సిఇఒ స్టీవ్ బామర్ కూడా ఉన్నారు. సరిగ్గా ఆ సమయంలోనే ఓ ఉద్యోగిని లేచి.."ముస్తఫా ఇది సిగ్గుచేటు చర్య. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామని, ఆ దిశగా శ్రద్ధ వహిస్తామని చెప్తున్నారు. కానీ ఎఐ సాంకేతికతను ఇజ్రా యెల్ సైన్యానికి విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు గాజాలో 50 వేల మంది మరణించారు. మారణహోమానికి మైక్రోసాఫ్ట్ సహకరిస్తోంది. ఇది ఆపేయండి" అని గట్టిగా కేకలు వేశారు. నిరసన తెలుపుతూ ఆమె వేదిక వద్దకు వస్తుండగా సులేమాన్ తన ప్రసంగాన్ని ఆపివేశారు. "నేను మీ మాటలు వింటున్నా. థాంక్యూ" అంటూ ఆ సిఇఒ బదులిచ్చారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా.. పాలస్తీనా వాసులకు మద్దతుగా ఉపయోగించే స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరేశారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తర్వాత గేట్స్, బామర్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా మరో సారి నిరసన వ్యక్తమైంది. కాగా, హమాస్ చేసిన దాడికి ప్రతిగా 2023 అక్టోబర్ నుంచి గాజాలో ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ఈ ఘర్షణతో గాజా ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నా రు. దాదాపు 50వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణ హోమాన్ని ఆపేయాలని ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు పిలుపు నిస్తున్నాయి. ఇక ఘర్షణల్లో భాగంగా గాజా, లెబనాన్‌పై దాడి సమయంలో మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఎఐకి చెందిన ఏఐ సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం ఉపయోగించిందని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నిరసన లు చోటు చేసుకున్నా యి.



## ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌ను కొనుగోలు చేస్తున్న డెలివరీ

**ముంబై, ఏప్రిల్ 5:** ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ డెలివరీ తన ప్రత్యర్థి కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయనుంది. రూ.1407 కోట్లకు ఆల్ క్యాష్ డీల్ రూపంలో కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు పూర్తయ్యాక ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, డెలివరీకి అనుబంధ సంస్థగా కొనసాగనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని డెలివరీ శనివారం తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలిపింది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, ఆ కంపెనీ షేరు హోల్డర్లతో షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రానున్న ఆరునెలలో లావాదేవీ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు డెలివరీ అంచనా వేస్తోంది. ఈకొనుగోలు వల్ల కస్టమర్లకు ఇరు కంపెనీలు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం లభిస్తుందని డెలివరీ ఎండీ, సిఇఒ సాహిల్ బారువా తెలిపారు. డెలివరీతో భాగస్వామ్యం వల్ల మరింత వృద్ధి చెందేందుకు అవకాశం లభిస్తుందని ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ వ్యవస్థాపకులు కె సత్యనారాయణ పేర్కొన్నారు. ఒకే వ్యాపారంలో ఉన్న రెండు కంపెనీలు ఒక్కటవ్వడం వల్ల లాజిస్టిక్ ఇండస్ట్రీకి మేలు జరుగుతుందన్నారు. 2012 ఏర్పాటైన ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ సంస్థలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన వార్‌బర్గ్ పింకస్, పార్ట్‌నర్ గ్రూప్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు పూర్తిగా వైదొలగనున్నాయి. గతంలో ఐపిఒ కోసం దాఖలు చేసిన పత్రాల ప్రకారం, పార్ట్‌నర్ గ్రూపునకు 49.76 శాతం, వార్‌బర్గ్ పింకస్‌కు 27.13 శాతం, బ్రిటిషన్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు 10శాతం చొప్పున ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌లో వాటాలు ఉన్నాయి. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో రూ.1200 కోట్ల ఐపిఒ ప్రణాళికను గతంలో రద్దు చేసుకుంది. అయితే ఐపిఒ పత్రాల్లో తన కార్యకలాపాలకు సమాచారాన్ని తప్పుగా చూపించిందంటూ డెలివరీ అప్పట్లో ఆరోపించింది. ఇప్పుడు అదే కంపెనీని కొనుగోలు చేస్తుండడం విశేషం.





## రూ.కోట్లు కురవాలంటే ఇవి చేయాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ 'స్టార్టప్ మహాకుంబ్ 2025'లో చేసిన వ్యాఖ్యలు భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో చర్చకు దారితీశాయి. సంస్థలు డీప్‌టెక్ ఇన్నోవేషన్‌పై దృష్టిసారించడంలేదని, ఈ విభాగానికి వెంచర్ కేపిటల్ (విసి) నిధులు తగ్గిపోతున్నాయన్నారు. 2023లో డీప్‌టెక్ విసి ఒప్పం దాల్లో 11శాతం పెట్టుబడి విలువలో 13శాతం వాటాను కలిగి ఉన్నాయని, అయితే ఈ గణాంకాలు 2024లో వరుసగా 9శాతం, 6శాతంకు పడిపోయాయని తెలి పారు. 2025 ప్రారంభం నాటికి డీప్‌టెక్ వెంచర్లు మొత్తం విసి పెట్టుబడుల్లో 9శాతం మాత్రమే ఆకర్షించాయని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వంటి అద్భు తమైన టెక్నాలజీలపై దృష్టి సారించే డీప్‌టెక్ రంగం లోని స్టార్టప్‌లు వెంచర్ కేపిటలిస్టులను ఆకర్షించ డంలో సవాళ్లను ఎదు ర్కొంటున్నాయి. ఈ విభాగంలోని స్టార్టప్‌లు తమ విలువను ప్రదర్శించడానికి, నష్టాలను తగ్గించడానికి పెట్టుబడిదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను అవలంబించాలి.

## ట్రంప్ చర్యలతో యుఎస్‌లో ఉద్యోగాలుండవ్: జెపి మోర్గాన్

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు 60శాతానికి పెరిగినట్లుపేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొ న్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండవని అన్నారు. ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంద న్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం అమలు చేస్తున్న సుంకాలు దేశా నికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థికనష్టాన్ని కలిగిస్తాయన్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిం చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్ 27శాతం, వియత్నాం 46 శాతం, ఇజ్రాయెల్ 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని, అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా, మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.